ఈనాడు
మహబూబ్‌నగర్
శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

విత్తనమాయపై ముందే హెచ్చరించిన ఈనాడు

పాలమూరులో.. ముఖ్యంగా గద్వాల కేంద్రంగా విత్తన మాఫియా సాగిస్తున్న ఆగడాలను 'ఈనాడు' పలుమార్లు బహిర్గతం చేసింది. కొన్ని కంపెనీలు సర్టిఫైడ్ విత్తనాల పేరుతో అనుమతులు లేకుండా వ్యాపారాలు సాగిస్తున్న తీరును.. రైతుల శ్రమను దోచుకొంటున్న వైనాన్నీ ఎండగట్టింది. రూ.కోట్ల విలువ చేసే విత్తనాలను ఆయా కంపెనీలు ఏకంగా ప్రభుత్వ గోదాముల్లో అక్రమంగా నిల్వ చేయడం ఏమిటనీ ప్రశ్నించింది. అడపాదడపా అధికారులు దాడులు చేస్తూనే ఉన్నా.. ఈ ఆగడాలకు అడ్డుకట్ట పడలేదు. గత మూడు రోజులుగా జరిగిన వ్యవసాయ, ఐటీ శాఖల దాడులు మాత్రం ప్రకంపనలు రేపుతున్నాయి.



జిన్నింగ్ మిల్లులపై పంజా!

- వరుస దాడులతో యజమానుల బెంబేలు
- దస్త్రాలు స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు

ఈనాడు డిజిటల్, గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలో జిన్నింగు మిల్లులపై అధికారుల పట్టు బిగుసుకుంటోంది. మంగళ, బుధవారాల్లో జిల్లా వ్యవసాయశాఖ అధికారులు దాడులు నిర్వహించి అనుమతి లేని రూ.7 కోట్ల విలువ చేసే సర్టిఫైడ్ పత్తి వితనాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ దెబ్బ నుంచి కొలుకోక ముందే గురువారం ఆదాయపు పన్ను శాఖ అధికారులు విరుచుకుపడ్డారు. కంపెనీల దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో వ్యాపారుల్లో గుబులు నెలకొని కొందరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొన్ని జిన్నింగ్ మిల్లులు ఎలాంటి అనుమతులు, నిబంధనలు పాటించకుండా కోట్ల రూపాయల మేర వ్యాపారాలు కొనసాగిస్తున్నాయి. దీనిపై 'ఈనాడు' గత ఆరు నెలలుగా వరుస కథనాలు ప్రచురించింది. కొన్ని మిల్లులు రైతులను దోచుకుంటున్న వైనాన్నీ ఎండగట్టింది. వివిధ శాఖల అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లింది. అధికారుల తాజా దాడులు 'ఈనాడు' కథనాలకు బలాన్ని చేకూర్చాయి.



గద్వాలలో గురువారం కొనసాగుతున్న ఐటీ దాడులు (వార్త ప్రధాన సంచికలో)

అజ్ఞాతంలోకి వెళ్లడమెందుకు? : జిన్నింగు మిల్లులు నిబంధనల ప్రకారమే వ్యాపారాలు నిర్వహిస్తే ఐటీ దాడులకు భయపడి అజ్ఞాతంలోకి వెళ్లాల్సిన అవసరం ఏం వచ్చింది? కొందరైతే ఫోన్లు కూడా స్విచ్ఆఫ్ చేసుకున్నారు. అన్నీ సక్రమంగా ఉంటే నిర్భయంగా ఐటీ సోదాలకు సహకరించవచ్చు. అసలు గద్వాల జిన్నింగు మిల్లుల్లో ఏం జరుగుతోంది? భారీగా పన్నులు ఎగవేస్తున్నారా?.. ఇలా పలు సందేహాలు కలుగుతున్నాయి. జిల్లాలో ఇటీవల పట్టుకున్న రూ.7 కోట్ల సర్టిఫైడ్ పత్తి విత్తనాలు ఈ కోవలోకే వస్తాయా? అన్న

..మిగతా 3లో



అత్యధిక కేసులు నమోదైన మహబూబ్‌నగర్ గ్రామీణ పోలీసు స్టేషన్



ఫిర్యాదుకు తక్షణ స్పందన

- కేసుల నమోదులో మధ్యవర్తులకు చెక్
- మహబూబ్‌నగర్ గ్రామీణ ఠాణాలో రికార్డు స్థాయిలో కేసులు
- అత్యల్పంగా ధన్వాడ పోలీసు స్టేషన్‌లో నమోదు

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

పోలీసు స్టేషన్ అంటేనే జనంలో కొంత బెరుకు.. సిబ్బంది మాటతీరు కరుకుగా ఉంటుందని.. సరిగా మాట్లాడరని భయం.. దీంతో గ్రామాల్లో గొడవలైనా.. ఏదైనా అంశంపై వివాదం చెలరేగినా.. మధ్యవర్తుల ద్వారా పరిష్కారానికే ఎక్కువమంది ఆసక్తి చూపేవారు.. ఠాణా మెట్లెక్కడానికి జంకేవారు.. కాని ఉన్నతాధికారుల చర్యలతో మార్పు మొదలైంది.. ఫిర్యాదుదారులతో వ్యవహరించే శైలిలో మార్పు రావడంతో మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ఠాణాకు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు.. పోలీసులు కూడా మధ్యవర్తిత్వానికి ఎలాంటి

..మిగతా 3లో

పేగుబంధం కలిపిన ఫేస్‌బుక్

పదేళ్ల కింద మతిస్థిమితం లేక తల్లి తప్పిపోయింది.. ఆమె కోసం కొడుకు, కూతురు ఎంత వెదికినా ఫలితం దక్కలేదు. ఇన్నాళ్లు తలచుకుని కన్నీరు పెట్టని రోజు లేదు. పేగుబంధం ఔన్నత్యమో.. ఫేస్‌బుక్ గొప్పతనమో గానీ అద్భుతం జరిగింది. వారు మళ్లీ కలిశారు.

వివరాలు ప్రధాన సంచికలో..



కొడుకును కౌగిలించుకున్న హుస్సేన్‌బీ

సమన్వయ లోపం.. పిల్లల మత్రికి శాపం 7లో..

తనిఖీల్లో.. పారదర్శకత 8,9..

చెంచులకు ఆరోగ్య భరోసా 15లో..

చదువు విలువ తెలుసుకోండి!

కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చిన్నారులను తీసుకుని నేరుగా పాఠశాలకు రావడంతో ఆ ఉపాధ్యాయులు విస్తుపోయారు.. బుధవారం కోయిలకొండ, దేవరకద్ర మండలాల్లో పర్యటించేందుకు వెళ్తున్న కలెక్టర్ మహబూబ్‌నగర్ మండల పరిధిలోని పోతన్‌పల్లి గ్రామం వద్ద మౌలానా, ఖాజా అనే ఇద్దరు సోదరులు మేకలను తీసుకొని వెళ్తుండగా గమనించి వాహనం నిలిపారు. కిందికి దిగి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మౌలానా దేవరకద్ర ఉర్దూ మాధ్యమ పాఠశాలలో చదువుతూ 9వ తరగతి మధ్యలోనే ఆపివేసినట్లు, ఖాజా పోతన్‌పల్లి గ్రామంలో మూడో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. చదువు విలువ తెలుసుకోండి అంటూ వెంటనే ఆయన వారిద్దరిని తన వాహనంలో ఎక్కించుకొని మొదట పోతన్‌పల్లి పాఠశాలకు వెళ్లారు. అక్కడ ఖాజా ఎందుకు పాఠశాలకు రాలేదో తెలుసుకోగా అనారోగ్యం కారణంగా పాఠశాలకు పంపలేదని అతని తల్లిదండ్రులు కలెక్టర్‌కు తెలిపారు. పెద్ద కుమారుడు మౌలానా ఎంత చెప్పినా చదువుకోవడానికి వెళ్లడం లేదని చెప్పారు. దీంతో ఖాజాను పాఠశాలలో దింపేసి మౌలానాను తన వాహనంలోనే దేవరకద్ర ఉర్దూ మాధ్యమ పాఠశాలకు తీసుకు వెళ్లారు. అయినా చదివేందుకు అతను ఆసక్తి చూపలేదు. చదువుకోవడం ఇష్టం లేదని తెలిపాడు. దీంతో అతడిని స్టేట్‌హోమ్‌కు తరలించాలని కలెక్టర్ రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆదేశించడంతో తీసుకెళ్లారు.



మౌలానా(1)తో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, చిత్రంలో ఖాజా(2)

- న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

ముగ్గురు సీఐలకు పోస్టింగ్‌లు

మహబూబ్‌నగర్ (నేర విభాగం), న్యూస్‌టుడే : ఇటీవల ఎస్‌ఐల నుంచి సీఐలుగా పదోన్నతులు పొందిన ముగ్గురికి జిల్లాలో పోస్టింగ్‌లు కేటాయిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కోయిలకొండ ఎస్‌ఐగా పని చేస్తూ పదోన్నతి పొందిన సీఐ శ్రీకాంత్‌రెడ్డిని మరికల్ సీఐగా నియమించారు. మహబూబ్‌నగర్ మహిళా పోలీసు స్టేషన్ సీఐగా సంపత్, డీసీఆర్బీ సీఐగా ఇఫ్తకార్‌అహ్మద్‌లను నియమించారు. వీరు త్వరలోనే విధుల్లో చేరే అవకాశం ఉంది.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 390/- చిల్లర ధర రూ॥ 4.50 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 52/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

మనీ ట్రాన్స్‌ఫర్స్, టికెట్ బుకింగ్స్, ఇతర ఆన్‌లైన్ సర్వీసులు, ఇవ్వబడును. తక్కువ పెట్టుబడితో లాభం, జిల్లావారీగా నెట్వర్క్ కలిగిన డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 7286030004/ 7286030005.

BUSINESS OFFER

Franchise Opportunity Turn Your Passion for Education into a Lucrative Business Opportunity Spoken English/ Soft Skills Entrance Coaching Institute in Hyd 7032234599

మా వద్ద గద్వాల చేనేత అన్ని రకాల చీరలు హోల్‌సేల్‌గా అమ్మబడును, మా వద్ద మార్కెట్ చేసిన మహిళలకు కమీషన్ ఇవ్వబడును కొత్తగా బిజినెస్ చేయాలి అనుకున్న వారు సంప్ర: 9440330690, 9440388340.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసె. రోజు మంచి ఆదాయం. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. 07338784267, 09790852975.

EDUCATION

B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed., B.P.Ed. Seats. Fee: 17000/- only. ✆ 92931 33596, 95025 08484.

JOB TRAINING

మన తెలంగాణ ప్రభుత్వ ప్రకటన మేరకు రాబోవు కాలంలో మంచి ఉద్యోగ అవకాశాలు కలిగిన గ్రేడ్-3 సి.ఎల్.ఐ.ఎస్.సి (CLISC) కోర్సు చేయుటకు చివరి తేది 09.01.2018 ఇంటర్ మీడియట్ అపై, విద్యార్హతలు కలిగిన వారు అర్హులు వివరాలకు డైరెక్టర్ జ్ఞానసాయి ఇనిస్టిట్యూట్, జడ్చర్ల Cell: 9849336556.

HEALTH CARE

AYURVEDIC

నడుంనొప్పి, మెడనొప్పి, మోకాళ్ళనొప్పి నరాల వ్యాధులకు ఇతర అన్ని రకాల వ్యాధులకు ఖచ్చితమైన చికిత్స శ్రీ సంజీవిని ఆయుర్వేదం Opp: ఆంధ్రాబ్యాంక్, పద్మావతి కాలనీ, మం.నగర్, సెల్: 9440351293.

UNANI

పురుషుల బలహీనతలు లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్ఖలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పుర్ రోడ్ మ.నగర్: 9948207009.

REAL ESTATE

FLAT FOR SALE

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

PLOT FOR SALE

యాదాద్రి సమీపంలో DTCP Approved లేఅవుట్ నందు EMI సౌకర్యంతో Open Plots అమ్మకానికి కలవు. సంప్ర॥ No: 8121310200/ 8801198899

ISO కంపెనీ DTCP ఓపెన్ ప్లాట్స్ SYD 650/- 12 నెలలు EMI కలదు. @ షాద్‌నగర్ హైవే NRSI, టోల్ ప్లాజా ✆ 9885569761/ 8074654663.

షాద్‌నగర్ 5.88 Laks 1 ప్లాట్ DTCP 290/HRO/ H1 with బ్యాంక్ లోన్స్ 24/7 సెక్యూరిటీ OPP: బాబాధాబా గేటెడ్ కమ్యూనిటీ Ph: 9010570349.

షాద్‌నగర్ హైవేలో (జడ్చర్లకి 10km దూరంలో 300 Acresలో formland per Sq Ad 1299 మాత్రమే సంప్రదించండి. 9121795352.

LEASE/RENT

Vehicle Showrooms Workshops, Supermarkets, Hotels, Banks, Schools, Hospitals మొ॥ వాటికి అనువైన Shutters & స్థలం, Maheswari talkies ప్రక్కన, Hyd road, ఏనుగొండ, మ.నగర్ సంప్ర: 9705368414, 9440296129.

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Wanted Senior Assembly Fitters, Senior Electricians, Factory Manager for Electric Autos Manufacturing Factory in Shamshabad. Experience Must. Room Available for Bachelors. Email: sritech1952@gmail.com, Ph: 9177755525

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ॥ 8000-16500/- + బోనస్. ✆ 9966310431/ 7799087387

మ.నగర్ మా బ్రాంచ్ నందు జాబ్స్ చేయుటకు 18 మంది (స్త్రీ/పు)లు అర్జంటుగా కావలెను, A: 28 సం॥లోపు వారు జీతం 1000+4000 కమీషన్ ప్రీరూం Q: 10th to Degree ITI , Deploma (P/F) పద్మావతి కాలనీ, హిమాలయ రెస్టారెంట్ దగ్గర 9963280512.

ఇఫ్‌కో –టోకియో ఇన్సూరెన్స్ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైన డిగ్రీ, వయస్సు: 27 సం॥. సెల్: 98481 82135.

రూమ్ ఫ్రీ, ఫీజులు లేని ఉద్యోగాలు కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో జాబ్ చేయుటకు స్త్రీ, పు॥లు కావలెను. Q: 10th టు డిగ్రీ. (కొల్లాపూర్) ✆ 98487 40776.

కావలెను: షాద్‌నగర్ సమీపంలో లేయర్ పౌల్ట్రీఫార్మ్‌లో పనిచేయుటకు అనుభవంగల సూపర్‌వైజర్లు, వర్కర్లు కావలెను. వసతి కలదు. భార్యాభర్తలకు ప్రాధాన్యత ✆ 9848139082

Reputed MNC Company Required Management Trainees, Age below 28 (Male), Qul: Inter, Degree & above Earnings upto 16,000 + Accommodation. Cont: 91218 73313.

హరూన్ బజాజ్ నందు పనిచేయుటకు Sales Executive అనుభవం కలవారు కావలెను, Female/Male (Q: Inter లేదా Degree) ఆకర్షణీయమైన జీతం Incentive మ.నగర్ Cont: 9010844460, 9666152007.

Avanthi Lodge మ.నగర్ నందు పనిచేయుటకు Receptionist Accounting Clerk, Supervisor కావలెను, సంప్ర: 9705368414, 9440872876.

Avanthi Lodge మ.నగర్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ (Room boys), బాత్‌రూమ్ క్లినర్స్ (Bath Room Cleaners) కావలెను, సంప్ర: 9440872876.

శ్రీజయరామ ఆటోమోటివ్స్, మహబూబ్‌నగర్ వారికి EPC, ELF, Sales డివిజన్లలో పనిచేయడానికి అనుభవం కలిగిన Sales Executives కావలెను, 2 వీలర్ నందు పనిచేయడానికి మెకానిక్స్ కావలెను, మహబూబ్‌నగర్ నందు పనిచేయడానికి అకౌంటెంట్స్ కావలెను, ఆఫీస్ బాయ్స్ కావలెను సంప్ర: 8498039990, 8498096529. email: jayarama,hrd@gmail.com

సధీప చిట్స్ ప్రై లిమిటెట్ దేవరకద్ర, మరికల్, మక్తల్, తాండూరు ఏరియాలలో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ మరియు రికవరీ స్టాఫ్ కావలెను, సెల్: 949064973, 9398997352.

మ.నగర్ జిల్లా every day Super Market నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను, Cont: 8328453995, 966804016.

MARKETING / SALES

Earn Beyond your Imagination by end of this month Marketing skills Required any age Male or Female ✆ 7842409080/ 9581952957/ 9849586500

Reavired Sales Executive for A Reputed Brand in Food Products (preferredpopcorn.com) for Telangana Region in General Trade. Pls Contact Mr. Rahul Reddy - 7680944361, Email your Resume. exceltrading.ind@gmail.com

FACULTY / TEACHERS

Wanted teachers for Primary Maths, English and Computer Contact immediatly 7659099444, 9985856710.

Wanted experienced and trained teachers for Hindi, Telugu & Pre Primary Shreshta high School Srinivasa colony MBNR Ph; 7075440800.

DRIVERS

టిప్పర్ డ్రైవర్స్ కావలెను, 6 టైర్స్, 10 టైర్స్, 12 టైర్స్ టిప్పర్స్ నడుపుటకు హెవి లైసన్స్ కల్గిన డ్రైవర్స్ కావలెను, సంప్ర: 8008924777, 9505893140.

SECURITY GUARDS

జడ్చర్ల, ముప్పిరెడ్డిపల్లిలో పనిచేయుటకు అనుభవం కల సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12గం॥ డ్యూటి. జీతం: 7,500/- Ph: 8885177744/ 9010906111/ 040- 65555711.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



ముత్యాలముగ్గుల పోటీలో జనవరి 3 విజేతలు



1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణిత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎన్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

మా నీళ్లు మాకే : సంపత్

శాంతినగర్, న్యూస్‌టుడే : తుంగభద్ర డ్యాం నుంచి ఆర్డీఎస్ వాటా కింద రావాల్సిన నీళ్ల విషయంలో హైదరాబాద్‌లో జరిగిన కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రులు హరీశ్‌రావు, పాటిల్, అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తుంగభద్ర ద్వారా ఆర్డీఎస్ వాటా నీటిని మాకు ఇస్తే.. నారాయణపూర్ నుంచి జూరాలకు అదే నీటిని విడుదల చేస్తామని కర్ణాటక నీటిపారుదలశాఖ మంత్రి పాటిల్ ప్రతిపాదించడంతో తాను సరేమిరా అన్నట్లు ఎమ్మెల్యే 'న్యూస్‌టుడే'తో చరవాణిలో వివరించారు. ఆర్డీఎస్ కింద 15వేల ఎకరాల వరకు వివిధ రకాలైన పంటలు సాగులో ఉన్నాయని వాటికి మరో మూడు విడతలుగా తడులు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నానన్నారు. పంటల భవిష్యత్తు దృష్ట్యా మా నీటిని మాకే విడుదల చేయాలని స్పష్టంగా కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నడిగడ్డలో ప్రస్తుతం సాగులో ఉన్న పంటలకు నీరందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని మంత్రుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఒకటి, రెండు రోజులలో డ్యాం నుంచి నీటివిడుదల జరుగుతుందని కర్ణాటక మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

విద్యార్థుల సంచుల బరువు పరిశీలనకు బృందాల ఏర్పాటు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల బ్యాగు బరువును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బృందంలో రాష్ట్రం నుంచి ప్రతిపాదించిన ఉపాధ్యాయులతోపాటు జిల్లా అధికారులు ప్రతిపాదించిన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. ఈ నెల 5, 6 తేదీల్లో బృందాలు వివిధ పాఠశాలలను పరిశీలిస్తారని చెప్పారు. ఒక్కో బృందంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. బ్యాగు బరువును పరిశీలించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే త్రీ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలిస్తారని చెప్పారు. బృంద సభ్యులకు అవసరమైన టీఏ బిల్లును ఆర్ఎంఎస్ఏ విభాగం చెల్లిస్తుందని చెప్పారు. ఈ నెల 6న మధ్యాహ్నం ఆర్వీఎం సమావేశ మందిరంలో ఎంఈవోలతోపాటు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సమావేశం ఉంటుందని అన్నారు.

ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ అధికారులకు ఈడీ ప్రశంసలు




ఈడీ అకున్ సబర్వాల్ నుంచి జ్ఞాపిక అందుకున్న అధికారులు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : జిల్లాలో సారా నియంత్రణలో చక్కగా పని చేసిన పలువురు ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ బుధవారం హైదరాబాద్‌లో అభినందించారు. ప్రతి నెలా చక్కగా పని చేసే అధికారులకు ప్రశాంసలు అందించేవారు. అయితే గత రెండు నెలలుగా ఈ ప్రక్రియ నిర్వహించలేదు. బుధవారం ప్రస్తుతం జిల్లాలో పని చేస్తున్న అధికారులతో పాటు గతంలో జిల్లాలో పని చేసి బదిలీ అయిన అధికారులకు సైతం జ్ఞాపికలను అందజేశారు. మహబూబ్‌నగర్ ఎక్సైజ్ సీఐ దామోదర్‌రెడ్డి, గతంలో జిల్లాలో పని చేసిన సీఐలు ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ, జడ్చర్ల ఎస్‌ఐలు జనార్ధన్, అలంపూర్ ఎస్‌ఐ అనంతయ్య, అచ్చంపేట ఎస్‌ఐ నిజామొద్దీన్, ఆమనగల్లు కానిస్టేబుల్ నవీన్‌కుమార్‌రెడ్డి, కల్వకుర్తి కానిస్టేబుల్ జనార్దన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ కానిస్టేబుల్ రామచంద్ర, గద్వాల కానిస్టేబుల్ మహేష్, వనపర్తి కానిస్టేబుల్ విష్ణులు జ్ఞాపికలు అందుకున్నారు. ప్రశంసలు అందుకున్న అధికారులను ఎక్సైజ్ డీసీ జయసేనారెడ్డి, మహబూబ్‌నగర్ ఎక్సైజ్ ఈఎస్ అనితలు అభినందించారు.

ఉపకార వేతనాలకు గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలోన్ని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు తమ ఉపకార వేతనాల కోసం అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధికారి దిలీప్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017-18 ఏడాదికిగాను కొత్త, పునరుద్ధరణ ఉపకార వేతనాల కోసం ఈ-పాస్ నందు దరఖాస్తు చేసుకొని ఆ కాపీని వెంటనే తమకు సమర్పించాలన్నారు. ఏవైనా పాత దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా వాటిని కూడా తమకు పంపాలన్నారు. 2014-15, 2015-16, 2016-17 ఏడాదికి సంబంధించిన వాటిని తమకు సమర్పించాలన్నారు. ఈ విషయాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గమనించి విద్యార్థుల ఉపకార వేతనాల దరఖాస్తులను త్వరగా నమోదు చేయించి తమకు సమర్పించాలన్నారు. వెంటనే వారికి ఉపకార వేతనాలను మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.



కల్తీకల్లు విక్రయాలపై కొరడా ఝుళిపిస్తాం

జిల్లాలో 3 డిపోల కేసులు.. అనుమతులు రద్దు ● రెండు రోజుల్లోనే 30 నమూనాల సేకరణ : ఈఎస్

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : కల్తీకల్లు తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండ్ అనిత తెలిపారు. జిల్లాలో కల్తీకల్లు విక్రయిస్తున్న మూడు డిపోలపై కేసులు నమోదు చేసి అనుమతులు రద్దు చేశామని చెప్పారు. గురువారం ఎక్సైజ్ శాఖ జడ్చర్ల కార్యాలయాన్ని సందర్శించిన ఆమె కేసుల పరిస్థితిపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. కల్తీకల్లు అమ్మకాలు చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చిన ప్రాంతాల్లో 50 నమూనాలు సేకరించామని, ఇందులో 30 రెండు రోజుల్లోనే సేకరించివేనని తెలిపారు. తనిఖీల్లో బాదేపల్లి, మహబూబ్‌నగర్, బోయపల్లి కల్లుడిపోల్లో కల్తీకల్లు తయారు చేస్తున్నట్లు తేలడంతో వాటిపై కేసులు


జడ్చర్ల కార్యాలయంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ అనిత

నమోదు చేసి అనుమతులు రద్దుచేసి మూసివేసినట్లు చెప్పారు. కల్తీకల్లు డైజోఫామ్, అల్ఫాజోలం వంటి మత్తు పదార్థాలు ఉపయోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జడ్చర్లలో పట్టుబడిన అల్ఫాజోలం కేసులో మొదటి ముద్దాయి రాజేశ్‌గాడ్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని, రెండో ముద్దాయి పెద్ద వెంకటేశ్ పరారీలో ఉన్నాడని తెలిపారు. ఎక్కువ ధరలకు మద్యం అమ్మకాలు చేస్తే రూ. 2 లక్షల జరిమానా, రెండు వారాల పాటు అనుమతులు రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే అధిక ధరలపై మద్యం అమ్మకాలు చేస్తున్న జడ్చర్ల, రాజాపూర్‌లోని మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో సారా అమ్మకాలను పూర్తిగా అరికట్టామన్నారు. సారా వ్యాపారం చేసే కుటుంబాలు 518 మంది కుటుంబాలను పునరావాసం, స్వయంఉపాధి రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జడ్చర్ల సీఐ ఖాలీద్, ఎస్ఐ వహీద్ తదితరులు ఉన్నారు.

సమాచార కాలమ్

మార్గదర్శి చిట్టీ గ్రూప్‌ల వివరాలివీ...

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : మార్గదర్శి చిట్‌ఫండ్ మహబూబ్‌నగర్ శాఖలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టీ గ్రూప్‌ల వివరాలు కింది విధంగా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం శ్రీశైలం బ్రాంచి మేనేజర్ (మొబైల్ : 9959224364) మహబూబ్‌నగర్ చిరునామాకు సంప్రదించవచ్చు. కార్యాలయ ఫోన్ నంబర్లు 08542-241716, 242667.

చిట్టీ గ్రూప్	నెలలు	నెలసరిచిట్టీ	చిట్టీ విలువ	నెల
LT06V	50	1,00,000	50,00,000	జనవరి, 2018
LT05CC	50	60,000	30,00,000	జనవరి, 2018
LT007C	50	30,000	15,00,000	జనవరి, 2018
LT48T	50	10,000	5,00,000	జనవరి, 2018
LT017S	50	6,000	3,00,000	జనవరి, 2018
FT 010N	40	12,500	5,00,000	జనవరి, 2018
LT61M	50	2,000	1,00,000	జనవరి, 2018
FT012Z	40	25,000	10,00,000	జనవరి, 2018
TT19T	30	10,000	3,00,000	జనవరి, 2018

నేడు సహకార యూనియన్ జిల్లా సర్వసభ్య సమావేశం

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లా విభజన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ కార్యవర్గాలు జిల్లాలవారీగా ఏర్పాటు చేయనున్నట్లు సంఘం పర్సన్ ఇన్‌ఛార్జ్ డా.జి.దుర్గయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017 ఏప్రిల్ నుంచి డిసెంబరు 31 వరకు జరిగిన లావాదేవీలు, బడ్జెట్ ఖర్చులతోపాటు ఈ ఏడాది 1 జనవరి నుంచి జూన్ 30 వరకు బడ్జెట్ ఖర్చుల ఆమోదంపై శుక్రవారం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ గ్రామీణ పోలీసుస్టేషన్ సమీపంలోని జిల్లా యూనియన్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల అధ్యక్షులు హాజరు కావాలన్నారు. సమావేశంలో ఎన్‌సీడీసీ ప్రాజెక్టు పథకం, సొమ్ము రికవరీ, నిధుల పంపకం, ఆమోదం, కొత్త సభ్యులను చేర్చుకోవడం, కొత్త సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.

ఫిర్యాదుకు తక్షణ స్పందన


మహబూబ్‌నగర్ : మొదటి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుదారులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన కుర్చీలు

- మహబూబ్‌నగర్ గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసులు : 526
- జడ్చర్ల పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసులు : 413
- ధన్వాడ పోలీసు స్టేషన్‌లో అత్యల్పంగా : 61

(మొదటిపేజీ తరవాయి) అవకాశం ఇవ్వకుండా ఫిర్యాదు చేయగా విచారణ చేసి కేసులు నమోదు చేస్తున్నారు.. అయినా పోలీసుల కఠిన చర్యలతో 2016తో పోలిస్తే 2017లో కేసుల సంఖ్య కూడా తగ్గింది.

జిల్లా విభజన తరవాత పోలీసుల పనితీరులో మార్పు వచ్చింది. అధికారుల పర్యవేక్షణ బాగా పెరిగింది. ప్రధానంగా వచ్చిన ప్రతి ఫిర్యాదుపై స్పందించి కేసులు నమోదు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు సైతం ఉన్నాయి. మొదట జీడీ నమోదు చేసి ఫిర్యాదుపై వాస్తవాలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసి వస్తున్నారు. ఫలితంగా పోలీసు స్టేషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై వాస్తవాలు పరిశీలించి కేసులు నమోదు చేస్తున్నారు. ఒకవేళ పరస్పర విరుద్ధంగా ఫిర్యాదులు వచ్చినప్పటికి వాటిపై కేసులు నమోదు చేసి తర్వాత వాస్తవాలను విచారణ చేసి వాస్తవమైన కేసునే న్యాయస్థానం వరకు తీసుకెళ్తున్నారు. లేదంటే ఉన్నతాధికారుల అనుమతితో వాటిని తీసివేస్తున్నారు. గతంలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణం కేసులు నమోదు చేసే సంస్కృతి ఉండేది కాదు. కాని ప్రస్తుతం అలాంటి పరిస్థితుల్లో క్రమేణా మార్పులు వచ్చాయి.

ఫోన్ చేసి ఆరా : జిల్లాలో పోలీసు స్టేషన్ల పనితీరుపై ఉన్నతాధికారులు సైతం ఆరా తీస్తున్నారు. పోలీసు స్టేషన్‌లకు ఫిర్యాదు చేసేందుకు వస్తున్న బాధితులకు నేరుగా ఫోన్ చేసి క్షేత్రస్థాయిలో సిబ్బంది స్పందిస్తున్న తీరును అడిగి తెలుసుకుంటున్నారు. ఫిర్యాదు చేస్తే అధికారులు.. సిబ్బంది నుంచి ఎలాంటి స్పందన ఉంది? బాధితుల తరఫున ఉన్నారా? డబ్బులు ఏమైనా అడిగారా? అనే విషయాలను సైతం ఆరా తీస్తున్నారు. దీంతో కిందిస్థాయి అధికారుల్లో కొంత భయం ఏర్పడి కేసుల నమోదులో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



కేసుల సంఖ్య తగ్గింది : జిల్లాలో గతేడాది కేసుల సంఖ్య తగ్గింది. ప్రధానంగా హత్యలు, అత్యాచారాలు, దారి దోపిడీలు వంటి ఘటనలు తగ్గాయి. కీలక కేసుల్లో వేగంగా విచారణ చేసి నిందితులను పట్టుకొని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచాం. ఈ ఏడాది పోలీసు స్టేషన్‌లకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది తక్షణం స్పందించే విధంగా మరిన్ని చర్యలు తీసుకుంటాము. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఫోన్‌లలో మాట్లాడడాన్ని కొనసాగిస్తాం. చట్ట ప్రకారం ముందుకు వెళ్లి నేరాల సంఖ్య తగ్గించడంతోపాటు బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తాము.

–డా.బి.అనురాధ, జిల్లా ఎస్పీ

పాపం పావని



పావని.. అంటే పవిత్ర గంగానది అని అర్థం. ఆమె పరిస్థితి మాత్రం కన్నీటి సంద్రం.. నవాబ్‌పేట మండలం పోమాల్ పంచాయతీ తిమ్మాయపల్లికి చెందిన ఈ చిన్నారి చెల్లి ఇప్పటికే అనారోగ్యంతో కన్నుమూసింది.. తండ్రి పనిచేయటం లేదని, నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తల్లి వెళ్లిపోయింది.. తండ్రి వికారాబాద్ జిల్లా కుల్కచెర్ల సమీపంలోని దేవాలయం వద్ద భిక్షాటన చేస్తాడు.. ఇన్ని సమస్యలు చాలవన్నట్లు పావనికి తలసేమియా జబ్బు వచ్చింది. ఏడాది కాలంగా ఆమె తీవ్ర ఇబ్బంది పడుతోంది. పోషణ కష్టంగా మారటంతో తండ్రి ఆమెను నవాబ్‌పేట మండల కస్తూర్బా విద్యాలయంలో చేర్పించాడు. ప్రతి రెండు నెలలకోసారి తండ్రి ఆమెను హైదరాబాద్‌లోని నీలోఫర్ పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లి రక్తం ఎక్కించుకొని వస్తున్నాడు. నిరుపేదనైన తాను ఆమెకు వైద్యం చేయించలేకపోతున్నాని తండ్రి చెబుతున్నాడు. ఏడో తరగతి చదువుతున్న పావని చదువులో అందరి కన్నా ముందుంటుందని కస్తూర్బా విద్యాలయం ప్రత్యేకాధికారిణి రాజ్యలక్ష్మి తెలిపారు. ఆమె పరిస్థితిని డీఈవోకు తెలపగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే ఏమైనా సాయం అందుతుందన్నారని చెప్పారు.

– న్యూస్‌టుడే, నవాబ్‌పేట

తలాఖ్‌పై కేంద్ర వైఖరి సరికాదు : వైకాపా

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ట్రిపుల్ తలాఖ్‌పై కేంద్ర ప్రభుత్వ వైఖరి సరికాదని వైకాపా మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ హైదర్‌అలీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇస్లాంలో షరియత్ ప్రకారం తలాఖ్ ఇవ్వడానికి ఒక పద్ధతి ఉంటుందన్నారు. కాని కొంతమంది తమ స్వార్థం కోసం రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. బిల్లుపై దేశవ్యాప్తంగా ప్రధాన రాజకీయ పక్షాలు వ్యూహాత్మకంగా మౌనం వహించడం దురదృష్టకరం అన్నారు. వైకాపా మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షుడు మహ్మద్ సర్దార్, పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వీఆర్వో ఆత్మహత్య


ప్రవీణ్‌కుమార్ (పాతచిత్రం)

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : రైలుకింద పడి ఓ వీఆర్వో ఆత్మహత్య చేసుకున్నారు. సంఘటన వివరాలు రైల్వే ఎస్ఐ రాఘవేందర్ కథనం ప్రకారం.. జిల్లా కేంద్రంలోని పాతతోట ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రవీణ్ కుమార్ (26) నవాబుపేట మండలంలో వీఆర్వోగా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి ఇంటి సమీపంలోని రైలు పట్టాల వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. శరీరం నుంచి తలభాగం వేరుకావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని మృతికి గల కారణాలు ఏమీ తెలిసి రాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జిన్నింగ్ మిల్లులపై పంజా!




అయిజలోని పత్తిమిల్లు వద్ద ఐటీ అధికారుల వాహనం.. మిల్లులో విత్తన బస్తాలను పరిశీలిస్తున్న సిబ్బంది

(మొదటిపేజీ తరవాయి) అనుమానాలు కలుగుతున్నాయి. గద్వాలలో జరుగుతున్న జిన్నింగు వ్యాపారాలపై అధికారులు గత కొన్ని రోజులుగా కన్నేసినట్లు తెలుస్తోంది. ప్రణాళిక ప్రకారమే ఈ దాడులు జరిగాయని చెబుతున్నారు. జిల్లా అధికారులు ఇక్కడి మిల్లుల తీరుపై ప్రభుత్వానికి పంపిన నివేదికతోనే దాడులు జరుగుతున్నాయా? అనే సందేహాలూ కలుగుతున్నాయి. ఈ తనిఖీలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిన్నింగు వ్యాపారులు ఎప్పటిలా రాజకీయ అండతో ఈసారి కూడా తప్పించుకుంటారా? అనే అనుమానమూ లేకపోలేదు.

పక్కా ప్రణాళిక.. : గురువారం ఉదయం ఏడింటికే ఐటీ అధికారులు గద్వాలకు చేరుకున్నట్లు తెలుస్తోంది. పట్టణ రోడ్లపై అధికారులకు చెందిన వాహనాలు షికార్లు చేశాయి. అనంతరం జిన్నింగు మిల్లులను పరిశీలించారు. ఒకవిధంగా సోదాలు ఎలా మొదలుపెట్టాలో రెక్కీ నిర్వహించారన్న మాట. ఉయదం 11.30కు మూడు బృందాలు ఒకేసారి మూడు జిన్నింగు మిల్లుల్లోకి ప్రవేశించాయి. రెండు గంటలపాటు సోదాలు కొనసాగాయి. అనంతరం ఇక్కడి నుంచి అయిజకు వెళ్లారు. అక్కడ కూడా మూడు గంటలకు పైగా సోదాలు జరిపి దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. దాడుల సమయంలో పరిసర ప్రాంతాలకు మీడియాను కూడా అనుమతించలేదు. జిన్నింగు మిల్లులపై ఐటీ దాడులు అనగానే స్థానికంగా అలజడి మొదలైంది. వెంటనే ఫోన్లకు పని కల్పించారు. ఐటీ అధికారులకు దొరికితే వాస్తవాలు వెల్లడించాల్సి వస్తుందనే కొందరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	86–00	86–00
రిటైల్	108–00	106–00
డ్రెస్డ్	157–00	154–00
స్కిన్‌లెస్	178–00	180–00

నారాయణపేట

మాదాసి కురవలుగా గుర్తించాలి

మరికల్ : మాదాసి కురవలుగా గుర్తించి ఎస్సీ ధ్రువపత్రాలు ఇవ్వాలని మాజీ సర్పంచి కె.లక్ష్మయ్య కోరారు. స్థానిక శివాలయంలో మండలంలోని కురవలు గురువారం సాయంత్రం సమావేశం అయ్యారు. వివిధ ప్రాంతాల్లో సంచార జీవితం గడుపుతున్నారని వెంటనే ఎస్సీ ధ్రువపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కె.లక్ష్మయ్య, పెద్దమల్లప్ప, మల్లయ్య, ఎంపీటీసీ మల్లయ్య, కె.గోవర్ధన్, ఎల్.తిరుపతయ్య, అశోక్‌కుమార్, కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

నారాయణపేట పట్టణం(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 15 పైగా పత్తి విత్తన ఉత్పత్తి కంపెనీలు రైతులచే ఉత్పత్తి చేయిస్తున్నారని, చట్టపరంగా ఒప్పందం చేసుకోవాల్సి ఉండగా అలాంటిదేమి లేకుండానే రైతులను మోసం చేస్తున్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రాంరెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. అగ్రిమెంట్లు ఇవ్వాల్సి ఉండగా, రైతులకు ఇవ్వకుండా ప్రకృతి వైపరీత్యాలతో తెగుళ్లు సోకి నష్టపోయిన సందర్భంలో బాధ్యత తీసుకోకుండా మోసం చేస్తున్నారని అన్నారు.

పాతికేళ్ల కల... సాకారమైన వేళ



పేటలోని సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల

● ఎట్టకేలకు 'పేట' ఎస్ఎల్‌డీసీ ప్రభుత్వ పరం

● పీజీ కళాశాలపై చిగురిస్తున్న ఆశలు

న్యూస్‌టుడే, నారాయణపేట పట్టణం

నారాయణపేట సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ఇకనుంచి చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మారనుంది. ఈమేరకు ప్రభుత్వం నుంచి బుధవారం జీవో ఎంఎస్ నం.01 ఉత్తర్వు జారీ అయ్యింది. ఎయిడెడ్ కళాశాలగా కొనసాగుతున్న ఎస్ఎల్‌డీసీ ప్రస్తుతం జారీ అయిన జీవోతో డిగ్రీ కళాశాలగా పూర్తిస్థాయిలో ప్రభుత్వపరం కానుంది. దీంతో పాతికేళ్ల ఈ ప్రాంత విద్యార్థి సంఘాలు, విద్యార్థుల కల నెరవేరినట్లైంది. కళాశాల ప్రభుత్వం పరం చేసేందుకు ప్రయత్నాలు చివరికి సఫలీకృతమయ్యాయి. పేట డివిజన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేనిలోటు వచ్చే విద్యాసంవత్సరం నుంచి తీరనుంది.

● నారాయణపేటలో దివంగత మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి సూర్యలక్ష్మీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా డిగ్రీ కళాశాల 1984లో దాదాపు 70 మంది విద్యార్థులతో బీఏ-హెచ్‌పీపీ, బికాం-జనరల్ రెండు కోర్సులతో కళాశాల ప్రారంభమైంది. ప్రస్తుతం బీఏ-ఈపీపీ, హెచ్‌పీపీ, హెచ్‌ఈపీ, బీకాం-జనరల్, కంప్యూటర్, బీయస్సీ- ఎంపీసీఎస్, ఎంపీసీ, బీజడ్‌సీ, ఎంపీసీఎస్,ఎంఎసీఎస్ కోర్సులతో 1050 మంది విద్యార్థులతో కొనసాగుతోంది. 1991 నుంచి కళాశాలను ప్రభుత్వపరం చేయాలని ప్రయత్నాలు ప్రారంభమై 2003 నుంచి మరింత ముమ్మరమయ్యాయి. కళాశాల ప్రభుత్వపరం చేయడంలో భాగంగా 2004లో జీవోనెం.03, అక్టోబర్ 2009లో జీవోనెం.143, జనవరి 2010లో జీవోనం.02లు జారీ అయ్యాయి. జారీ అయిన జీవోలను అమలుచేయాలని ప్రస్తుతం జీవోనం. 01 జారీచేశారు. దీంతో కళాశాల ప్రభుత్వపర మయ్యేందుకు మరో ముందడుగు పడటంతో విద్యార్థుల్లో ఆశలు చిగురించాయి. ఈజీవో జారీతో ఐదు మంది అధ్యాపకులతోపాటు 13 మంది సిబ్బంది ప్రభుత్వపరం కానుండగా 12 మంది అధ్యాపకులు ఒప్పంద పద్ధతిలో, మరో 19 మంది సిబ్బంది అవుట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగనున్నారు. ఆర్ట్స్ విభాగంలో బీఏ, ఈపీపీ, బికాం-జనరల్, బీయస్సీ-ఎంపీసీ, బీజడ్‌సీ, ఎంపీసీఎస్ ప్రభుత్వ పరం కాగా మిగతా వృత్తి విద్య కోర్సులు యథాతథంగా కొనసాగనున్నాయి.

చిగురిస్తున్న ఆశలు...

పేటలో డిగ్రీ కళాశాల పూర్తిస్థాయిలో ప్రభుత్వపరమైతే ఇక్కడే పీజీ సెంటర్ ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఇటీవలనే పీజీ కళాశాల ఏర్పాటుకు పాలమూరు విశ్వవిద్యాలయం అధికారులు స్థలం చూడటంతోపాటు పూర్తిస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల నూతన జీవో జారీతో స్థానికంగానే పీజీ కేంద్రం ఏర్పాటైతే ఉన్నత విద్య సైతం స్థానికంగా చదువుకునే అవకాశం ఈప్రాంతవాసులకు కల్గుతుంది.

ఫీజుల భారం తగ్గుతుంది...



ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థినులకు తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేశారు. కళాశాల ప్రభుత్వ పరం అయితే అమ్మాయిలకు ఆర్థిక ఇబ్బందుల్లేకుండా ఉన్నత విద్యను చదివేందుకు వీలు కల్గుతుంది. తద్వారా జీవితంలో ఉన్నత చదువులు చదివి స్థిరపడేందుకు అవకాశం ఏర్పడుతుంది.

- జి.నవిత, బీజడ్‌సీ ప్రథమ, ఎస్ఎల్‌డీసీ

స్థానికంగానే ఉన్నత విద్యనభ్యసించవచ్చు..

ఎస్ఎల్‌డీసీ ప్రభుత్వపరం కావడం చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను మధ్యలో ఆపేసి వలసబాట పడుతున్నారు. ప్రభుత్వ కళాశాల ఏర్పాటుతో ఫీజులు చెల్లించకుండా డిగ్రీ పట్టా పొందవచ్చు. పేద కుటుంబాలకు ప్రభుత్వ కళాశాల ఓ వరంగా మారనుంది.

- పి.చైతన్య, బీజడ్‌సీ ప్రథమ, ఎస్ఎల్‌డీసీ

లలితాబాయి సేవలు చిరస్మరణీయం



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న భాజపా నాయకులు

నారాయణపేట, న్యూస్‌టుడే : మాజీ పురపాలిక ఛైర్‌పర్సన్ దివంగత లలితాబాయి నామాజీ సేవలు చిరస్మరణీయమని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రభాకర్‌వర్ధన్ అన్నారు. ఆమె వర్ధంతిని పురస్కరించుకొని పేటలో గురువారం లలితాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లలితాబాయి పేట పట్టణానికి అందించిన సేవలు మరవలేనివని గుర్తు చేశారు. కార్యక్రమంలో నగరశాఖ అధ్యక్షుడు బోయలక్ష్మణ్, కౌన్సిలర్లు వినోద్, రఘురామయ్యగౌడ్, సిద్రామప్ప, వెంకట్రాములు పాల్గొన్నారు.

కార్మికుల వినూత్న నిరసన



మోకాళ్లపై నిలబడి పారిశుద్ధ్య కార్మికుల నిరసన

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట పురపాలిక కార్యాలయం ఎదుట గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పుర తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. నాలుగు నెలల బకాయి వేతనాలను చెల్లించాలని విన్నవించినా, ఛైర్‌పర్సన్, కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులు పుర కార్యాలయం తలుపులు మూసి మోకాళ్లపై నిలబడి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాల్‌రాం, రవి, సాయిలు, హన్మంతు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

ఇబ్రహీంపట్నం(మరికల్), న్యూస్‌టుడే : మండలంలోని ఇబ్రహీంపట్నంలో గురువారం సీసీ రోడ్డు పనులను ధన్వాడ ఎంపీపీ శశికళ, సర్పంచి జె.లక్ష్మిలు ప్రారంభించారు. 80 మీటర్లకు గాను ఉపాధి పథకం నిధులు రూ.3లక్షలు కేటాయించడం జరిగిందని సర్పంచి తెలిపారు. ఎంపీటీసీ వీరణ్ణ, ఉపసర్పంచి రవికుమార్, వార్డు సభ్యుడు పాపిరెడ్డి పాల్గొన్నారు.

దళితులపై దాడి తగదు

నారాయణపేట పట్టణం, న్యూస్‌టుడే : మహారాష్ట్రలో దళితులపై దాడిచేసిన సంఘవిద్రోహ శక్తులపై అక్కడి ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు వెంకట్రాములు, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు.



కంది బస్తాలను లారీలో లోడ్ చేస్తున్న హమాలీలు

రవాణా మొదలైంది..

నారాయణపేట, న్యూస్‌టుడే : నారాయణపేట మార్కెట్ యార్డులోని కంది కొనుగోలు కేంద్రం కందుల బస్తాలతో నిండినా, వాటిని రవాణా చేయకపోవడంపై ఈనెల 3న ఈనాడు ప్రచురితమైన గోదాం నిండింది.. రవాణా ఆగింది.. .శీర్షికన ప్రచురితమైన కథనానికి హాకా ఉన్నతాధికారులు స్పందించారు. గురువారం స్థానిక లారీ యాజమాన్య సంఘం సభ్యులతో చర్చించి గోదాంలో నిల్వ ఉన్న సుమారు రెండువేలకు పైగా కందిబస్తాలను లారీల్లో రవాణా చేయించారు.

అన్నా... నాకో కారు తెప్పించు..



గురువారం నారాయణపేటలో ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి అంబాసిడర్ కారును తనకు తెప్పించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

- న్యూస్‌టుడే, నారాయణపేట

ర్యాలంపాడు కాలువను పరిశీలించిన ఐబీ అధికారులు



కాలువను పరిశీలిస్తున్న అధికారులు

సంగనోనిపల్లి(కోయిలకొండ), న్యూస్‌టుడే : ర్యాలంపాడు కాలువను నీటిపారుదలశాఖ ఈఈ మోహన్‌గౌడ్ పరిశీలించారు. ర్యాలంపాడు కాలువ వింజమూర్ మల్లన్న చెరువు వరకు ఉంది. కాలువకు మరమ్మతులు చేయకపోవడంతో వర్షపు నీరు చెరువులోకి వెళ్లకుండా పూడుకుపోయింది. విషయాన్ని గ్రామస్థులు ఎమ్మెల్మే దృష్టికి తేగా ఆయన ఐబీ అధికారులకు పరిస్థితిని వివరించారు. దీంతో అధికారులు గురువారం కాలువను పరిశీలించారు. మిషన్‌కాకతీయ నాలుగోవిడతలో కాలువకు మరమ్మతులు, పాత కల్వర్టులను తొలిగించి కొత్త వాటిని నిర్మించడానికి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నీటిని మల్లన్న చెరువుకు మళ్లీస్తే 10తండాలు, వింజమూర్, సంగనోనిపల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలకు తాగునీరు, సాగునీరు ఇబ్బందులు ఉండవు. గత నవంబర్‌లో కాలువ మరమ్మతుల కోసం సర్వే కూడా చేశారు. కార్యక్రమంలో విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఐబీ డీఈ ఎల్లయ్య, ఏఈ సుజాత, భీంరెడ్డి, కొండారెడ్డి, శ్రీను, నిరంజన్‌రెడ్డి, వాసు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



పేట బస్టాండ్‌లో అనాథ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న డీఎస్పీ

నారాయణపేట, న్యూస్‌టుడే : సామాజిక సేవా దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని డీఎస్పీ శ్రీధర్ అన్నారు. పేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పట్టణంలో నిరుపేద వృద్ధులు, అనాధలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ శ్రీధర్, సీఐ రామకృష్ణ, కమిషనర్ సురేష్ హజరై దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో హరినారాయణ్, నాగరాజ్, డా. మల్లికార్జున్, జయంత్‌రెడ్డి, డా.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



పోస్టాఫీసు ముందు ధర్నా చేస్తున్న పింఛనుదారులు

పింఛన్లు చెల్లించాలని ధర్నా

కోయిలకొండ, న్యూస్‌టుడే : గత మూడు నెలలుగా పింఛన్లు చెల్లించడంలేదని చర్లపల్లికి చెందిన పింఛనుదారులు పోస్టాఫీసు ముందు ధర్నా నిర్వహించారు. చర్లపల్లి కోయిలకొండ పోస్టాఫీసు పరిధిలో ఉంది. గ్రామంలో 300మంది ఉన్నామని మాకు నవంబర్, డిసెంబర్, జనవరికి మాసాలకు సంబంధించిన డబ్బులు రూ.9లక్షల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. పోస్టాఫీసు అధికారుల దృష్టికి పలుమార్లు తెచ్చిన బ్యాంకుల నుంచి నిధులు రావడంలేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నారాయణపేట టౌన్
ఫైర్ స్టేషన్ : 101
అవినీతి నిరోధక శాఖ : 9440446143; విద్యుత్ ఎంక్వయిరీ : 282548
వాటర్ సప్లై: 282430; ప్రభుత్వాసుపత్రి : 282354
గ్యాస్ ఏజెన్సీ : 282462; అంబులెన్స్ నెం: 108, 283664
ఎమ్మార్వో ఆఫీస్ : 282534; ఆర్టీసీ ఎంక్వయిరీ: 08506-282331
పోలీస్ స్టేషన్ రూరల్: 271633; టౌన్: 272333; పోలీస్ కంట్రోల్ రూం: 100
మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091; ఎంపీడీఓ ఆఫీస్ నెం: 282531
అగ్రికల్చరల్ ఆఫీస్ : 282349

నారాయణపేట

వందశాతం పూర్తికి సహకరించాలి

ధన్వాడ, న్యూస్‌టుడే : వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రజలు సహకరించాలని మందిపల్లి సర్పంచి వెంకటయ్య కోరారు. గురువారం పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. ఇప్పటికి 90 శాతం మేరకు మరుగుదొడ్లు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శైలజ, ఉపసర్పంచి కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

పార్టీలో పనిచేసే వారికే ప్రాధాన్యం

ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి



ఎమ్మెల్యే సమక్షంలో తెరాసలో చేరిన మత్స్యసహకర సంఘం ఉపాధ్యక్షుడు దామరగిద్ద మాజీ సర్పంచి ఈదప్ప, అనుచరగణం

దామరగిద్ద, న్యూస్‌టుడే : తెరాస పార్టీలో పనిచేసే వారికే ప్రాధాన్యం ఉంటుందని ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం దామరగిద్ద మండల కేంద్రంలో జిల్లా మత్స్యసహకార ఉపాధ్యక్షుడు ఈదప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్‌తో పాటు వివిధ పార్టీల నుంచి తెరాసలో చేరారు. ఎమ్మెల్యే ఈదప్ప, ఎంపీటీసీ శేఖర్‌తో పాటు పార్టీ కండువలు కప్పి 150 మందిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెరాస జిల్లా అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన దామరగిద్ద భవాని మందిరం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పార్టీలో పనిచేసే వారికే ప్రాధాన్యం ఉంటుందని, మరింత బలోపేతం చేసి బంగారు తెలంగాణ సాధనకు కృషిచేద్దామన్నారు. ఏ నియోజకవర్గంలో చేయని అభివృద్ధి చేశానని చెప్పారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి బండప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి దిశలో నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి బాబన్న, మత్స్య జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, విండో అధ్యక్షుడు హన్మిరెడ్డి, సర్పంచి రవీంద్రనాథ్, మండల అధ్యక్షుడు భీంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిషన్‌భగీరథ ట్యాంక్ శంకుస్థాపన

దామరగిద్ద : మండలంలోని ఉడ్మలగిద్దలో గురువారం మిషన్ భగీరథ ట్యాంక్ శంకుస్థాపన ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి చేశారు. ఈ సందర్భంగా సర్పంచి గౌరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 4నెలల్లో ప్రతి ఇంటికి కృష్ణ జలాలతో స్వచ్ఛమైన తాగునీరందిస్తామని చెప్పారు. కాగా మద్దెల్‌బీడ్ గ్రామ కురుమ యాదవులకు 12 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. అంతకు ముందు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

స్వచ్ఛభారత్‌పై కళాజాత ప్రదర్శన

ధన్వాడ, న్యూస్‌టుడే : మండలంలోని కొండాపూర్, చర్లపల్లి, కిష్టాపూర్‌లలో గురువారం స్వచ్ఛభారత్, మరుగుదొడ్ల అంశాలపై



కొండాపూర్‌లో నిర్వహిస్తున్న కళాజాత ప్రదర్శన

కళాజాత ప్రదర్శన జరిగింది. ఆయా పంచాయతీ కార్యాలయాలు, ప్రజా సమూహాల వద్ద ఆట పాటల ద్వారా వివరించారు. శ్రీనివాసులు, కురుమయ్య, జ్యోతి, సుజాత, శీను పాల్గొన్నారు

నేడు మండల సర్వసభ్య సమావేశం

నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు. ఎంపీపీ మణెమ్మ అధ్యక్షతన జరిగే సమావేశానికి జడ్పీటీసీ, జడ్పీ కోఆప్షన్, సర్పంచిలు, ఎంపీటీసీ సభ్యులు, మండల కోఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరుకావాలని పేర్కొన్నారు.

పార్లమెంట్‌లో ప్రస్తావనపై సంతోషం

ధన్వాడ : వాల్మీకులను ఎస్సీలో చేర్చాలని కోరుతూ నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ నంది ఎల్లయ్య లోక్‌సభలో ప్రస్తావించడంపై కాంగ్రెస్, వాల్మీకి నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఏమ్నోన్‌పల్లిలో సమావేశంలో మాట్లాడారు. మండల అధ్యక్షుడు నరహరి, నాయకులు నర్సింలు, రమేశ్ పాల్గొన్నారు.

నేడు కాశీవిశ్వనాథస్వామి కల్యాణోత్సవం

ధన్వాడ : స్థానిక కుర్ణంపల్లి శివాలయంలో శుక్రవారం అన్నపూర్ణ సమేత కాశీవిశ్వనాథస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శివస్వాములు భక్త బృందం నాయకులు



ముస్తాబైన ఆలయం

ఆనంద్ తెలిపారు. తెల్లవారుజామున రుద్రాభిషేకం, హోమం జరుపుతున్నట్లు ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కల్యాణోత్సవాన్ని 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

భక్తులకు నీటి వసతి

ధన్వాడ, న్యూస్‌టుడే : మండలంలోని కంసాన్‌పల్లికి చెందిన వ్యాపారి శివకుమార్ స్థానిక శివ భక్తుల కోసం



శివాలయం దగ్గర నిర్మించిన ట్యాంకు

సొంత నిధులతో తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. రూ. ఒక లక్షకు పైగా నిధులతో మినీ ట్యాంకును నిర్మించి గురువారం ఆలయానికి అప్పగించారు.

కులవృత్తుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

కోయిలకొండ, న్యూస్‌టుడే : తెరాస ప్రభుత్వం కులవృత్తుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వబ్రహ్మణ సంఘం సమావేశంలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కులవృత్తులవారిని పట్టించుకోకపోవడంతో కనుమరుగయ్యే స్థితిలోకి చేరాయన్నారు. వీటికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పారుపల్లికి చెందిన కేశవులకు, కల్వకుంట్లతండాకు చెందిన బాలునాయక్‌లకు రూ.60వేల చొప్పున సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వప్నరవి, జిల్లా కన్వీనర్ శేఖర్, సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈనెల10లోపు భూప్రక్షాళన పూర్తి చేస్తాం : కలెక్టర్

రాంపూర్(కోయిలకొండ), న్యూస్‌టుడే : భూప్రక్షాళన కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీలోపు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్ అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్వహించిన భూప్రక్షాళన రెండవ విడత గ్రామసభలో పాల్గొని రైతులతో మాట్లాడారు. ఇప్పటి వరకు జిల్లాలో 94శాతం దస్త్రాల శుద్ధీకరణ పూర్తి చేశామన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే సంక్రాంతి నాటికి పరిష్కరించుకోవాడానికి అవకాశముందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేర్వేరు సర్వే నంబర్లలో ఉన్న భూములును సమభాగాలు చేయకుండా ఒక్కో సర్వే నంబర్‌లో ఒకరు తీసుకోవడం వల్ల భూమి చిన్న చిన్న భాగాలుగా విడిపోకుండా ఉంటుందని



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టర్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచి దశరథ్‌రెడ్డి, ఎంపీటీసీ పుష్పమ్మ, ప్రత్యేకాధికారి రాంచందర్, తహశీల్దార్ సువర్ణరాజు, ఉపతహశీల్దార్ నారాయణరావు, ఎంపీడీవో నవాజిరెడ్డి పాల్గొన్నారు.

సేవ ద్వారానే గుర్తింపు

ధన్వాడ : ప్రతి మనిషి విధి నిర్వహణలో చేసే సేవా ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ప్రముఖ కవి, వాగ్గేయకారుడు గోరటివెంకన్న అన్నారు. గురువారం సాయంత్రం కొండాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీమంతుల భాస్కరరెడ్డి పదవీ విరమణ సన్మానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గోరటి వెంకన్న భాస్కర్‌రెడ్డిని సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్న ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నత మైనదన్నారు. విద్యార్థులు, గ్రామస్థుల కోరిక మేరకు వెంకన్న హావా భావాల ప్రదర్శనతో పాడిన పాటలు పాడారు. విశ్రాంత డీఈవో విజయకుమార్, ఏఎంవో జగపతిరావు, జడ్పీటీసీ కవిత, సర్పంచి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచి భగవంత్‌రెడ్డి, ఎంపీటీసీ భీంరెడ్డి, ఎంఈవో సంగీత, జీహెచ్‌ఎంలు లక్ష్మి, ప్రసన్నకుమార్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15లోగా పన్ను వసూళ్లు పూర్తి చేయాలి



ధన్వాడలో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న డీపీవో

ధన్వాడ, న్యూస్‌టుడే : వచ్చే నెల 15వ తేదీలోగా జిల్లాలోని అన్ని గ్రామాలలో ఇంటి పన్ను వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ధన్వాడ, నారాయణపేట, నర్వ, చిన్నచింతకుంట మండలాలకు చెందిన ఈవోపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులతో డీపీవో జిల్లా స్థాయిలో తొలి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రతి కార్యదర్శికి వసూళ్లపై దిశానిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ త్వరలో పంచాయతీ ఎన్నికలు రాబోతున్నాయని అంతలోపే పన్ను వసూళ్ల పనులు పూర్తి చేయాలని లేదంటే వసూళ్లకు ఆటకం ఏర్పడుతుందన్నారు. జిల్లా మొత్తానికి రూ. 9.08 కోట్ల ఇంటి పన్ను రాబట్టాల్సి ఉందని ఇప్పటి వరకు 35 శాతమే వసూళ్లు జరిగిందన్నారు. గతేడాది ఈ పాటికే 50 శాతం వసూళ్లు జరిగిందని ఈ సారి ఆలస్యమవుతుందన్నారు. త్వరలో గ్రామ పంచాయతీలకు కూడా తడి, పొడి చెత్త సేకరణకు సంబంధించిన బుట్టలు అందజేయడం జరుగుతుందని ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు నెలలలోగా కార్యదర్శుల ఖాళీలు కూడా భర్తీ కాబోతున్నాయని బదిలీల అంశం ప్రభుత్వ పరిధిలో ఉందన్నారు. సమావేశంలో ధన్వాడ, నర్వ, కాళప్ప, పాండు, శ్రీధర్ పాల్గొన్నారు

విజ్ఞాన విహారయాత్రలలో పాఠశాలల విద్యార్థులు

ధన్వాడ : ధన్వాడ మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలలో పాల్గొంటున్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని చూడతగ్గ ప్రాంతాలలో విహరించేందుకు అనుమతించగా ఇదే అదనుగా భావించి అన్ని పాఠశాలలో దక్షిణ భారత దేశాన్ని చుట్టి వస్తున్నాయి.

భాజపా చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

ధన్వాడ, న్యూస్‌టుడే : రాజ్యాంగంపై నమ్మకం ఉందన్న చిత్తశుద్ధిని భాజపా నిరూపించుకోవాలని రాష్ట్ర మాలమహానాడు యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. గురువారం మండలంలోని గోటూర్‌లో నిర్వహించిన మాల మహానాడు సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి రాజ్యాంగాన్ని మార్చడానికే అధికారంలోకి వచ్చామని వ్యాఖ్యానించడం గమనిస్తే భాజపాకు రాజ్యాంగంపై నమ్మకం లేదని అర్థమవుతుందన్నారు. కోరేగావ్ బీమా ఉత్సవాల్లో జరిగిన అల్లర్ల వెనుక భాజపా కుట్ర దాగిఉందని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాజేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కరాటేతోనే ఆత్మరక్షణ

పారుపల్లి(కోయిలకొండ), న్యూస్‌టుడే : బాలికలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే విద్య అవసరమని హెచ్‌ఎం వెంకట్రామరెడ్డి అన్నారు. మండలంలోని పారుపల్లిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు కరాటే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. సమాజంలో బాలికలపై దాడులు, వేదింపులు, అత్యాచారాలను ఎదుర్కొవడానికి రణవిద్య అవసరమన్నారు. కార్యక్రమంలో ఉమాపతి రెడ్డి, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠాలు నేర్చి.. ప్రయోగాలకు పయనం

- రైతులతో మమేకమై సాగులో సూచనలు, సలహాలు
- ఆధునిక పద్ధతులు వివరిస్తున్న ఉద్యాన వర్సిటీ విద్యార్థులు


పల్లుగట్టలో పర్యటిస్తున్న ఉద్యాన విద్యార్థులు

న్యూస్‌టుడే, చేవెళ్ల

కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ విద్యార్థులు రైతులతో మమేకమయ్యారు. గ్రామాల్లో రైతులతోపాటే ఉంటూ వారికి పంటల సాగులో సలహాలు, సూచనలు ఇస్తున్నారు. కూరగాయలు, పూల సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరిస్తున్నారు. పంటల సాగును లాభదాయకంగా ఎలా మార్చుకోవాలో అన్న విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆధునిక సాగు పద్ధతులను వివరిస్తూ నాణ్యమైన దిగుబడులు సాధించేలా ప్రోత్సహిస్తున్నారు.

రైతులతో మమేకం.. : ఉద్యాన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న వనపర్తి జిల్లా మోజర్ల ఉద్యాన కళాశాలలో బీఎస్సీ (హార్టికల్చర్) చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్టు పనిలో భాగంగా చేవెళ్ల మండలంలోని పల్లుగట్ట, చన్‌వెళ్లి, ఇక్కారెడ్డిగూడకు వచ్చారు. నెలన్నర రోజులుగా ఆయా గ్రామాల్లోనే ఉంటూ రైతులతో మమేకమై ఉదయం నుంచి సాయంత్రం వరకు క్షేత్రస్థాయిలో పంటల సాగును పరిశీలిస్తున్నారు. కూరగాయలు, పూలతోటల సాగులో రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలిస్తున్నారు. దాదాపు మూడున్నరేళ్లపాటు తరగతి గదిలో పాఠాలు వింటూ, అధ్యాపకులు చెప్పిన విషయాలను ఆకళింపు చేసుకున్న విద్యార్థులు వాటిని క్షేత్రస్థాయిలో రైతులకు వివరిస్తున్నారు. కూరగాయలు, పూల సాగును మరింత లాభదాయకంగా ఎలా మార్చుకోవచ్చో సలహాలిస్తూ ప్రోత్సహిస్తున్న తీరు రైతులను అమితంగా ఆకట్టుకుంటోంది.

ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం.. : రైతులకు సాగులో మెళకువలు చెప్పడంతో పాటు వారి ఆర్థిక స్థితిగతులపై విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారు. పంటలు సాగు చేసే క్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను తెలుసుకుంటున్నారు. ఏ పంటకు ఎంత పెట్టుబడి పెడుతున్నారు.. ఎంత దిగుబడి సాధిస్తున్నారన్న విషయాలను నిశితంగా పరిశీలించి నివేదిక తయారు చేస్తున్నారు. ఎలాంటి చర్యలు చేపడితే పెట్టుబడి వ్యయాన్ని తగ్గించవచ్చు అనే దానిపై ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడులు సాధించడంపై దృష్టి సారిస్తున్నారు. అలాగే ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి జనాభా, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారులు, అక్షరాస్యత, ఏ రకమైన పంటలు సాగు చేస్తున్నారు.. వివరాలు సేకరిస్తున్నారు. ఆయా గ్రామాల ముఖచిత్రాన్ని సిద్ధం చేయడానికి సర్వే ఉపకరిస్తుందని విద్యార్థులు చెబుతున్నారు. ప్రాజెక్టు పనిలో భాగంగా మూడు నెలల పాటు విద్యార్థులు గ్రామాల్లోనే బస చేయాల్సి ఉంది. దీంతో ఆయా గ్రామాల్లోనే విద్యార్థులు గదులు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. ఉదయమే రైతులతో పాటు పొలాలకు వెళ్లడం, పంటలను పరిశీలించడం, రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడం దినచర్యలో భాగంగా పెట్టుకున్నారు.


మల్చింగ్ విధానంపై మహిళా రైతులకు అవగాహన


పూలతోటలతో లాభాల బాట.. : క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పల్లుగట్ట గ్రామంలో బస చేశాం. ఇక్కడి రైతులు గతంలో సంప్రదాయ పంటలు సాగు చేసేవారు. దశాబ్దకాలంగా పూల సాగు చేపడుతూ లాభాల బాట పట్టారు. గ్రామంలోని రైతుల జీవన విధానంలో చాలా వరకు మార్పు వచ్చింది. ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. లిల్లీ పూల సాగులో పల్లుగట్ట గ్రామం ముందు వరుసలో ఉంది.
- ఉప్పుల రవళి, బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థిని, హుజూరాబాద్


ఆధునిక పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడులు.. : రైతులు ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ పంట దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుంది. యంత్ర పరికరాల వినియోగం పెరిగితే కూలీల కొరతను ఎదుర్కొనవచ్చు. రాబోయే రోజుల్లో జనాభా అవసరాలకు అనుగుణంగా పంట దిగుబడులు సాధించాలంటే ఆధునిక వ్యవసాయ పద్ధతులే మేలైన మార్గం. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించి వారిని నూతన సాగు విధానాలు అవలంబించేలా ప్రోత్సహిస్తున్నాం. **- స్వాతి, బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థిని, సిద్దిపేట**


లాభదాయక పంటలు వేయాలి.. : రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాటిపై దృష్టి పెట్టాలి. కొత్త రకం పంటలు సాగు చేస్తే మంచి లాభాలుంటాయి. అలాగే విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. రసాయన ఎరువులతో దిగుబడులు ఎక్కువగా వస్తాయన్నది అపోహ మాత్రమే. నేల సారాన్ని బట్టి అక్కడ లోపించి మూలకాలను మాత్రమే ఎరువు రూపంలో వాడితే సరిపోతుంది.
- వి.మౌనిక, బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థిని, నెక్కొండ, నల్గొండ

పూలే, అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

జాతర కమిటీ రాష్ట్ర ఛైర్మన్ ప్రభంజన్ యాదవ్


పూలే, అంబేడ్కర్ జాతరను ప్రారంభించి మాట్లాడుతున్న ప్రభంజన్ యాదవ్

వనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే : పూలే, అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతర కమిటీ రాష్ట్ర ఛైర్మన్ ప్రభంజన్‌యాదవ్ అన్నారు. పూలే, అంబేడ్కర్ జాతర కమిటీ రథయాత్ర గురువారం వనపర్తికి చేరింది. ఈ సందర్భంగా ఆయన వనపర్తిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాక ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లవుతున్నా రాష్ట్రంలో మనువాదం రాజ్యమేలుతోందన్నారు. రాజకీయ, సామాజికంగా బహుజనులు అణచివేతకు గురవుతున్నారన్నారు. నిమ్నజాతి వర్గాల ప్రజలకు రాజ్యాధికారమే మార్గమని, పూలే, అంబేడ్కర్ లాంటి మహనీయుల కలలు నిజం చేయాలంటే రాజ్యాధికారం ద్వారా హక్కులు పొందేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు ఏకం కావాలన్నారు. ఈ రథయాత్ర 31 జిల్లాల్లో నిర్వహిస్తామన్నారు. బహుజనుల రాజ్యాధికారం లక్ష్యంగా ఏప్రిల్ 14న హైదరాబాదులోని నిజాం కళాశాల మైదానంలో నిర్వహించనున్న పూలే, అంబేడ్కర్ జాతరలో బహుజనులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంజలి కళాకారుల బృందం పాటలు పాడి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడు, ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ రవీందర్, ఎర్రవల్లి వీరప్ప, తిరుపతి, లక్ష్మయ్యమాదిగ, కవి జనజ్వాల, అక్కల బాబుగౌడు, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర కోకన్వీనర్ కొమ్ము రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జాతర కమిటీ అధ్యక్షుడు ఎరుకలి బాల్‌రాం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం నాగరాజు, నాయకులు జి.సుమన్, శ్రీనివాసులు, నక్క రాములు, విజయ్ కుమార్, ముత్యం, రాజశేఖర్, మన్యం, సాయిలు పాల్గొన్నారు.

వివాద స్థలంలో సర్వే

ఖిల్లాగణపురం, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణాల కోసం వివాదం నెలకొన్న సంఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి స్థలాలను సమగ్రంగా సర్వే చేయాలని ఆదేశించడంతో గురువారం జిల్లా సర్వేయర్ బాలకృష్ణ పరిశీలించారు. సర్వే నంబరు 1125లోని స్థలంపై వివాదం నెలకొందని, అందులో అక్రమ నిర్మాణాలను నిర్మించకుండా చూడాలని ఓ వర్గం వారు కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారని, ఆ ప్రకారమే సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చుట్టుపక్కల ప్రభుత్వ స్థలాలను తహశీల్దార్ హరిలాల్, ఎంపీడీవో రెడ్డయ్యతో కలిసి సమగ్రంగా సర్వే చేసిన ఆయన వివరాలను నక్షగా తయారు చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక ద్వారా అందిస్తామన్నారు. అనంతరం కలెక్టర్ ఆదేశాలుంటాయని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల సర్వేయర్లు వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ వినోద్‌గౌడ్, వీఆర్వో సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి డేగారెడ్డి, వీఆర్‌ఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చీరలు, బంగారం కాదు.. మరుగుదొడ్డి ముఖ్యం

వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి


చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ శ్వేతా మహంతి

పెబ్బేరు, న్యూస్‌టుడే : బంగారం, చీరలు, ఇతర అలంకరణ వస్తువుల కంటే మరుగుదొడ్డి ముఖ్యమని భావించి ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి కోరారు. గురువారం ఉదయం పెబ్బేరు పంచాయతీ వారు పట్టణ ప్రజలకు సరఫరా చేసేందుకు తెచ్చిన చెత్తబుట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచి సుశీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మరుగుదొడ్డి ఆత్మగౌరవానికి సంబంధించిందన్నారు. మరుగుదొడ్డి నిర్మించుకోకుండా ఆరుబయట మలవిసర్జనతో రోగాలు ప్రబలుతాయన్నారు. ప్రభుత్వ సాయం అనేది ప్రోత్సహించేందుకేనని గుర్తించుకోవాలని కోరారు. జిల్లాలో మొదట చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్నందుకు సర్పంచు, అధికారులను అభినందించారు. పెబ్బేరులో చెత్త తరలింపునకు రెండు ట్రాక్టర్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. చెత్త బుట్టల పంపిణీలో ఎంపీపీ పద్మావతి, సర్పంచి సుశీల, డీపీవో వీరబుచ్చయ్య అధికారులు, వార్డుసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

రాంపురాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.. : మండలంలోని రాంపురం గ్రామస్థులు వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకొని ఓడీఎఫ్‌గా మారినందున మిగితా గ్రామాల ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ కోరారు. వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకున్నందుకు ఓడీఎఫ్ గ్రామంగా గురువారం ప్రకటించారు. దీనికి కృషి చేసిన సర్పంచి నాగేశ్వరమ్మ, గ్రామ కార్యదర్శి, క్షేత్రస్థాయి అధికారిని ఆమె శాలువాలతో సన్మానించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న కొందరి ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి మామిడి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో గణేశ్, ఎంపీడీవో సుజాత, తహశీల్దార్ శ్రీనివాసులు, ఈవోఆర్డీ ఖాలిక్, ఏపీవో బాలయ్య పాల్గొన్నారు.

దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక


విద్యార్థిని గాయత్రిని అభినందిస్తున్న కలెక్టర్ శ్వేతా మహంతి

వనపర్తి, న్యూస్‌టుడే : దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన పాన్‌గల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని గాయత్రి, ఉపాధ్యాయుడు అరవింద్ ప్రకాశ్‌ను జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి అభినందించారు. గురువారం సాయంత్రం కలెక్టరు ఛాంబరులో జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్‌రావు అధ్వర్యంలో వారు కలెక్టరును కలిశారు. ఈ మేరకు ఆమె గాయత్రిని అభినందిస్తూ ఇంకా మంచి ప్రయోగాలు ప్రదర్శించి జిల్లాకు పేరుప్రతిష్ఠలు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, పాఠశాల కమిటీ అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి, భగవంతు, శంకర్‌నాయక్, శివయ్య పాల్గొన్నారు.

సమన్వయ లోపం.. పిల్లలమర్రికి శాపం


ఇంకా తేలి ఉన్న వేర్లు : విరిగిన మర్రిమాను వేర్ల చుట్టూ గోడకట్టి కొంచెం మట్టి వేసి వదిలేసిన దృశ్యం

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : పిల్లలమర్రి కొమ్మ విరిగిన ప్రాంతంలో మర్రిమాను వేర్లను మట్టితో పూడ్చి సంరక్షణ చర్యలు చేపట్టని కారణంగా రోజురోజుకు ఎండుతోంది. కొమ్మలు జీవం కోల్పోయి మొడువారుతూ ఆకులు రాలుతున్నాయి. విరిగేందుకు సిద్ధంగా ఉన్న మరికొన్ని కొమ్మలు సైతం మోడువారుతున్నాయి. అటవీశాఖ- పర్యటక శాఖల మధ్య సమన్వయలోపానికి చారిత్రక మహా వృక్షం పిల్లలమర్రి సజీవ సాక్ష్యంగా నిలువబోతోంది. చెట్టు మాను విరిగి ఇరవై రోజులు గడుస్తున్నా ఈ రోజుకూ సరైన సంరక్షణ, సస్యరక్షణ చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. గత నెల 17న పిల్లలమర్రి వృక్షంలోని ప్రధాన కొమ్మ విరిగింది. ఆ మరుసటి రోజు పర్యటకశాఖ అధికారి తమ సిబ్బందితో రెండు ట్రాక్టర్ల మట్టి తెప్పించి మాను వేర్ల వద్ద పోయించారే తప్పా పూర్తిస్థాయిలో విరిగిన వేర్లు మునిగేలా మట్టిని నింపి సంరక్షణ చర్యలు చేపట్టలేకపోయారు. ఇదేక్రమంలో పిల్లలమర్రిని సందర్శించిన కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చెట్టు దుస్థితిని పరిశీలించి మూడు మాసాలపాటు పిల్లలమర్రి వృక్ష సందర్శన నిలిపివేయాలని ఆదేశించారు. అంతటితో ఆగక పిల్లలమర్రి పర్యవేక్షణ బాధ్యతలు అటవీశాఖకు అప్పగించాలని సూచించారు. దీంతో పర్యటకశాఖ అధికారులు విరిగిన మర్రి వృక్షం సంరక్షణతో పాటు పిల్లలమర్రి పర్యవేక్షణ ఆసాంతం పక్కనబెట్టారు. డిసెంబర్ 29వ తేదీన పర్యటకశాఖ అధికారి కలెక్టర్ ఆదేశాల ప్రకారం అటవీశాఖకు దస్త్రం అందజేశారు. పిల్లలమర్రి వృక్షం పరిసరాలు తమ పరిధిలోకి తీసుకోవాలని దస్త్రంలో సూచిస్తూ ఆ దస్త్రం అటవీశాఖకు పంపించారు. ఇంత వరకు బాగానే ఉంది. అయితే కేవలం పిల్లలమర్రి వృక్షాన్నే తాము చూసుకోవాలా లేక మొత్తం పిల్లలమర్రి పర్యటక విభాగాన్నే తమ శాఖ స్వాధీనంలోకి తీసుకోవాలా తెలియని మీమాంసతో అటవీశాఖ ఇన్ని రోజులుగా మల్లగుల్లాలు పడుతోంది. ఈ విషయాన్ని అటవీ శాఖ సెక్షన్ అధికారి జాకీరుద్దీన్ సైతం ధ్రువీకరించారు. తాము రెండు పర్యాయాలు పిల్లలమర్రి ప్రదేశానికి వెళ్లి వివరాలు సేకరించామని, పర్యటకశాఖ అధికారికి సైతం ఫోన్లు చేస్తున్నామని, అయితే తమకు పూర్తిస్థాయిలో వివరాలు, సమాచారం ఇవ్వడం లేదన్నారు. పిల్లలమర్రి వృక్షాన్ని ఇచ్చాం కదా అటవీ శాఖాపరమైన పనులు చేపట్టవచ్చంటున్నారని అన్నారు. ఇలాంటి సాంకేతిక ఇబ్బందుల దృష్ట్యా తమ శాఖ ఎలాంటి ముందడుగు వేయలేకపోతోంది. ఇదిలా ఉంటే ఇరుశాఖల పుణ్యమా అంటు పిల్లలమర్రి వృక్షం మాత్రం రోజు రోజుకు మోడుబారి ఎండుతోంది.


వేర్లు పూడ్చి సంరక్షణ చేయకపోవడంతో కొమ్మలు ఎండి రాలుతున్న ఆకులు

రవాణా వాహనాలకు కార్మికశాఖ అనుమతి తప్పనిసరి


సమావేశంలో మాట్లాడుతున్న డీటీసీ మమత

పాలమూరు, న్యూస్‌టుడే : రహదారుపై ప్రయాణికులను, సరకులను తరలించే రవాణా వాహనాలు కార్మికశాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఉమ్మడి జిల్లాల రవాణాశాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు మమత తెలిపారు. గురువారం సాయంత్రం మహబూబ్‌నగర్ ఆర్టీఏ కార్యాలయంలో కార్మికశాఖ, ఆర్టీఏ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అన్ని రవాణా వాహనాలను ఆయా యజమానులు కార్మికశాఖలో నమోదు చేయించుకోవాలన్నారు. కార్మికశాఖ అనుమతి లేని వాహనాలకు రవాణా సేవలను నిలిపివేస్తామని, ఆ వాహనాల త్రైమాసిక పన్నుల వసూలు, సామర్థ్య పరీక్షలు, అనుమతులు, ఆర్సీల బదలాయింపులు, ఇతర సేవలను అందించమని స్పష్టం చేశారు. అన్ని రవాణా వాహనాల యజమానులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కార్మికశాఖ, ఆర్టీఏ అధికారులకు సూచించారు. పన్నులు చెల్లించకుండా, అనుమతి లేకుండా తిరిగే వాహనాలు తనిఖీలలో పట్టుబడితే వాటిని సీజ్ చేయాలని స్పష్టం చేశారు. కార్మిక శాఖలో నమోదు చేసుకున్న వాహనాలకు అక్కడే వారికి గుర్తింపు సంఖ్య వస్తోందని, దాని ద్వారా వాహనాలను సులువుగా గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కార్మికశాఖ జిల్లా అధికారి అబ్దుల్ సయీద్, సహాయ అధికారి షఫియుద్దీన్, వనపర్తి ఎంవీఐ నరేంద్రనాయక్, పెబ్బేరు ఎంవీఐ సతీశ్, మహబూబ్‌నగర్ ఏఎంవీఐ నరేష్, కల్వకుర్తి ఏఎంవీఐ అనూప్‌రెడ్డి, ఆర్టీఏ కార్యాలయ ఏవో ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల గౌరవ వేతనాలు ఎస్టీవోలలో జమ

468 మంది సర్పంచులకు రూ.1.17 కోట్లు విడుదల


సర్పంచుల గౌరవ వేతనాలను అంతర్జాలం ద్వారా ఆయా ఎస్టీవోలకు పంపుతున్న డీపీవో అధికారులు

పాలమూరు, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీ సర్పంచులకు ఇస్తున్న గౌరవ వేతనాలను వారి ఖాతాల్లో జమ చేయడానికి జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే గురువారం డీపీవో కార్యాలయం నుంచి అన్ని ఎస్టీవోల కార్యాలయాలకు సర్పంచుల వివరాలతో పాటు, నిధులను అంతర్జాలం ద్వారా బదిలీ చేశారు. గతేడాదికి సంబంధించిన అయిదు నెలల బకాయి వేతనాలను వారి ఖాతాల్లో జమ చేస్తారు. ప్రతి నెలా గౌరవ వేతనం కింద రూ.5 వేలు ప్రభుత్వం ఇస్తోంది. ఇలా ప్రతి సర్పంచికి సంబంధించి రూ.25 వేల చొప్పున వారికి ఖాతాల్లో చేరనున్నాయి. జిల్లావ్యాప్తంగా ఉన్న 468 గ్రామ పంచాయతీల సర్పంచులకు అయిదు నెలలకు సంబంధించి రూ.1.17 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిని ఆయా గ్రామాల సర్పంచులకు పంపిణీ చేయనున్నారు. మహబూబ్‌నగర్ ఎస్టీవో పరిధిలో 157 మంది సర్పంచులు, జడ్చర్ల ఎస్టీవో పరిధిలో 91, మక్తల్ ఎస్టీవో కింద 65, నారాయణపేట ఎస్టీవో కింద 78, కోస్గీ ఎస్టీవో కింద 77 మంది సర్పంచుల చొప్పున ఉన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన డబ్బును వారి ఖాతాలలో నేరుగా జమ చేయడానికి ఆయా ఎస్టీవోలకు సమాచారాన్ని పంపుతున్నామని డీపీవో కార్యాలయ ఏవో శేఖర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'కు వివరించారు. వారం రోజుల వ్యవధిలోనే గౌరవ వేతనాలు సర్పంచుల ఖాతాలలో జమ అవుతాయని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి విడనాడాలి : భాజపా

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ట్రిపుల్ తలాఖ్ విషయమై రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి అన్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతల తీరును నిరసిస్తూ గురువారం మహబూబ్‌నగర్‌లో తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మతో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పద్మజారెడ్డి మాట్లాడుతూ ముస్లిం మహిళల మనోభావాలను గౌరవించకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు అనుసరిస్తున్న తీరు సరికాదన్నారు. పలువురు ముస్లిం మహిళలు మాట్లాడుతూ ట్రిపుల్ తలాఖ్ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోది ముస్లిం మహిళలకు బాసటగా నిలిచారని సంతోషం వ్యక్తం చేశారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాకుల బాలరాజు, పి.శ్రీనివాస్‌రెడ్డి, పి.సత్యం, ఎ.అంజయ్య, ప్రవీణ్, నాగరాజు, కృష్ణ, మహేశ్, పి.రాజేందర్‌రెడ్డి, రామేశ్వరి, శివ, కరుణాకర్ గౌడ్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న దృశ్యం

సంక్రాంతికి 209 ప్రత్యేక బస్సులు


మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో ప్రయాణికులు


మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : సంక్రాంతి పండుగ కోసం ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వారి సౌలభ్యం కోసం 209 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ ముందస్తు కసరత్తు చేస్తోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆర్టీసీకి తొమ్మిది డిపోలు ఉండగా ఒక్కో డిపో పరిధిలో ముఖ్యమైన మార్గాలను గుర్తించి ఆ మార్గాల్లో సంక్రాంతికి వారం రోజులముందు నుంచే ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఎండీ రమణారావు ఆదేశాలతో కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఒక్కో డిపో నుంచి ముఖ్యమైన మార్గాల గుండా రాజధానికి ఈ ప్రత్యేక బస్సులు నడిపించనున్నారు. అలాగే గద్వాల డిపో నుంచి కర్నూలు, రాయచూర్ మార్గాల్లో ఎక్కువ బస్సులు నడపనున్నారు. నారాయణపేట, వనపర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట డిపోల నుంచి రోజూ నడుపుతున్న ట్రిప్పుల కంటే అదనంగా రాజధానికి సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని బస్సులను నడిపేందుకు షెడ్యూళ్లను ఖరారు చేస్తున్నారు. ముంబయికి ప్రస్తుతం వనపర్తి, నారాయణపేట డిపోల నుంచే బస్సులు నడుపుతున్నారు. అవసరమైతే మరో రెండు బస్సుల పర్మిట్లు అదనంగా తీసుకొని ఈ వారం రోజులు ముంబయికి ప్రత్యేక బస్సులు నడిపే యోచనను సైతం ఆర్టీసీ అధికారులు ఆలోచిస్తున్నారు. మహబూబ్‌నగర్ బస్టాండ్ నుంచి ఇప్పుడున్న బస్సులతోపాటు అదనంగా రాజధానికి ప్రత్యేక బస్సుల సదుపాయం ఉంటుందన్నారు. ఇదిలాఉంటే ప్రస్తుతం అదనంగా నడపబోయే 209 బస్సుల నుంచే 30 బస్సులను రాజధాని ఎంజీబీఎస్ బస్టాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి నడిపేందుకు అధికారులు మార్గాలను ఎంపిక చేస్తున్నారు. తెలంగాణలోని చాలా గ్రామాలకు చెందిన వలస కూలీలు, వ్యాపారులు, ఒప్పంద ఉద్యోగులు ఆంధ్రా ప్రాంతంలోని చీరాల, కందుకూరు, పోలవరం, విజయవాడ, విశాఖపట్టణం, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో నివాసం ఉంటున్న దృష్ట్యా ఆయా ప్రాంతాల నుంచి సంక్రాంతికి సొంతూరుకు వస్తుంటారు. దీని దృష్ట్యా ఎంజీబీఎస్ నుంచి ఆయా ప్రాంతాలకు 30 ప్రత్యేక బస్సులను వారం రోజులపాటు నడిపేందుకు కసరత్తు చేస్తున్నారు. ప్రత్యేక బస్సులు ఎప్పటి నుంచి నడిపించాలో ఇంకా తేదీ ఖరారు చేయలేదని, మొత్తంగా 209 బస్సులను మాత్రం సంక్రాంతికి నడిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు డీవీఎం మహేశ్ 'న్యూస్‌టుడే'తో చెప్పారు

షాద్‌నగర్ నుంచి ఇక నాన్‌స్టాప్ బస్సులు : మునుపెన్నడూ లేని విధంగా కొత్త ఏడాది కానుకగా షాద్‌నగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు నాన్‌స్టాప్ సర్వీసులను నడపబోతున్నట్లు డీవీఎం మహేశ్ తెలిపారు. సంక్రాంతి నుంచి నాన్‌స్టాప్ బస్సులు ప్రారంభమవుతాయన్నారు. ప్రతి పావుగంటకు ఒక బస్సు రాజధానికి ఉంటుందని, ప్రయాణికులు బుకింగ్ కౌంటర్ నుంచి టికెట్లు పొందాలని, షాద్‌నగర్ నుంచి 50 నిమిషాల్లో ఎంజీబీఎస్ బస్టాండ్‌కు నాన్‌స్టాప్ బస్సు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. షాద్‌నగర్ ప్రాంత ఉద్యోగులు, వ్యాపారులు, ప్రయాణికుల డిమాండ్ మేరకు తొలిసారిగా నాన్‌స్టాప్ సర్వీసులను నడుపుతున్నామన్నారు.

నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి శిక్షణ


మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమాధికారి దిలీప్‌కుమార్

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతకు తగిన ఉపాధి అవకాశాలను కల్పించడానికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమాధికారి దిలీప్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహ పర్యవేక్షకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు బ్యాచ్‌లకు మాత్రమే శిక్షణ ఇచ్చామని, వచ్చే కాలంలో ఈ సంఖ్యను మరింత పెంచాలన్నారు. అందుకోసం ఇప్పటి నుంచి ఆయా గ్రామాల్లో నిరుద్యోగులుగా ఉన్న గిరిజన యువతీ, యువకుల సమాచారాన్ని సేకరించి నివేదికను తనకు సమర్పించాలని వారిని ఆదేశించారు. పదో తరగతి చదువుతున్న గిరిజన వసతి గృహ విద్యార్థులకు ఈ నెల 23 నుంచి ప్రేరణ తరగతులను నిర్వహించడానికి చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల నుంచి ఉపకార వేతనాలు, బోధన రుసుముల కోసం దరఖాస్తులను వెంటనే వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సహాయ అధికారి శ్రీనివాస్, ఏవో భాసిత్, శ్రీధర్, బాల్‌రాజ్, సబియా బేగం, తదితరులు పాల్గొన్నారు.



ఆరుబయట కూర్చొని భోజనం చేస్తున్న విద్యార్థులు


మెతుకు క్రతువు

దాతల చేయూతతో సమకూరిన మధ్యాహ్న భోజనం

గ్రామీణ కళాశాల విద్యార్థులకు వరం

దాతల సహకారం.. పేద విద్యార్థుల ఆకలి తీర్చడంతో పాటు ఉత్తమ విద్యను అందించేందుకు అండగా నిలుస్తోంది. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన వసతి లేకపోయినా జిల్లాలో ఎక్కడాలేని విధంగా మిడ్జిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు చొరవ చూపారు. బోధనలో పోటీతత్వంతో సమష్టిగా పనిచేస్తూనే. . విద్యార్థుల ఆకలి తీర్చేందుకు సమాయత్తమయ్యారు. పరీక్షల సమయంలో మధ్యాహ్నం వేళ ఇళ్లకు వెళ్లకుండా విద్యార్థుల ఆకలి తీర్చాలన్న ఆలోచన.. 299 మంది విద్యార్థులకు అండగా నిలిచింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న సమయంలో పౌష్టికాహారం అందిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఇందుకు ఏటా రూ.70 వేల నుంచి రూ.80వేల వరకు వ్యయం చేస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తుండటంతో విద్యార్థుల హాజరు శాతం కూడా పెరిగిందని అధ్యాపకులు పేర్కొంటున్నారు.

- న్యూస్‌టుడే, మిడ్జిల్



విద్యార్థులకు భోజనం పెడుతున్న డీఐఈవో, తదితరులు (పాత)

నాలుగేళ్ల క్రితం (2013-14) కళాశాల ప్రధానాచార్యులు వెంకటేశ్వర్లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు అర్ధాకలి, ఖాళీ కడుపులతో ఇబ్బందులకు గురవుతుండటాన్ని పరిశీలించారు. మరికొందరు సమాచారం లేకుండానే ఇళ్లకు వెళ్లడం పరిపాటిగా మారడంతో అధ్యాపకులు సమావేశమై సమస్యను అధిగమించేందుకు ఆలోచన చేశారు. వెంటనే స్థానికులు, విద్యావంతులు, దాతలను సంప్రదించారు. వారితో వ్యక్తిగతంగా మాట్లాడారు. సానుకూల స్పందన రావడంతో భోజన వసతి ప్రారంభించారు.

మూడు నెలలపాటు.. : కళాశాలలో మధ్యాహ్న భోజనం విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచిందని అధ్యాపకులు పేర్కొంటున్నారు. అయిదో సంవత్సరం పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి విద్యా సంవత్సరం డిసెంబర్ ఆరంభం నుంచి పరీక్షల గడువు వరకు విద్యార్థులకు భోజనం అందిస్తూ ప్రత్యేక పర్యవేక్షణలో పరీక్షలకు సంసిద్ధులను చేస్తున్నారు. ఉదయం కళాశాలకు వచ్చే విద్యార్థులు తరగతుల అనంతరం కూడా సాయంత్రం 4 గంటల వరకు అధ్యాపకుల పర్యవేక్షణలోనే ఉంటూ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. తరగతుల వారీగా పరీక్షలు, బోధనతో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. ఉదయం ప్రార్థనకు వచ్చే విద్యార్థి సాయంత్రం వరకు కళాశాలలోనే ఉంటున్నారు. పాఠశాల మాదిరిగా కళాశాలలో విద్యార్థులకు డ్రెస్ కోడ్, సమయపాలన అలవడింది.

పట్టుదలతో చదువుకుంటున్నాం..: పట్టుదలతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు దాతల సహకారంతో కడుపునిండా భోజనం సమకూరుతోంది. ఆకలి తీరుతుండటంతో చదువుపై శ్రద్ధ పెట్టగలుగుతున్నాం. అధ్యాపకుల చొరవతో కళాశాలకు రావడం ఆనందం కలిగిస్తోంది. జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు గుర్తింపు తెస్తాం.



- శిరీష, ద్వితీయ సంవత్సరం

దాతల సహకారం మర్చిపోలేం..: మా ఆకలి బాధలు అర్థం చేసుకొని మధ్యాహ్న భోజనం అందిస్తున్న దాతల సహకారం జీవితంలో మర్చిపోలేం. కళాశాలలో చదవడం అదృష్టంగా భావిస్తున్నాం. అధ్యాపకులు చదువు, ఆరోగ్యం, భోజనం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో చదువులపై దృష్టిసారించగలుగుతున్నాం.



- సాయి, ద్వితీయ సంవత్సరం



నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నాం : దాతల సహకారంతో కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు వంట మనిషిని నియమించాం. అధ్యాపకులు పల్లె ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ఆకలి తీర్చాలని నిర్ణయించడంతో సాయంత్రం వరకు కళాశాల వద్దే చదువుకోగలుగుతున్నారు. దాతల సహకారం మరువలేం. వారి సాయంతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నాం. ఉత్తమ ఫలితాలు సాధిసస్తామన్న నమ్మకం ఉంది.

- వెంకటేశ్వర్లు, కళాశాల ప్రధానాచార్యులు

తనిఖీల్లో.. పారదర్శకత

- పర్యవేక్షణ వివరాలు అంతర్జాలంలో..
- యాప్ సిద్ధం చేసిన టీఎస్ ఎస్ఎస్ఏ
- విద్యాశాఖకు అందుబాటులో సమాచారం


ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఏటా వెచ్చిస్తోంది. అధికారుల పర్యవేక్షణ లోపంతో విద్యాశాఖ గాడిలో పడటం లేదు. దీంతో లక్ష్యం నీరుగారిపోతుంది. పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులతో పాటు, నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించటానికి అధికారులు పర్యవేక్షణ చేయాలని పలుమార్లు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినా తూతూమంత్రంగా తనిఖీలతో మమఅనిపించేవారు. ఈ విధానాన్ని సరిచేసేందుకు పర్యవేక్షణ వివరాలను విద్యాశాఖకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచేలా విద్యాశాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు వెంటనే పాఠశాల స్థితిగతులపై వివరాలను యాప్ ద్వారా వివరాలు నివేదించడం, సమాచారం అందించటంతో విద్యాశాఖ ఉన్నతాధికారులకు పాఠశాల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమాచారం అందుబాటులో ఉంటుంది.

- న్యూస్‌టుడే, దేవరకద్ర గ్రామీణం

జిల్లాల వారీగా వివరాలు ఇలా..

జిల్లా	పాఠశాలల సంఖ్య	విద్యార్థుల సంఖ్య
మహబూబ్‌నగర్	1,064	1,22,400
వనపర్తి	512	58,200
గద్వాల	458	71,450
నాగర్‌కర్నూల్	821	1,01,500

విద్యాశాఖ సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో టీఎస్ ఎస్ఎస్ఏ అప్లికేషన్ అనే యాప్‌ను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువచ్చి అమలు చేస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వారం రోజుల కిందట ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పాఠశాలల పర్యవేక్షణ అధికారులు తనిఖీల సమాచారాన్ని ఎప్పటికప్పుడు యాప్ ద్వారా చేరవేస్తున్నారు. యాప్ వినియోగంపై జిల్లా విద్యాశాఖ అధికారులు శిక్షణను అధికారులకు ఇచ్చారు. ఈ యాప్ నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖలోని ఏడు విభాగాల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు, సిబ్బందికి అప్పగించారు. జిల్లా ఉన్నతాధికారులు, డీఈవో, సెక్టోరియల్ అధికారి, డీఎంఎల్‌టీ, ఎస్‌పీవోలతో పాటు మండల స్థాయిలో ఎంఈవో, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలకు బాధ్యతలను అప్పగించారు. వీరు పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన నిర్వహణ, బోధన తీరు వంటి అంశాలపై పర్యవేక్షణ చేసి యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఇలా యాప్‌లో పాఠశాలలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయటం వల్ల సంబంధిత అధికారులు వారి పరిధిలో ఎన్ని పాఠశాలలు సందర్శించారో విద్యాశాఖ డైరెక్టరేట్‌లో నమోదు అవుతుంది.



టీఎస్ ఎస్ఎస్ఏ అప్లికేషన్ యాప్ ముఖచిత్రం



దేవరకద్ర : బాలికల పాఠశాలలో తనిఖీల్లో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

యాప్ వినియోగం ఇలా..

అధికారుల పర్యవేక్షణలో పారదర్శకత తీసుకువచ్చేందుకు విద్యాశాఖ టీఎస్ ఎస్ఎస్ఏ అప్లికేషన్ అనే యాప్‌ను తీసుకువచ్చింది. చరవాణిలో గూగూల్ ప్లేస్టోర్‌లో టీఎస్ ఎస్ఎస్ఏ అప్లికేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. సంబంధిత మండలానికి కేటాయించిన యూజర్ఐడీ, పాస్‌వర్డ్‌లను ఉపయోగించి ప్రారంభించాలి. వీటి ద్వారా పర్యవేక్షణ అధికారి పాఠశాలను తనిఖీ చేసి పనితీరుపై సమగ్ర వివరాలను నమోదు చేయటం వల్ల మరింత పారదర్శకత రానుంది. నామమాత్రంగా జరిగే పర్యవేక్షణకు అడ్డుకట్ట పడనుంది.

ఉమ్మడి జిల్లాల పరిస్థితి ఇదీ..

ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల జిల్లాల్లో మొత్తం 2,855 పాఠశాలలు ఉండగా వాటిలో 3,53,550 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ యాప్‌ను నాలుగు జిల్లాలో పర్యవేక్షణ అధికారులు వారం రోజులుగా అమలు చేస్తున్నారు. పాఠశాల తనిఖీ వివరాలను యాప్‌ద్వారా నమోదు చేస్తున్నారు.

యాప్‌ను ఉపయోగిస్తున్నాం..

పాఠశాలల పనితీరును యాప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేస్తున్నాం. యాప్‌ను విద్యాశాఖ ఆదేశాల మేరకు 7 విభాగాల్లో ఉన్న అధికారులు నమోదు చేసే అవకాశం ఉంది. వారం రోజుల నుంచి పర్యవేక్షణ అధికారులు పాఠశాలలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల, విద్యార్థులు హాజరు, మధ్యాహ్నభోజన వివరాలను, బోధన వంటి అంశాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి విద్యాశాఖకు అందుబాటులో ఉంచుతున్నాం.

- సోమిరెడ్డి, జిల్లా విద్యాధికారి

ఛాత్రోపాధ్యాయులు @ హకీంపేట్

ఒకే గ్రామం నుంచి 77 మంది

పోటాపోటీగా టీఆర్‌టీకి అభ్యర్థులు సిద్ధం

అసలే మారుమూల గ్రామం.. ఆపై ఉపాధి కరవై వలసలే దిక్కుగా మారడంతో ఉపాధి ఇబ్బందిగా మారింది. ఉద్యోగం సాధించేందుకు చదువు ప్రాముఖ్యం గుర్తించిన యువత ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునేందుకు సిద్ధమయ్యారు. కష్టపడి ఉపాధ్యాయ శిక్షణ పొందారు. ప్రభుత్వ ఉద్యోగం పొందాలన్న లక్ష్యంతో లక్ష్య సాధనలో నిమగ్నమయ్యారు. సులువుగా ప్రభుత్వ కొలువు సాధించవచ్చన్న అంచనాతో ప్రస్తుతం టీఆర్‌టీ కోసం ఇంటి కొకరుచొప్పున గ్రామంలో యువత కఠోర దీక్షతో శ్రమిస్తుండటం విశేషం.

- న్యూస్‌టుడే, హకీంపేట్ (కోస్గి గ్రామీణం)



మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలం హకీంపేట్ గ్రామంలో వ్యవసాయం, చేనేత వంటి కుటీర పరిశ్రమలతో జీవనం సాగిస్తున్న వారే అధికం.. జీవితంలో వృద్ధి చెందాలని పలువురు వలస బాట పట్టారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో యువత ఉన్నత చదువులు చదివారు. బోధనా వృత్తిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ఇప్పటికే మరో 77 మంది బీఈడీ, డీఈడీ, బీపీఈడీ, హెచ్‌పీటీ, టీపీటీ శిక్షణ పొందారు. టీఆర్‌టీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు కృష్ణా జిల్లా అవనిగడ్డ, కర్నూల్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి అక్కడి శిక్షణా సంస్థల్లో చేరారు.



మీ సేవ కేంద్రం నిర్వహిస్తున్నా..

ఏడేళ్ల క్రితం బీఈడీ చదివాను. ప్రభుత్వం ప్రతి ఏటా టీఆర్‌టీ వేయకపోవడంతో ప్రస్తుతం మీ సేవ కేంద్రం నడుపుకుంటున్నాను. ఇది వరకే కోచింగ్ తీసుకున్నాను. వాటి ఆధారంగానే ఇంటి వద్దనే ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తి సాధించాలన్న లక్ష్యతో సాధన చేస్తున్నాను.

- మంచుకృష్ణ, బీఈడీ



బోధిస్తూ పరీక్షలకు సిద్ధం అవుతున్నా..

పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటివేషన్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ విషయాలలో తరగతులు బోధిస్తూ మరో పక్క నేను కూడా టీఆర్‌టీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నా.. తాలుకా స్థాయిలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో ఉచితంగా తరగతులు చెబుతూ మిగిలిన సమయంలో ఇంటి వద్దనే టీఆర్‌టీకి సిద్ధం అవుతున్నా.

- శ్రీనివాస్, బీఈడీ



ఉపాధ్యాయుడి ప్రోద్బలంతో..

పాఠశాల స్థాయిలో చదువుకున్న సమయంలోనే వ్యాయామోపాధ్యాయుడి ప్రోద్బలంతో కబడ్డీ ఆడుతూ చదువులో రాణించాను. అనంతరం ఆయన స్ఫూర్తితో బీపీఈడీ శిక్షణ పొందాను. చిన్ననాటి నుంచి ఆటలు అంటే చాలా ఇష్టం. ప్రస్తుతం కర్నూల్‌లో శిక్షణ తీసుకున్నాం.

- అంజిలయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బీపీఈడీ

కదిలే భూగోళం ఇదే

కదిలే భూగోళం!

- వినూత్న పద్ధతిలో బోధనకు అవకాశం
- పాఠశాలలకు సరఫరాకు నిర్ణయం



న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

పాఠ్యాంశాల్లో భూమి.. సూర్యుడు గురించి ఎక్కువ అంశాలు ఉంటాయి.. సాంఘిక శాస్త్రం.. సామాన్య శాస్త్రంలోనూ దీనికి సంబంధించిన పాఠాలే ఉంటాయి. . ఇలాంటి అంశాలను కేవలం చిత్రాలు.. పాఠ్యాంశాల్లోని బొమ్మల ద్వారా మాత్రమే ఇప్పటి వరకు ఉపాధ్యాయులు వివరించి ఉంటారు.. మరింత ప్రయోగాత్మకంగా వివరించేందుకు కదిలే భూగోళం పరికరాన్ని పాఠశాలలకు ఇస్తున్నారు.. విద్యార్థులకు చెప్పే అంశాల కంటే ప్రయోగాత్మకంగా చూపిస్తే ఎక్కువ విషయాలు గుర్తుపెట్టుకునేందుకు అవకాశం ఉందని ఈ నిర్ణయం తీసుకున్నారు..

మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలకు కదిలే భూగోళంను అందజేసేందుకు విద్యాశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. 5 నుంచి తొమ్మిది తరగతుల్లో సామాన్యశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో భూమికి సంబంధించిన పాఠ్యాంశాల్లోని అనేక అంశాలను వివరించే విధంగా ఇందులో సమాచారం పొందుపరిచారు. దీంతోపాటు దానిని వినియోగించే సమయంలో దానికి సంబంధించిన వివరణలు సైతం ఈ భూగోళం ఆడియో వినిపిస్తుంది. దీంతో విద్యార్థులకు వివరించడంలో ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పనున్నాయి. మన విశ్వం.. మన భూమి ఇలా అనేక పాఠ్యాంశాలు అయిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్నాయి. ప్రభుత్వం విడుదల చేసే టీఎల్‌ఎం నిధుల నుంచి రూ.4,760లు చెల్లించి వీటిని కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు దీని వినియోగంపై ఉపాధ్యాయులకు సైతం అధికారులు శిక్షణలు ఇస్తున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా సరఫరా చేసే కంపెని ప్రతినిధులే మరమ్మతులు చేసేలా ఒప్పందం చేసుకున్నారు.

ఏయే అంశాలు తెలుసుకోవచ్చు.. : బ్యాటరీ సాయంతో పని చేసే ఈ కదిలే భూగోళం పరికరంలో అనేక విషయాలు పొందుపరిచారు. భూమి తన చుట్టూ తానే ఎలా తిరుగుతుంది? సూర్యుని చుట్టు ఎలా తిరుగుతుంది? జీవరాసులకు కాలచక్రాన్ని ఎలా నిర్ణయిస్తుంది? గాలి ఎలా వీస్తుంది? తద్వారా ఒనగూరే ప్రయోజనాలను కదిలే గోళం ద్వారా తెలుసుకునేందుకు వీలుంటుంది. ఏడాదిలో ఏ మాసంలో భూమిపై సూర్య కిరణాలు ఏ విధంగా ఏర్పడతాయి? పగలు.. రాత్రి ఎలా ఏర్పడుతుందనే అంశాలను ప్రత్యక్షంగా చూసుకునేందుకు వీలు ఉంటుంది.

ఉపయోగం ఇదీ..

- ఒత్తిడి లేని ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేందుకు అవకాశం ఉంటుంది
- విద్యార్థుల్లో పరిశీలన, పరిశోధన స్వభావాన్ని పెంపొందిస్తుంది.
- బోధన, అభ్యసన విధానాన్ని సులభతరం చేసి విద్యార్థులను విద్య వైపు ఆకర్షింపజేసేందుకు అవకాశం ఉంది.
- ప్రాథమిక స్థాయిలోనే పాఠ్యాంశాలను సమగ్రంగా తక్కువ సమయంలో ప్రయోగాత్మకంగా వివరించేందుకు వీలు కలుగుతుంది.
- విద్యార్థికి ప్రకృతిపై సైతం అవగాహన పెంచడంతోపాటు పర్యావరణ మార్పులపై వారి బాధ్యతలను గుర్తించేందుకు అవకాశం ఉంది.
- విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడంతోపాటు సులువుగా పాఠ్యాంశాలను అర్థం చేసుకునేందుకు దోహదం చేస్తుంది.



కదిలే భూగోళం గురించి ఉపాధ్యాయులకు వివరిస్తున్న ప్రతినిధి

నృత్యంలో మెరిసిన నక్షత్ర

- నర్తనలో సత్తాచాటుతున్న చిన్నారి
- ప్రశంసలు పొందుతున్న బాలనర్తకి



నాట్యం ఆ చిన్నారికి ప్రాణం.. నృత్యంపై ఉన్న మక్కువతో చిన్నతనంలోనే నర్తకిగా మారింది.. వేదికేదైనా ప్రజాప్రతినిధులు, మహారథులు కొలువుదీరినా ఎలాంటి బెరుకు లేకుండా నర్తిస్తోంది. తల్లిదండ్రులు, శిక్షకుల ప్రోత్సాహంతో నాట్యంలో శిక్షణ పొంది పలు వేదికలపై స్వీయ, బృంద ప్రదర్శనలు చేసి సత్తా చాటుతోంది. జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు ప్రదర్శనలిచ్చిన బాలిక పలువురి ప్రశంసలు, పురస్కారాలు పొందింది. నృత్య ప్రదర్శనలో అలరిస్తున్న చిన్నారిపై కథనం..

– న్యూస్‌టుడే, భూత్పూర్



తిరుపతిలో డా.తాళ్లపాక సందీప్‌కుమార్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న నక్షత్ర

మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం కప్పెటకు చెందిన గోరోళ్ల రాజుగౌడ్, మందాకిని కుమార్తె నక్షత్ర గౌడ్. జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ గ్రామర్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. నాట్యంపై ఆసక్తితో రెండేళ్ల నుంచి శిక్షకురాలు విజయలక్ష్మి వద్ద నృత్యశిక్షణ తీసుకుంటోంది. వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇస్తూ ప్రతిభ చాటుతోంది.

ప్రదర్శనలు.. ప్రశంసలు : జిల్లా కేంద్రంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, బతుకమ్మ సంబరాలు, శ్రీ కృష్ణాష్టమి వేడుకలు, శ్రీ లక్ష్మినర్సింహ బ్రహ్మోత్సవాల్లో చిన్నారి నృత్యప్రదర్శన చేసి ఆహుతులను ఆకట్టుకుంది.

- కృష్ణ పుష్కరాల సందర్భంగా బీచుపల్లిలో నిర్వహించిన కళాప్రదర్శనలో నక్షత్ర స్వీయ ప్రదర్శన, బృంద నాట్యంలో ప్రతిభ చాటి అప్పటి కలెక్టర్ టీకే శ్రీదేవి ప్రశంసలు పొందింది. కృష్ణా పుష్కరాల ముంగిపు సందర్భంగా ప్రశంసా పత్రం అందుకుంది.
- ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించిన రంగస్థల సకల వృత్తి కళాకారుల ద్వితీయ వార్షికోత్సవాల్లో ప్రదర్శనలు ఇచ్చింది నక్షత్ర. ఉత్తమ ప్రదర్శనకుగాను బాలనర్తకి పురస్కారాన్ని గురువులు డా. తాళ్లపాక సందీప్‌కుమర్, డా. దేవేంద్ర పిళ్లై చేతుల మీదుగా స్వీకరించింది.
- ప్రెస్ అకాడమీ అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాలమూరులో నిర్వహించిన పాత్రికేయుల శిక్షణ తరగతుల్లో నక్షత్ర చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. దీంతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిన్నారిని ప్రత్యేకం అభినందించారు.
- ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా హైదరాబాద్‌లోని లలితా కళాతోరణంలో నిర్వహించిన సాంస్కృతిక సమ్మిళిత నృత్య ప్రదర్శనలో బృందంలో భాగస్వామురాలైంది. భారీ ఎత్తున నిర్వహించిన నృత్య ప్రదర్శనకు వండర్‌బుక్ ఆఫ్ రికార్డు నుంచి ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకుంది.

నాట్యమంటే ఇష్టం

నాట్యం చేయడమంటే చాలా ఇష్టం. రెండేళ్ల నుంచి పాఠశాలలోనే నేర్చుకుంటున్నా. ఇప్పటివరకు చాలా చోట్ల నాట్యం చేశాను. అమ్మానాన్నలు, శిక్షకులు మంచి ప్రోత్సాహం ఇవ్వడం వల్ల ప్రశంసలు అందుకుంటున్నా. భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సాధన చేస్తాను.

- నక్షత్రగౌడ్, బాలనర్తకి కప్పెట




తెలుగు మహాసభల్లో ప్రశంసాపత్రం

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


honest - ఆనెస్ట్
honor - ఆనర్





కొన్ని రకాల చెట్లున్నాయి... ఒకటినొకటి అస్సలు ముట్టుకోవు... ఎందుకో ఏమిటో? వెంటనే తెలుసుకోవాలనుందా? ఆలస్యం దేనికి చదివేయండి మరి!

ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనాప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?



గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి



మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?
2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?
3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకెల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌విఐఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్:
1. ఎంఎస్ స్వామినాథన్
2. స్వామి దయానంద సరస్వతి
3. ఆర్యభట్ట

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్:
టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే,
మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది
- ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

మూడో లిఫ్టులో మరో 3 మోటార్లు ప్రారంభించాలి

కేఎల్ఐ ఎస్ఈ భద్రయ్యకు మంత్రి జూపల్లి ఆదేశం



కోడేరు-పసుపుల ఉప కాల్వ తూము తెరిపిస్తున్న మంత్రి జూపల్లి

కోడేరు, న్యూస్‌టుడే : ఎంజీకేఎల్ఐ లోని మూడో లిఫ్టు నుంచి వెంటనే మరో మూడు మోటార్లు ప్రారంభించి, నీటిని ఎత్తిపోయాలని పథకం ఎస్ఈ భద్రయ్యకు రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. గురువారం సాయంత్రం రెండో లిఫ్టు నుంచి గుడిపల్లికి వెళ్లే ప్రధాన కాల్వ, పసుపుల-కోడేరు ఉప కాల్వను మంత్రి పరిశీలించారు. అనంతరం కోడేరు మండలం తీగలపల్లి, మరి కొన్ని గ్రామాలకు కేఎల్ఐ సాగునీరు రావడం లేదని రైతులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలోని మరికొన్ని గ్రామాల్లో పంట కాల్వలకు సరిపడా నీరు పారడం లేదని నాయకులు చెప్పారు. దీంతో మంత్రి అక్కడి నుంచే చరవాణిలో ఎస్ఈ భద్రయ్యతో మాట్లాడారు. ఈ రాత్రి నుంచి మూడో లిఫ్టులో మరో మూడు మోటార్లు ప్రారంభించి, లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చే విధంగా చూడాలని, డి-8 కాల్వ పనులు నాణ్యతగా వేగవంతగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోడేరు ఉప కాల్వను కూడా బ్యాంకింగ్, ఎత్తు పెంచే విధంగా కృషి చేస్తామని రైతులకు తెలిపారు. కోడేరు-పసుపుల ఉపకాల్వకు కొంత నీరు తక్కువగా పోవడంతో దాదాపుగా 250 క్యూసెక్కులు పారే విధంగా తూము షటర్లు తెరవాలని అక్కడున్న సిబ్బందిని ఆదేశించి, దగ్గరుండి తూమును తెరిపించారు. మంత్రి వెంట ఎంపీపీ రామ్మోహన్‌రావు, జడ్పీటీసీ బస్తీరాంనాయక్, నాయకులు మల్లయ్య, గోపాల్‌రావు, యుగేందర్, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, నాగశేషి తదితరులు ఉన్నారు.

కోర్టుకు హాజరైన మంత్రి జూపల్లి

కొల్లాపూరు : శాసనసభకు 2004లో నిర్వహించిన ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారికి సమర్పించిన డాక్యుమెంటేషన్ వివరాలు సక్రమంగా లేవని ఎన్నికల సంఘం పెట్టిన కేసులో గురువారం కొల్లాపూర్ మున్సిఫ్ కోర్టుకు మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైనట్లు న్యాయవాది బాలీశ్వరయ్య తెలిపారు. జడ్జి ఎదుట హాజరై మంత్రి వెళ్లిపోయారన్నారు. అప్పటి రిటర్నింగ్ అధికారి మంత్రి సమర్పించిన డాక్యుమెంటేషన్ను ఎన్నికల సంఘానికి పంపించారని, దానిలో వివరాలు సరిగా లేవంటూ ఎన్నికల సంఘం అభ్యంతరం తెలిపిందన్నారు.

పూలే వారసులుగా వివక్షపై పోరాడాలి

తెలంగాణ ప్రభుత్వం తల, తోక లేకుండా వ్యవహరిస్తోంది ● ఆచార్య కోదండరాం





సభలో పాల్గొన్న విద్యార్థులు, శ్రీశైలం నిర్వాసితులు.. మాట్లాడుతున్న కోదండరాం, వేదికపై జస్టిస్ చంద్రకుమార్ తదితరులు

కొల్లాపూరు, న్యూస్‌టుడే : పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు చదువుకోవాలని, సామాజిక వివక్షతపై పోరాడాలని తెలంగాణ ఐకాస ఛైర్మన్ ఆచార్య కోదండరాం పిలుపునిచ్చారు. తెలంగాణ ఐకాస, తెలంగాణ నవ నిర్మాణ వేదిక సంయుక్తాధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా గురువారం కొల్లాపూర్‌లోని మహబూబ్ ఫంక్షన్ హాలులో స్ఫూర్తి సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఆచార్య కోదండరాం, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ హాజరయ్యారు. ముందుగా పట్టణ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి, అనంతరం సభలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం సభలో ఆచార్య కోదండరాం మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ జిల్లాలో పురుషుల అక్షరాస్యత 64 శాతం, మహిళల అక్షరాస్యత 44 శాతం మాత్రమే ఉందన్నారు. ప్రతి మహిళ చదువుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రభుత్వం తల, తోక లేకుండా వ్యవహరిస్తోందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కూడా కాలరాస్తోందని, తాము ఎక్కడ సభ పెట్టినా ఏం మాట్లాడుతున్నామో పోలీసుల నిఘా పెడుతున్నారన్నారు.

● జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల్లో విద్యాభివృద్ధికి పూలే దంపతులు చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వానికి భూ సేకరణ చేసుకొనే హక్కు ఉందని, దాన్ని ఆసరా చేసుకొని అవసరం లేకున్నా సేకరిస్తోందని ఆరోపించారు. మల్లన్న సాగర్‌లో తక్కువ భూమి సేకరించి, ఎక్కువ భూమికి సాగునీరు ఇవ్వొచ్చని ఇంజినీరింగ్ నిపుణులు సూచించారని గుర్తు చేశారు. శ్రీశైలం నిర్వాసితుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

● సభాధ్యక్షత వహించిన తెలంగాణ నవ నిర్మాణవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మురళీధర్ గుప్తా మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాల పిల్లలకు పాఠశాలలు నెలకొల్పి విద్యాబోధన చేయించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజా రాంప్రకాష్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల రాము, కొల్లాపూర్ ఐకాస ఛైర్మన్ ఆదివసంతకుమార్, మార్పు కళామండలి నిర్వాహకులు ప్రిన్సిపల్ నర్సింహులు, విద్యార్థులు పాటలు పాడి సభికులను ఉత్సాహ పరిచారు. వనపర్తి ఐకాస ఛైర్మన్ వేణుగోపాల్ నాయుడు, వేదిక నాయకులు రామచంద్రయ్య, ఓయూ ఐకాస నాయకులు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్టపాగ రాము తదితరులు మాట్లాడారు.

నిర్వాసితులు గాంధేయ మార్గంలో పోరాడాలి

కొల్లాపూరు : శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులు గాంధేయ మార్గంలో పోరాడాలని ఆచార్య కోదండరాం, జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులను గ్రామాల్లోకి రాకుండా శాంతియుతంగా అడ్డుకోవాలన్నారు. తన ఇంట్లో దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం తగదని, ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కొల్లాపూర్‌లో స్ఫూర్తి సభకు వచ్చిన వారికి పునరావాసం, ఉద్యోగాల కల్పనపై శ్రీశైలం నిర్వాసితులు, మందకృష్ణ మాదిగ అరెస్టుపై ఎమ్మార్పీఎస్ నాయకులు వారికి వినతిపత్రం ఇవ్వడంతో వారు పైవిధంగా స్పందించారు. ప్రజల అభిప్రాయాలు కూడా చెప్పనీయకుండా అడ్డుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. శ్రీశైలం నిర్వాసితుల సమస్యను సీరియస్‌గా ఆలోచిస్తున్నామని, చట్ట పరిధిలో సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. పునరావాసం, ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వం జారి చేసిన జీవోల అమలుకు కృషి చేస్తామన్నారు.

రూపాయి పెడితే.. రూ.8 వచ్చింది

● ఫలితమిచ్చిన ప్రయోగాత్మక సాగు

● లాభాల బాటలో కంది రైతులు



మినిగోనిపల్లిలో తాము సాగుచేసిన పీఆర్‌జీ176 కంది రకాన్ని చూపిస్తున్న రైతులు

న్యూస్‌టుడే, దేవరకద్ర గ్రామీణం

ఒడుపుగా చేస్తే వ్యవసాయం పండగే. దేవరకద్ర మండల రైతులు ఇదే నిరూపించారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం తక్కువ ధరకు నాణ్యమైన కంది (పీఆర్‌జీ 176) విత్తనాలను ఆ రైతులకు ప్రయోగాత్మకంగా అందించి, సాగు చేయించింది. పంటకు వాడాల్సిన ఎరువులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించింది. రైతులు అద్భుతమే సాధించారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు గతేడాది మినిగోనిపల్లి గ్రామంలో 50 మంది రైతులతో ఒక సంఘం ఏర్పాటు చేశారు. తొలుత 50 ఎకరాల్లో కందిని సాగు చేసేందుకు 150 కిలోల పీఆర్‌జీ 176 రకం కంది విత్తనాలను వారికి అందించి ప్రయోగాత్మకంగా ఖరీఫ్‌లో సాగు చేయించారు. శాస్త్రవేత్తల సూచనలు పాటించి సాగు చేయడంతో ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ కందిని క్వింటా రూ.7 వేల చొప్పున తిరిగి పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థే కొనుగోలు (బై బ్యాక్ పద్ధతి) చేసింది. రైతుల నుంచి కొన్న కందిని యంత్రాల సహాయంతో శుద్ధి చేసి మళ్లీ రైతులకు కిలో రూ.85 చొప్పున విక్రయించారు. మార్కెటులో ఈ విత్తనాల ధర కిలో రూ.110 చొప్పున ఉంటుంది. రెండోసారి మినిగోనిపల్లి, డోకూర్, గుడిబండ, పెద్దగోప్లాపూర్ గ్రామాల రైతులు ఈ పీఆర్‌జీ 176 రకం కంది విత్తనాలను కొనుగోలు చేసి 840 ఎకరాల్లో సాగు చేశారు. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి రాగా.. వర్షాల వల్ల కొంతమందికి ఆరు క్వింటాళ్లే వచ్చింది. దీంతో సుమారు 7,200 క్వింటాళ్ల దిగుబడిని సాధించి.. ఈ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో దాదాపు రూ.4 కోట్లకు విక్రయించారు. కంది సాగుకు రైతులకు ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు ఖర్చయింది. ఈ లెక్కన రూ.50 లక్షల పెట్టుబడులు వారు పెట్టగా.. దిగుబడులను విక్రయిస్తే రూ.4 కోట్ల దాకా వచ్చింది. మరిన్ని గ్రామాల రైతులకు ఈవిధంగా మేలైన విత్తనాలందించి సహకార వ్యవసాయాన్ని విస్తరిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త నాగేశ్వర్‌రావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

ఆరెకరాల సాగుతో లాభాలు



ఖరీఫ్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలతో పీఆర్‌జీ 176 రకం కంది సాగు చేస్తే మంచి దిగుబడి వచ్చింది. నేను ఆరెకరాల్లో సాగు చేశా. 47 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. మొత్తానికి కందిపంట మంచి లాభాలను తెచ్చిపెట్టింది.

- విజయ్‌కుమార్‌రెడ్డి, రైతు, మినిగోనిపల్లి

గతంలో పెట్టుబడి వచ్చేది కాదు



రెండేళ్ల కిందట మార్కెటులో విక్రయించే కంది విత్తనాలను కొని సాగు చేస్తే ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చేది. ఒక్కోసారి పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చేది కాదు. ఈ ఏడాది పాలెం శాస్త్రవేత్తల విత్తనాలతో మంచి దిగుబడి, లాభాలు సాధించాం.

- నరేందర్, రైతు

సాగు ఖర్చు తగ్గింది



కంది పంటను శాస్త్రవేత్తల సూచన మేరకు సాగు చేయటం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని సాధించగలిగాం. తక్కువ పరిమాణంలో ఎరువులను వాడటం, తెగుళ్ల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడంతో మంచి ఫలితాలను సాధించాం.

- ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రైతు

కారు, లారీ ఢీకొని ఇద్దరి దుర్మరణం



లారీ కింద ఇరుక్కుపోయిన కారు, మృతదేహాలు





పూర్ణచందర్‌రావు, మాధవరెడ్డి మృతదేహాలు

బాలానగర్, న్యూస్‌టుడే : జాతీయ రహదారిపై బాలానగర్ మండలం పెద్దాయపల్లి సమీపంలో గురువారం మధ్యాహ్నం కారు, లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. ఏఎస్ఐ గోపాల్ కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా షాబాద్ నుంచి జడ్చర్ల సమీపంలోని పోలెపల్లికి కారు వెళ్తుండగా పెద్దాయపల్లి సమీపంలో టైరు పగిలిపోయింది. కారు అదుపుతప్పి డివైడర్‌ను దాటి అవతలి వైపు రోడ్డుపై పడిపోయింది. అదే సమయంలో హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ కారును ఢీకొంది. అదేవేగంతో కారును కొంతదూరం ఈడ్చుకువెళ్లింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం కాగా అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతిచెందారు. రహదారి మధ్యలో చోటుచేసుకున్న ప్రమాదంతో కొద్దిసేపు వాహనాల నిలిచిపోయాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వాహనాలను పక్కకు తొలగించి రాకపోకలను క్రమబద్ధీకరించారు. క్రేన్ సాయంతో కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీయించి ప్రాథమిక దర్యాప్తు చేశారు. మృతులు రంగారెడ్డివాసులని పోలీసులు గుర్తించారు. ఒకరు షాబాద్ మండలం సంకేటిపల్లికి చెందిన మాధవరెడ్డి కాగా, మరొకరు సర్దార్‌నగర్‌కు చెందిన పూర్ణచందర్‌రావు అని తెలిపారు. సర్దార్‌నగర్‌కు చెందిన మలిపెద్ది పూర్ణచందర్‌రావుకు భార్య చంద్రకళ, కుమారులు వినోద్, సంతోష్, కుమార్తె స్వప్న ఉన్నారు. మాధవరెడ్డికి భార్య సుమతమ్మ, కుమార్తెలు వీణ, దివ్య, కుమారుడు సంతోష్‌రెడ్డి ఉన్నారు. మాధవరెడ్డి కుమారుడు సంతోష్‌రెడ్డి నాలుగేళ్లుగా అమెరికాలో ఉంటున్నాడు. శవపరీక్ష కోసం మృతదేహాలను షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ గోపాల్ తెలిపారు.

BANK EXAMS
REASONING

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D

3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥

4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap

3) pap map cap 4) map zap nap

5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD

3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&

3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

మొగలుల సామ్రాజ్యం

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?

ప్రతిభ

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్
జవాబు: 4

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్
జవాబు: 2



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ.1526-1857 2) క్రీ.శ.1206-1526
3) క్రీ.శ.1605- 1857 4) క్రీ.శ.1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ.1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఫుజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజీల్ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టిందెవరు?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేక్ సలీం చిస్తి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించిందెవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోదాబాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్ఠించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసిందెవరు?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, ఝరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించిందెవరు?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్



34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?
1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించిందెవరు?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడిందెవరు?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్డును నిర్మించిందెవరు?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలికుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరణ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసినవారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	



సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నాగర్‌కర్నూల్, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందని టీ మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి ఆరోపించారు. గురువారం సమస్యల అధ్యయనంలో భాగంగా జిల్లాకేంద్రంలోని బీసీకాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని, అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేసీఆర్ ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి 22న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, శ్రీనివాసులు, గీత, యాదయ్య, సత్యనారాయణ, రవి, నవీన్, వెంకటయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నంద్యాల నర్సింహారెడ్డి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సై సై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 క్రిరాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..పూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస – (ఉ.6:00, రా. 11:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
★ సుఖజీవనం (ఉ.10:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
★ డా. ఈటీవీ – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
★ డా. ఈటీవీ – జనరల్ హెల్త్ (ఉ.11:15)
★ డా. ఈటీవీ – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
★ డా. ఈటీవీ – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖద్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ ఛీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC: ఉదయం: 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV: ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు: ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa: ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI: ఉదయం: 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO: ఉదయం: 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్నూక్స్: ది గ్రేటర్ గుడ్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. వేరుశనగలో పొగాకు లద్దెపురుగు నివారణ
2. పోషకాల గని 'బ్రొకొలి' సాగు
3. రబీ వరిపైరును ఆశించే పురుగులు - నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. కొండమల్లేపల్లిలో తాడి పరిశోధన కేంద్రం సన్నాహాల్లో ఐసీఏఆర్
2. విత్తన ఆముదాలకు పెరుగుతున్న ఆదరణ లాభాల బాటలో సాగుదారులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆధార్ ఉంటేనే ఎరువులు!

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బెండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బెండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.



అమ్రాబాద్ : ఉడిమిళ్ల పెంటలో చెంచులు

చెంచులకు ఆరోగ్య భరోసా

ఆహార అలవాట్లు.. అనారోగ్య కారణాలపై అధ్యయనం

ముందుకు వచ్చిన ప్రజా ఆరోగ్య సంస్థ

జనరల్ ఆస్పత్రికి బాధ్యతల అప్పగింత

న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

అడవిలో ఉన్న చెంచులు ఆరోగ్యంపై పెద్దగా దృష్టి సారించరు.. అక్కడ దొరికే ఆకులు.. మందులతోనే వైద్యం చేసుకుంటారు.. అల్లోపతి వైద్యం చేయించుకునేందుకు అసలు ముందుకురారు.. ఇటీవల కాలంలో కొంత పరిస్థితి మారినా.. పూర్తిస్థాయిలో మార్పు రాలేదు.. ఇదివరకు చెంచుల్లో జీవనశైలి వ్యాధులు ఉండేవి కాదు.. కాని ఈ రోజుల్లో వారిలో కూడా ఆ అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారి ఆరోగ్య పరిస్థితుల్లో మార్పులు రావడానికి కారణాలు.. ఎలాంటి సమస్యలు వస్తున్నాయి.. వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇలాంటి అంశాలను అధ్యయనం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.. దీనికి ప్రజా ఆరోగ్య సంస్థ సహకరించనుంది..

అటవీ ప్రాంతాల్లో ఉండే చెంచులు అల్లోపతి మందులు తీసుకునేవారు కాదు. కనీసం రక్త పరీక్ష చేసేందుకు రక్త నమూనాలు కూడా ఇచ్చేవారు కాదు. కాని ఇప్పుడిప్పుడు వారిలో మార్పు వచ్చి వైద్యం చేయించుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఒకప్పుడు చెంచు పెంటల్లో బీపీ.. పక్షవాతం తదితర అనారోగ్య సమస్యలు అసలు ఉండేవి కాదు. ప్రస్తుతం ఆ సమస్యలతో బాధపడుతున్నవారు పెరుగుతున్నారు. ఇదివరకు అటవీ ప్రాంతంలో దొరికే ఆకులు, ఇతర ఉత్పత్తులనే తినేవారు. రాన్రాను వారు జొన్నలు, రాగులు, గోధుమలు ఇతర రొట్టెలను తినడం ప్రారంభించారు. అన్నం తినడం కూడా పెరిగింది. వారి ఆహారపు అలవాట్లలో మార్పులు రావడం కారణంగానే అనారోగ్య సమస్యలు అధికంగా వస్తున్నాయని వైద్యులు గుర్తించారు.

రెండు సంవత్సరాలుగా చర్చలు : చెంచుల ఆరోగ్య పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు ప్రజా ఆరోగ్య సంస్థ (పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్) ముందుకు వచ్చింది. చికాగోకు సంబంధించిన విశ్వవిద్యాలయం కూడా సహకారం ఇవ్వనుంది. రెండు సంవత్సరాలుగా దీనిపై చర్చలు జరిగాయి. చివరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి తరఫున అధ్యయనం చేయించేందుకు వారు అంగీకరించారు. అధ్యయనం చేసేందుకు అవసరమైన ఆర్థిక సహకారం ఫౌండేషన్ నుంచి రానుంది.

ఏమేం చేస్తారు? : ప్రతి పదిహేను రోజులకోసారి చెంచు పెంటల్లో వైద్య శిబిరాలు నిర్వహించి వారికి పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైన వైద్య సాయం అందజేస్తారు. ఆ సమయంలో గుర్తించిన అంశాలతో నివేదికలను రూపొందిస్తారు.

అధ్యయన అంశం : చెంచుల ఆహార అలవాట్లు.. ఆరోగ్య పరిస్థితులు


ఎన్ని రోజులు : ఏడాదిపాటు

ఎంచుకున్నవారు : 1. చెంచు పెంటల్లో ఉండేవారు 2. బయట ఉండే చెంచులు

- అధ్యయనం చేయనున్న జిల్లాలు : నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్
- ఎంపిక చేసుకున్న చెంచు పెంటలు : 18
- ఎంతమందిని పరిశీలించనున్నారు : 2 వేలు

బృందంలో ఎవరెవరు?

- ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డా. రాంకిషన్
- ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి మరో వైద్యుడు
- నలుగురు వైద్య విద్యార్థులు





త్వరలోనే ప్రారంభిస్తాం : చెంచుల ఆరోగ్య పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు నిర్ణయం తీసుకున్నాం. ప్రజా ఆరోగ్య సంస్థ, చికాగోకు సంబంధించిన ఓ విశ్వవిద్యాలయం దీనికి సహకారం అందిస్తోంది. మారుతున్న ఆహార అలవాట్ల వల్లనే చెంచుల్లో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నట్లు భావిస్తున్నాం. అధ్యయనంలో దీనిపై విశ్లేషణ చేస్తాం. అనంతరం వారికి తగు జాగ్రత్తలను సూచిస్తాం. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లా అధికారులతో మాట్లాడి పని ప్రారంభిస్తాం. – డా.రాంకిషన్, జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు

పరిశోధనలకు ప్రాధాన్యం : పీయూ వీసీ



కార్యక్రమంలో పీయూ ఉప కులపతి ఆచార్య రాజారత్నం, ఆచార్యులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నామని పీయూ ఉపకులపతి ఆచార్య రాజారత్నం తెలిపారు. బుధవారం ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎసీఎస్ఎస్ఆర్, కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ సహకారంతో ఆవిష్కరణలు, వ్యవస్థాపకత- భారత సుస్థిరాభివృద్ధి పథం అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. అనుబంధ కళాశాలల్లో సైతం పరిశోధనలవైపు విద్యార్థులు వెళ్లాలనే ఆలోచనతో వివిధ అంశాలపై విస్తృతంగా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉన్నత విద్యాశాఖ సంయుక్త సంచాలకులు డా. శ్రీరాములు మాట్లాడుతూ... నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని అన్నారు. కేంద్ర గ్రామీణ పరిశ్రమల సంస్థ సభ్యులు చంద్రమౌళి మాట్లాడుతూ.. గ్రామీణ హస్తకళలు, చేనేత, పట్టు పరిశ్రమలకు నూతన సాంకేతికతను, మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. యాదగిరి మాట్లాడుతూ... కళాశాలలో మూడు సంవత్సరాల కాలంలో నాలుగు జాతీయ సదస్సులు, అనేక కార్యశాలలను వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. జాతీయ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సంస్థ మాజీ ఆచార్యులు ఆచార్య శంకర్‌చటర్జీ కీలక ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు రాజేంద్రసింగ్, గోవింద్‌భూషణ్, శ్రీనివాస్, రఘునాథ్‌రెడ్డి, హరీశ్‌కుమార్, రాఘవేందర్, అన్సారీ, సురేష్ డేవిడ్, బీబీజైనబ్, జాఫరున్నీస్సా, ఎన్సీఆర్టీ సభ్యులు డా. మురళీమనోహర్, ఎంవీఎస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పద్మావతి, సదస్సు ప్రధాన నిర్వాహక కార్యదర్శి విజయ్‌కుమార్, వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు శంకర్, అనితారాణి, వైష్ణవి, నాగరాజచారీ, ఆరీఫ్, షజీర్‌అలీ, షాజహానా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య



అంధ చిన్నారుల చేత కేక్‌ను కోయిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీవిద్య, డీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులు

పాలమూరు, న్యూస్‌టుడే : ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు ముందుకు సాగాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీవిద్య సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ అంబేడ్కర్ కళా భవన్‌లో లూయిస్ బ్రైయిలీ జయంతిని మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలను చేసినవారిలో ఎక్కువ మంది దివ్యాంగులే ఉన్నారని అన్నారు. వికలత్వంపై ఆలోచించకుండా తమ లక్ష్య సాధన కోసం వారు అహర్నిశలు శ్రమించారన్నారు. ఇప్పటికే అనేకమంది సమాజ సేవలో దివ్యాంగులు ఉన్నారని, అలాగే మీరు కూడా ఆ స్థానానికి చేరడానికి ప్రయత్నించాలన్నారు. డీఆర్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను చేపడుతుందని, వాటిని వినియోగించుకుని ప్రయోజనాలు పొందాలన్నారు. సమావేశంలో పలువురు దివ్యాంగుల సంఘాల నాయకులు తమ సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమానికి ముందు అంధ విద్యార్థులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. అంధ విద్యార్థుల చేత కేక్ కోయించి అధికారులు వారికి తినిపించారు. కార్యక్రమంలో మహిళా, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ జిల్లా అధికారి శంకరాచారి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ నటరాజ్, అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రాములు, దివ్యాంగుల సంక్షేమ సంఘాల నాయకులు రాజవర్ధన్, మాధవ్, సతీశ్‌కుమార్ రెడ్డి, ఎల్లప్ప, ఇలియాజ్, యాదేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



గీతాలను ఆలపిస్తున్న అంధ విద్యార్థులు

అదనంగా 75 లక్షల మొక్కలు నాటాలి : కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : తెలంగాణకు హరితహారంలో ఈ ఏడాది అదనంగా 75 లక్షల మొక్కలను నాటాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సూచించారు. గురువారం సాయంత్రం ఆయన కలెక్టరేట్ నుంచి జిల్లా అటవీశాఖ అధికారులు, 26 మండలాల ఎంపీడీవోలతో దూరదృశ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వార్షిక ప్రణాళిక, నర్సరీల పెంపకం, గతేడాది నిర్దేశించిన లక్ష్యం, సాధించిన పురోగతిపై మండలాలవారీగా వివరాలు సేకరించారు. ఈ ఏడాది పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో రైతు పొలాల వద్ద నాటే మొక్కల విషయంలో రైతుల అభీష్టం మేరకు వారికి అనుకూలమైన మొక్కలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి సీహెచ్. గంగారెడ్డి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

మంచు కురిసే వేళలో... చుక్‌చుక్

- 6 గంటలు ఆలస్యంగా హజ్రత్ నిజాముద్దీన్ - తిరుపతి
- 7 గంటలకు పైగా కొంగు ఎక్స్‌ప్రెస్



మహబూబ్‌నగర్‌కు రెండు గంటలు ఆలస్యంగా వచ్చిన గుంతకల్-కాచిగూడ ప్యాసింజరు

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : ఉత్తర భారతదేశంలో మంచు కురుస్తున్న కారణంగా దిల్లీ నుంచి బయలుదేరాల్సిన పలు సూపర్‌ఫాస్టు, ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ గంటల తరబడి ఆలస్యంగా బయలుదేరుతున్నాయి. దీంతో మహబూబ్‌నగర్‌కు వచ్చేసరికి ఏకంగా 5 నుంచి 7 గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి. రైల్వేస్టేషనులో సిబ్బంది రైళ్ల ఆలస్యం గురించి ప్రయాణికులకు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నా.. కొంతమందికి అర్థంకాక ఇబ్బంది పడ్డారు. గురువారం మహబూబ్‌నగర్ మీదుగా నడవాల్సిన 12708 హజ్రత్ నిజాముద్దీన్- తిరుపతి సూపర్‌ఫాస్టు రైలు ఏకంగా ఆరు గంటలు ఆలస్యంగా వచ్చింది. ఉదయం 11.32 గంటలకు రావాల్సి ఉండగా సాయంత్రం 05.50 గంటలకు వచ్చింది. మరో వారాంతపు రైలు 12648 హజ్రత్ నిజాముద్దీన్- కోయంబత్తూరు కొంగు ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2గంటలకు మహబూబ్‌నగర్ నుంచి బయలుదేరాల్సి ఉండగా దాదాపు 7 గంటలు ఆలస్యంగా రాత్రి 9 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి బయలుదేరింది. దీంతోపాటు పలు ప్యాసింజర్ రైళ్లు గంటల తరబడి ఆలస్యంగా నడిచాయి. గుంతకల్-కాచిగూడ 12.05 గంటలకుగాను దాదాపు రెండు గంటలు ఆలస్యంగా 01.50 గంటలకు వచ్చి వెళ్లింది. కాచిగూడ- గుంతకల్ ప్యాసింజరు 12.20 గంటలకుగాను సుమారు గంట ఆలస్యంగా 01.15 గంటలకు బయలుదేరింది. మధ్యాహ్నం 02.10 గంటల మహబూబ్‌నగర్- కాచిగూడ ప్యాసింజరు గంటకుపైగా ఆలస్యంగా 03.30 గంటలకు వెళ్లింది. సాయంత్రం 04.10 గంటలకు వెళ్లాల్సిన మహబూబ్‌నగర్- కాచిగూడ ప్యాసింజరు గంట ఆలస్యంగా 05.05 గంటలకు బయలుదేరింది. పలు ఎక్స్‌ప్రెస్‌తో పాటు ప్యాసింజర్ రైళ్లు కూడా గురువారం ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



పువ్వల్లే ఆకుల్..ఆకుల్

పసుపు రంగులో కనువిందు చేస్తున్న ఈ చెట్టును చూస్తుంటే.. వసంతం అప్పుడే వచ్చిందా అనే సందేహం రాకమానదు. కానీ, చిత్రంలో పసుపు వర్ణంలో విరబూసినవి పూలు అనుకుంటే మీరు పొరబడినట్లే. గ్రీష్మ రుతువు కావడం, ఆకులు రాలే సమయం ఆసన్నమవడంతో పండిన ఆకులన్నీ పసుపు రంగులోకి మారాయి. దూరం నుంచి చూసిన వారికి మాత్రం వృక్షం పూలతో నిండిపోయిన అనుభూతిని తెస్తుంది. హన్వాడ మండలం గొండ్యాల నుంచి వెళ్లే దారిలో 'ఈనాడు' కెమెరాకు చిక్కిన దృశ్యమిది.

- ఈనాడు, మహబూబ్‌నగర్

15 వరకే ప్రజా పంపిణీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ప్రజా పంపిణీలో భాగంగా ఆహారభద్రత కార్డుదారులకు అందించే బియ్యం, నిత్యావసర సరకులు ఈ నెల 15 వరకే చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ.ఆనంద్ జిల్లా అధికారులకు గురువారం మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. గత 6 నెలలుగా ప్రతి నెలా ప్రజా పంపిణీ పూర్తిస్థాయిలో జరగకపోవడం, నిరుపేదలు చాలా వరకు సరకులు పొందకపోవడం జరగడంతోపాటు సాంకేతిక సమస్యలు తలెత్తేవి. ఈ నేపథ్యంలో ఈ-పాస్ విధానం ద్వారా నిత్యావసరాలు అందించే సమయంలో క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రాష్ట్ర అధికారులు జిల్లా అధికారులను ఆదేశించారు. దీంతో సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రతి నెలా జిల్లాలో సరాసరి 60 వేల నుంచి 70 వేల మందికి పైనే నిత్యావసర సరకులు పొందడం లేదు. ఈ నేపథ్యంలో అందరికీ బియ్యం, నిత్యావసరాలు అందేలా చూడాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రతి నెలా గడువు పొడిగిస్తుండడంతో కొందరు డీలర్లు వేలిముద్రలు పడని వారి కోసం ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారని రాష్ట్ర కమిషనర్ గుర్తించి ఈ నెల 15వ తేదీ వరకు మాత్రమే ప్రజా పంపిణీ బియ్యం కార్డుదారులకు అందించాలని సూచించినట్లు తెలుస్తోంది. అర్హులైన కార్డుదారులంతా ఈ విషయాన్ని గమనించి 15వ తేదీలోపు బియ్యం పొందాలని జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి శారదా ప్రియదర్శిని కోరారు.

ఆంగ్లమాధ్యమం సత్ఫలితాలకు కృషి

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోనే తొలిసారిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన ఆంగ్లమాధ్యమం సత్ఫలితాలు ఇచ్చేలా జిల్లా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సూచించారు. గురువారం సాయంత్రం ఆయన జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా స్త్రీ, శిశు మహిళ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారులు, శిక్షశ్రీ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్తగా ఆంగ్లమాధ్యమం ప్రారంభించిన కేంద్రాల సమగ్ర వివరాలు సేకరించారు. శిక్షశ్రీ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ డైరెక్టర్ శ్రీకళ, విశ్వనాథ్ మాట్లాడుతూ ఆంగ్లమాధ్యమ కేంద్రాలను ఆధునీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలని కోరారు. (ఆంగ్లమాధ్యమ కేంద్రాల కార్యకర్తలు అయిదు గురితోపాటు మరో 24 మందికి కేంద్రాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, అలంకరణ, చిన్నారులకు విద్యాబోధనపై 10 రోజుల శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణ అనంతరం జిల్లా కేంద్రంలోని 29 కేంద్రాల్లో ఆంగ్ల మాధ్యమ విద్యాబోధన చాలా సులభతరంగా కొనసాగించవచ్చని, ఇందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు మహిళాభివృద్ధి, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి శంకరాచారి, ఐసీడీఎస్ కార్యాలయ ఏవో సుజాత, సీడీపీవో రేణుక పాల్గొన్నారు.



కేంద్రాలను ఆధునికంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన అంశాలను వివరిస్తున్న శిక్షశ్రీ డైరెక్టర్ శ్రీకళ

అభివృద్ధే మా అభిమతం

నారాయణపేట, న్యూస్‌టుడే : అభివృద్ధే తమ అభిమతమని నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాము రాజకీయాల్లోకి వచ్చింది సంపాదించిందేం లేదని, ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతోనే ముందుకు సాగుతున్నామన్నారు. నారాయణపేట ఎస్ఎల్‌డీసీ కళాశాల ప్రభుత్వ పరం చేస్తూ జీవో నంబర్ 1 జారీ కావడంపై గురువారం రాత్రి ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దరు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి కళాశాల కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి జీవో ప్రతిని అందజేశారు. సమావేశంలో ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ పరం కాని ఎస్ఎల్‌డీసీ తన హయాంలో కావడం ఆనందంగా ఉందన్నారు. సుమారు రూ.50 కోట్ల ఆస్తులను ప్రభుత్వ పరం చేసిన చిట్టెం కుటుంబీకులు, కళాశాల యాజమాన్యానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

● మా నాన్న కల నెరవేరింది... తమ తండ్రి దివంగత చిట్టెం నర్సిరెడ్డికి రెండు ఆశయాలు ఉన్నాయని, అందులో మొదటిది బీమా ప్రాజెక్టు, రెండోది ఎస్ఎల్‌డీసీ ప్రభుత్వపరం కావడమేనని, ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి కృషితో నేడు తన తండ్రి రెండో కల నెరవేరిందని మక్తల్ ఎమ్మెల్యే, కళాశాల కరస్పాండెంట్ చిట్టెం రామోహన్‌రెడ్డి అన్నారు. పుర ఛైర్‌పర్సన్ గందెఅనసూయ, కౌన్సిలర్ మారుతి, ప్రిన్సిపల్ డా.కె.సత్యభాస్కర్‌రెడ్డి, కళాశాల అధ్యక్షుడు డా.పి.నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



ఎస్ఎల్‌డీసీ జీవోను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి అందజేస్తున్న ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి

అంగన్‌వాడీలకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలి : సీఐటీయూ

పాలమూరు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలకు, ఆయాలకు పనికి తగ్గ వేతనాలను అందించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం జిల్లా సంక్షేమాధికారి శంకరాచారికి ఈ నెల 17న చేపట్టనున్న ఒకరోజు సమ్మెపై వినతి పత్రాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత లేకుండా జీవో 14ను తెచ్చిందని ఆరోపించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను దెబ్బతీయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు మద్దతు ఇస్తోందన్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 17న సమ్మె చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, శశికళ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

అంచనాలు తలకిందులు

- ఈ ఏడాది ధాన్యం సేకరణ లక్ష్యం 58,472 మె.ట.
- సేకరించింది 4,410 మెట్రిక్ టన్నులే
- కొనుగోలు కేంద్రాల మూసివేత

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ అర్బన్

ఆశల పల్లకీలో సాగు చేసిన అన్నదాతకు నిరాశే ఎదురవగా.. ఖరీఫ్ దిగుబడిపై అధికారుల అంచనాలూ తలకిందులయ్యాయి. ధాన్యం సేకరణ లక్ష్యం 7.54 శాతం మాత్రమే పూర్తయింది. ఈ ఏడాది ఖరీఫ్ సమయంలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోయినప్పటికీ వరిసాగు విస్తీర్ణం తగ్గలేదు. చెరువులు, జలాశయాలు, బోర్ల కింద భారీగానే రైతులు వరి సాగు చేశారు. దీంతో మంచి దిగుబడులు వస్తాయని భావించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. పాలమూరులో పంట కీలక దశలో ఉన్న సమయంలో వర్షాలు కురవడం, గతంలో ఎన్నడూ లేని విధంగా దోమపోటు, ఇతర తెగుళ్ల సోకి రైతులను కోలుకోలేని దెబ్బతీయడంతో అంచనాలు తప్పాయి.

● ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ 2017-18కు గాను జిల్లాలో మొత్తం 97,452 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇందులో స్థానిక వినియోగంతోపాటు, వ్యాపారులు, ఇతర క్రయవిక్రయాల ద్వారా 38,980 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని భావించిన అధికారులు మిగతా 58,472 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయించారు. అధికారుల అంచనాల మేరకు ధాన్యం సేకరణ లక్ష్యంగా ఏర్పాట్లు చేయగా.. ఇప్పటి వరకు కేవలం 7.54 శాతం కూడా పూర్తి కాలేదు. గతంలో కంటే తక్కువ దిగుబడి రావడంతో అధికారులు ఆందోళన చెందుతున్నారు. అనుకున్న స్థాయిలో ధాన్యం రాకపోవడంతో ప్రజా పంపిణీకి అవసరమైన బియ్యాన్ని ఇతర జిల్లాల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మూసివేశారు : ఈ ఏడాది ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో 21, ఐకేపీ మహిళా సంఘాలు 23, మెప్మా 2 కేంద్రాలు మొత్తం 46 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినా.. కేవలం 18 కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారు. ఆ కేంద్రాలన్నీ కలిపి మొత్తం 4410.850 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించాయి. అనుకున్నమేర ధాన్యం రాకపోవడంతో కేంద్రాలను ఒక్కొక్కటిగా మూసివేశారు.

మొత్తం కేంద్రాలు :	18
ఐకేపీ మహిళా సంఘాలు :	7
పీఏసీఎస్‌లు :	8
మెప్మా ఆధ్వర్యలో.. :	2
డీసీఎంఎస్ :	1

మిల్లులకు తరలింపు : సేకరించిన ధాన్యంలో రైసుమిల్లర్లకు 4226.460 మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించారు. ఇంకా 184.390 మెట్రిక్ టన్నుల ధాన్యం వారికి కేటాయించాల్సి ఉంది. కేటాయించిన ధాన్యంలో మిల్లర్లు 1051.080 మెట్రిక్‌టన్నుల బియ్యం తిరిగి ఎఫ్‌సీఐకి అందించారు. అంటే కేటాయించిన ధాన్యంలో మిల్లర్లు బియ్యం రూపకంగా 37.12శాతం అందించారు.



మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్లో ధాన్యం సేకరణ (పాత చిత్రం)

గతేడాది ఇలా : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గతేడాది 40వేల మెట్రిక్ టన్నులకు పైనే సేకరించగా.. అందులో కేవలం మహబూబ్‌నగర్ జిల్లాలో అధికారుల లెక్కల ప్రకారం ఖరీఫ్ 2016-17కు గాను మొత్తం 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 4851 మంది రైతుల నుంచి 18815.926 మెట్రిక్ టన్నులు సేకరించారు.



ధాన్యం రాలేదు : ఈ ఏడాది లక్ష్యానికి అనుగుణంగా అన్ని రకాల చర్యలు చేపట్టాం. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూశాం. కానీ అనుకున్న స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాలేదు. ఇంత తక్కువ స్థాయిలో ఎప్పుడూ రాలేదు.

– భిక్షపతి, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమిరెడ్డి కోరారు. బుధవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ బీఈడీ కళాశాలలో కదిలే భూగోళం పరికరంపై ఉపాధ్యాయులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల తనిఖీ సమయంలో గమనిస్తే కొందరు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు కనిపించడం లేదని అన్నారు. చెప్పిన అంశాలు సరిగ్గా రాయకపోవడం, కూడికలు, తీసివేతలు కూడా చేయలేకపోతున్నారని చెప్పారు. దీనిపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలన్నారు. సామాన్య, సాంఘికశాస్త్ర పాఠ్యాంశాల్లోని అంశాలను పొందుపరుస్తూ కదిలే భూగోళం రూపొందించారని అన్నారు. విద్యార్థులకు ప్రయోగాత్మకంగా బోధించడం ద్వారా ఎక్కువ విషయాలు గుర్తించుకునేందుకు వీలు ఉంటుందని అన్నారు. అనంతరం కదిలే భూగోళం పరికరం పనితీరుపై సంస్థ ప్రతినిధులు ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో ఏఎంవో హేమచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



కదిలే భూగోళం పరికరం ఉపాధ్యాయులకు అందజేస్తున్న డీఈవో సోమిరెడ్డి

కంది రైతులను ఇబ్బంది పెడితే సహించం

జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్

దేవరకద్ర, న్యూస్‌టుడే : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కంది రైతులు ఇబ్బందులు పడితే సహించేది లేదని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అధికారులకు సూచించారు. గురువారం దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌లో హాకా సంస్థ ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గన్నీ సంచుల కొరత తీవ్రంగా ఉందని, కొనుగోలు చేసిన తర్వాత ఖాతాలో డబ్బులు జమ చేయడంలో జాప్యంపై రైతులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గన్నీ సంచుల కొరత లేకుండా చూడాలని, రైతులు విక్రయించిన వెంటనే వాటి వివరాలను అంతర్జాలంతో అనుసంధానం కోసం అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని హాకా ఎండీ సురేందర్‌రెడ్డికి కలెక్టర్ సూచించారు. కందులను కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని, హమాలీలకు చెల్లించాల్సిన కూలీలను వెంటనే వేయాలని సూచించారు. ఓ రైతు కందుల కుప్ప వద్ద తేమను స్వయంగా పరిశీలించి, కాంటా చేయించి రశీదులు అందజేసే వరకు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట హాకా జిల్లా మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి భాస్కర్, తహశీల్దార్ చెన్నకిష్టన్న, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు శ్రీనివాసులు, వీరప్పయ్య ఆలయ ఛైర్మన్ కొండా భాస్కర్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.



దేవరకద్ర మార్కెట్ యార్డులో కందుల కొనుగోలును పరిశీలిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్

ఆలయ అధికారి నియామకం

జంగంరెడ్డిపల్లి (గండీడ్) : మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ అధికారిగా ప్రసాద్ గురువారం ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. పూజారి వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పెంటయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







కలెక్టరేట్ ప్రధాన భవనం ఎదుట పేరుకున్న చెత్త.. ఉప కలెక్టర్ కార్యాలయం ఎదురుగా పరిస్థితి ఇదీ.. కలెక్టర్ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఫౌంటెయిన్‌లో పేరుకుపోయిన ఎండిన ఆకులు

స్వచ్ఛ నిర్లక్ష్యం

చిత్ర కదంబం



అంబేడ్కర్ భవనం ఎదుట కుప్పలుగా వ్యర్థాలు

'స్వచ్ఛ సర్వేక్షణ్' ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమైంది. కేంద్ర బృందం ఎప్పుడైనా పురపాలక పరిధిలోని పరిసరాల పరిశుభ్రతను పరిశీలించనుంది. కానీ జిల్లా పరిపాలనకే తలమానికమైన కలెక్టరేట్ ప్రాంగణంలోనే స్వచ్ఛత మచ్చుకు కూడా కనిపించడం లేదు. ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. ప్రధాన భవనం ఎదురుగానే వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. అంబేడ్కర్ భవన్ ఎదురుగా, ప్రత్యేక కలెక్టర్ కార్యాలయాల ఎదురుగా చెత్త కుప్పలు పేరుకుపోయాయి. ప్రాంగణం చెత్తాచెదారంతో నిండి ఉంది. కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. ఆహ్లాదాన్ని పంచే ఫౌంటెయిన్ చుట్టూ రాలిన చెట్ల ఆకులు పేరుకుని ఉన్నాయి. కలెక్టరేట్ ప్రాంగణమే ఇలా ఉంటే, ఇక పట్టణంలోని పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని సందర్శకులు ముక్కున వేలేసుకుంటున్నారు.

\- ఈనాడు, మహబూబ్‌నగర్



కాలువలో పేరుకున్న వ్యర్థాలు



ఇరుముడి పూజలో పాల్గొన్న అయ్యప్ప దీక్షాధారులు

సింహగిరిలో మార్మోగిన అయ్యప్ప శరణుఘోష

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : సింహగిరి ప్రాంతమంతా గురువారం మణికంఠుడి నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప, శబరీష భక్త కమిటీ ఆధ్వర్యంలో సింహగిరిలోని శివాలయ ప్రాంగణంలో ఇరుముడిపూజ కన్నులపండువగా జరిగింది. గురుస్వామి జనార్ధన్‌స్వామి నేతృత్వంలో అనేకమంది ఇరుముడి ధారణ చేశారు. పలువురు గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ (గండీడ్) : మహమ్మదాబాద్ కాంతిమాల శిఖరంపై మండల దీక్ష నిర్వహించి శబరిమాల యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడులను కట్టుకొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి కార్యాచరణ

మెట్టుగడ్డ : నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా నాయీమిత్రమండలి ఆధ్వర్యంలో రూపొందించిన 2018 కాలమానిని ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. నాయీమిత్రమండలి జిల్లా బాధ్యులు అశోక్‌కుమార్, అయ్యన్న, ఎం.జయరాములు, ఎల్.గంగాధర్, ప్రభు, కృష్ణయ్య, పుల్లయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆయుర్వేద చుక్కల మందుకు విశేష ఆదరణ



చిన్నారులకు చుక్కల మందు వేస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : వికాస తరంగిణి ఆధ్యాత్మిక, సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు స్వర్ణామృత ప్రాశన పేరిట ఆయుర్వేద చుక్కలమందు పంపిణీకి విశేష స్పందన లభించింది. గురువారం సింహగిరి కొత్తగంజిలోని శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హైదరాబాద్ సమీపంలోని శ్రీచిన్నజీయరు స్వామి ఆశ్రమం నుంచి తీసుకవచ్చే ఆయుర్వేద చుక్కల మందును ప్రతి నెలా పుష్యమి నక్షత్రం రోజున చిన్నారులకు పంపిణీ చేస్తామని చెప్పారు. ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కౌకుంట్ల చంద్రమౌళిగుప్తా, వికాస తరంగిణి ప్రతినిధి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ భవన నిర్మాణానికి రూ.15 లక్షలు : ఎమ్మెల్యే



ఆర్యవైశ్య మహిళామండలి ప్రతినిధులతో శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్‌లో క్రిస్టియన్ సామూహిక భవన నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయించినట్లు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ వెల్లడించారు. ది క్రిస్టియన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 నూతన ఏడాది కాలమానిని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవుల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. క్రిస్టియన్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండీ.విజయ్ కుమార్, ప్రధానకార్యదర్శి సాలోమెన్ రాజు, ప్రవీణ్‌కుమార్, అరుణ్ జాన్సన్, టైటస్‌పాల్, స్టిఫెన్, పాల్ సుధాకర్, మోజాస్, అనిల్‌కుమార్, నిస్సీ దెబోరా, జాయ్‌మెర్సి, మనోరంజని పాల్గొన్నారు.

స్ఫూర్తిగా నిలుస్తున్న ఆర్యవైశ్యుల సేవలు

మహబూబ్‌నగర్ సాంస్కృతికం : సమాజానికి ఉపయోగపడేలా ఆర్యవైశ్యులు చేపడుతున్న సామాజిక సేవలు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పాలమూరులో ఆర్యవైశ్య మహిళా మండలి సామూహిక భవన నిర్మాణం కోసం రూ.10లక్షలు మంజూరి కావటం పట్ల ఆర్యవైశ్య మహిళామండలి అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో పలువురు గురువారం ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ సి.రాజేశ్వర్, ఆవోపా రాష్ట్ర కమిటీ ప్రతినిధి రాజయ్య, మధుసూదన్, దామరగిద్ద శ్రీనివాసులు, కలకొండ సూర్యనారాయణ, మిర్యాల వేణు, సంబు లక్ష్మణ్, మహిళామండలి అధ్యక్షప్రధానకార్యదర్శులు బాలమణి, భార్గవి, పద్మజ, సంధ్య, చెరుకుపల్లి మంజుల, కె.జ్యోతి, జి.అనురాధ, కమలమ్మ పాల్గొన్నారు.

పద్మశాలీయుల అభివృద్ధికి కృషి

మెట్టుగడ్డ : పద్మశాలీయుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. పద్మశాలి సామూహిక భవన నిర్మాణానికి రూ.10లక్షల ఆర్థిక సహాయం, భవన నిర్మాణానికి స్థలం కేటాయించటం పట్ల పద్మశాలి సంఘంనాయకులు గురువారం ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. అనంతరం పద్మశాలి సంఘం కాలమానిని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. తహశీల్దార్ ప్రభాకర్‌రావు, పద్మశాలి సంఘం అధ్యక్షకార్యదర్శులు అనంతరాములు, రాంమోహన్, ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలరాజు, సత్యనారాయణ, డా.బాల్‌రాజు, అంజనమ్మ, రామస్వామి, పి.శ్రీకాంత్, పులిరాజు, సూర్యప్రతాప్, సత్యనారాయణ, పి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీని గురువారం మహబూబ్‌నగర్ పురపాలక ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఖమర్‌అలి నియమితులయ్యారు. ఖమర్‌అలీ ప్రస్తుతం రాష్ట్ర కమిటీకి అధ్యక్షులుగానూ కొనసాగుతున్నారు. అలాగే కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకటేశ్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర నర్సింహులు, టి.చెన్నయ్య, చరణ్, విశ్వనాథంను అలాగే కోశాధికారిగా సాయిలును నియమించారు. యూనియన్ న్యాయ సలహాదారులుగా న్యాయవాది, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త ఎన్పీ వెంకటేశ్, సీఐటీయూ నాయకులు చంద్రకాంత్‌లను నియమించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఖమర్‌అలి మాట్లాడుతూ ప్రభుత్వం పురపాలికల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త కమిటీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఉదయం హాజరు.. మధ్యాహ్నం గైర్హాజరు

తూతూమంత్రంగా ఎస్‌ఎంసీ సమావేశం



మధ్యాహ్నం సమయంలో ఎవరూ రాకపోవడంతో సగం కుర్చీలు ఖాళీగా ఇలా..

గండీడ్, న్యూస్‌టుడే : గండీడ్‌లో గురువారం నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశం తూతూమంత్రంగా కొనసాగింది. గురువారం గండీడ్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభమైన సమావేశం ఆయా పాఠశాలలకు చెందిన వారు హాజరైనా మధ్యాహ్నం సమయంలో మాత్రం సగానికి పైగా గైర్హాజర్ కావడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. సమావేశంలో ఉన్నవారు ఫోన్ చేయడంతో తరవాత కొందరు వచ్చారు. ఈ విషయంపై ఎంఈవో మధ్యాహ్నం హాజరుకాని ఉపాధ్యాయులకు శ్రీముఖాలు అందజేయనున్నట్లు తెలిపారు.

జిల్లా కేంద్రంలో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం చర్యలు



ఎస్పీకి ట్రాఫిక్ పరిస్థితులు వివరిస్తున్న సీఐ అమర్‌నాథ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలో రద్దీని గమనించేందుకు జిల్లా ఎస్పీ డా.బి.అనురాధ గురువారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. పాఠశాలలు, కళాశాలలు వదిలిన తరవాత ట్రాఫిక్‌ను అంచనా వేసేందుకు సాయంత్రం 4.30 గంటల నుంచి అయిదు గంటల వరకు పరిస్థితులను గమనించారు. అధికంగా ప్రయాణికులకు ఎక్కించుకొని వెళ్తున్న ఆటోల డ్రైవర్లకు భారీగా జరిమానాలు విధించారు. ఈ సందర్భాంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఒకటే ప్రధాన రహదారి ఉండటంతో తరుచూ ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని అన్నారు. దీనిని అధిగమించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారులపై వాహనాలు ఆపడాన్ని నిరోధిస్తామని, ఫుట్‌పాత్‌లపై ఎవరైనా వ్యాపారాలు చేస్తే తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యాపారులు సైతం ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేయవద్దని కోరారు. సూచికలను బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓ ఆటో డ్రైవర్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతుండటంతో ఆయనకు రూ.2,500 జరిమానా విధించడంతో పాటు వేరే వాహనంలో ప్రయాణికులను పంపించారు. అనంతరం పట్టణ పరిస్థితుల గురించి డీఎస్పీ భాస్కర్, ట్రాఫిక్ సీఐ అమర్‌నాథ్‌రెడ్డిలు ఎస్పీకి వివరించారు.

మహబూబ్‌నగర్ టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446204; జడ్పీ కార్యాలయం: 242858; వాటర్ సప్లై: 9849906807; ప్రభుత్వాసుపత్రి నెం: 241111; రైల్వే ఎంక్వైయిరీ నెం: 223777;
విద్యుత్ ఎంక్వయిరీ నెం: 241666, 243555, 243666; అంబులెన్స్ నెం: 108, 242354; మ.నగర్ ఎమ్మార్వో ఆఫీస్ నెం: 9849904197; ఆర్టీసీ ఎంక్వయిరీ నెం: 243888; మున్సిపల్ కార్యాలయం: 242346;
పోలీస్ స్టేషన్ 1 టౌన్: 276333; 2 టౌన్: 223333; రూరల్: 271033; పోలీస్ కంట్రోల్ రూం: 100, మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091కలెక్టర్ కార్యాలయం: 245377; అగ్రికల్చరల్ ఆఫీస్ నెం: 242203; ఫైర్ స్టేషన్ : 101;

మహబూబ్‌నగర్

విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందించండి



సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

వీరన్నపేట, న్యూస్‌టుడే : విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ కోరారు. బుధవారం పట్టణంలోని మాడ్రన్ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలకు అవసరమైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం కలెక్టరేట్ మార్పు చేస్తే పాఠశాల ప్రహరీని పొడిగించేందుకు అనుమతి ఇవ్వాలని సభ్యులు కోరారు. విద్యార్థులు ఆడుకునేందుకు స్థలం లేదని, కలెక్టరేట్‌లోని కొంత స్థలం పాఠశాలకు ఇవ్వాలని అన్నారు. డిజిటల్ తరగతుల కోసం డబ్బులు చెల్లించినప్పటికి ఇప్పటి వరకు బిగించలేదని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కమిటీ సభ్యులతో సమావేశం అయ్యారు. పిల్లలకు మంచి విద్యను అందిస్తుండటంతో ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారని అన్నారు. ఈ పాఠశాలలో అడ్మిషన్లు ఇప్పించాలని తమ వద్దకు తల్లితండ్రులు వస్తున్నారని చెప్పారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో కమిటీ సభ్యులు వినాయకరావు, శ్రీనివాసచారి, మనోహర్‌రెడ్డి, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : జిల్లాలోని ఎరుకల వర్గీయులు తమ పిల్లలను తప్పకుండా చదివించాలని జడ్పీ సీఈవో కొమురయ్య ఆకాంక్షించారు. జిల్లా ఎరుకల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన టేబుల్ క్యాలెండరును గురువారం తన ఛాంబరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెనుకబడిన కులాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఉన్నత చదువులు చదివితే మంచి ప్రయోజకులుగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ఎరుకల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. వెంకట్రాములు, వి. పర్వతాలు, కోశాధికారి భీమయ్య, తెలంగాణ ఎరుకల ప్రదేశ్ జిల్లా అధ్యక్షుడు లాల్‌కోట శ్రీనివాసులు, కె. రమణయ్య, ఆర్. రాములు, వెంకటస్వామి, హన్మంతు, వెంకటేశ్, జిల్లా ప్రచారకార్యదర్శి ఎస్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి

వీరన్నపేట, న్యూస్‌టుడే : పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరు కృషి చేయాలని డీఈవో సోమిరెడ్డి సూచించారు. తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కొత్త సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం విడుదల చేసిన ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు గోవిందనాయక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘుచౌహాన్, సూర్యనాయక్, నాయకులు దశరథ్‌నాయక్, లావణ్య, రాజునాయక్, మోహన్, బలునాయక్, హీరాలాల్, శ్రీనివాస్, గాంగ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలిక సిబ్బందితో ఇన్‌ఛార్జి కమిషనర్ సమీక్ష

పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే : పురపాలిక ఇన్‌ఛార్జి కమిషనర్ పి. రాంచందర్ గురువారం విధులకు హాజరయ్యారు. తమ సమస్యలతో వచ్చిన పట్టణ ప్రజలను ఛాంబర్‌లోకి పిలిపించి మాట్లాడారు. సమస్య ఏ విభాగానికి సంబంధించినదో తెలుసుకొని ఆయా విభాగాల అధికారులను, కిందిస్థాయి సిబ్బందిని తన ఛాంబర్‌కు పిలిపించి సమస్య తాలూకు వినతిపత్రాలను అందజేశారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ, పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్ విభాగాల అధికారులను పరిచయం చేసుకొని ఆయా విభాగాల పనితీరును సమీక్షించారు. పట్టణంలో ఏఏ పనులు జరుగుతున్నాయో వాటి వివరాలు, ప్రగతిని తెలుసుకున్నారు.



ఇన్‌ఛార్జి కమిషనర్ రాంచందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు

అభివృద్ధి పనుల్లో భేదం చూపకండి

పాలమూరు పురపాలకం : పురపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ పి. రాంచందర్‌ను కాంగ్రెస్ కౌన్సిలర్లు గురువారం మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిల్‌లో కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు లక్ష్మణ్‌యాదవ్, గంజి ఆంజనేయులు ఇన్‌ఛార్జి కమిషనర్‌ను కలిశారు. పట్టణంలో అభివృద్ధి పనుల్లో పార్టీలు, ప్రాంతీయ భేదాలు లేకుండా చూడాలని, అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ఎప్పుడూ సహకరిస్తుందని చెప్పారు.

చలో శంషాబాద్‌ను విజయవంతం చేయండి

మహబూబ్‌నగర్ (వ్యవసాయం), న్యూస్‌టుడే : శంషాబాద్‌లో శుక్రవారం నిర్వహించే మత్స్యకారుల గర్జనను విజయవంతం చేయాలని జిల్లా తెలంగాణ మత్స్యకారుల, మత్స్యకార్మికుల జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి తెలుగు సత్తయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో జిల్లాలోని మత్స్య కార్మికులంతా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.

శ్మశానవాటికకు ప్రభుత్వ భూమిని కేటాయించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే : బాలానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్మశానవాటికకు స్థలం లేకపోవడంతో మృతదేహాలను ఖననం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, గ్రామస్థులు కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు గురువారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో శ్మశానవాటిక ఉన్నా.. అది పట్టా భూమిలో ఉండడంతో పట్టాదారులు ఆ భూమిని విక్రయించుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానికులకు శ్మశానవాటిక సమస్యగా మారిందని వెంటనే ప్రభుత్వ భూమిని కేటాయించి ఇబ్బందులు తొలగించాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. కార్యక్రమంలో బాలరాజు, జంగయ్య, రమేష్, అనంతయ్య, శివ, శంకర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మదీక్షను విజయవంతం చేయాలి

గండీడ్, న్యూస్‌టుడే : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పింఛన్ పథకం ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, మండల విద్యాధికారి వెంకటయ్య, పీఆర్‌టీయూ మండల కార్యదర్శి నరేందర్ రెడ్డి, కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సీపీఎస్ ఆయుత ధర్మదీక్ష గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మదీక్ష ద్వారా పాత పింఛన్ విధానం సాధించడానికి ఈ నెల 7 గజ్వేల్‌లో నిర్వహించే కార్యక్రమానికి మండలంలోని సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య, అక్రమ్, సూర్య, శంకరయ్యగౌడ్, నర్సిములుగౌడ్, మధులతశాలిని, కృష్ణవేణిపవర్, శ్రీనివాస్‌రెడ్డి, కల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సమస్యలపై టీ-మాస్ సర్వే



జిల్లా కేంద్రంలో బండమీదిపల్లిలో సర్వే చేస్తున్న టీ-మాస్ సభ్యులు

బండమీదిపల్లి (క్లాక్‌టవర్), న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో పట్టణ సమస్యలపై టీ-మాస్ నాయకులు సర్వే చేశారు. గురువారం ఉదయం ఆ కాలనీలోని పలు వీధుల్లో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. పలు సమస్యలపై ప్రజల నుంచి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ-మాస్ జిల్లా కన్వీనర్ చంద్రకాంత్ మాట్లాడుతూ బండమీదిపల్లిలోని బుడగ జంగాల కాలనీలో అనేక సమస్యలు నెలకొన్నాయని వివరించారు. ఈ కాలనీలో మంచినీరు తీవ్ర సమస్యగా ఉందన్నారు. అంతేకాకుండా మురుగు కాలువలు లేవని, నడవడానికి సక్రమంగా రహదారులు కూడా లేవన్నారు. కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీ-మాస్ జిల్లా నాయకులు విష్ణు, తిరుమలయ్య, అరుణ, నవాబ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

ధర్మాపూర్ (మహబూబ్‌నగర్ గ్రామీణం) : మహబూబ్‌నగర్ మండలం ధర్మాపూర్ సాయిబాబా ఆలయంలో గురువారం సాయిబాబా నూతన సంవత్సర కాలమానిని ఆలయ ధర్మకర్త గోపాల్‌రెడ్డి భక్తులతో కలిసి ఆవిష్కరించారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో పంచామృత అభిషేకం గావించారు. మధ్యాహ్నం మహామంగళ హారతి అనంతరం ఆలయ పరిసరాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మాపూర్ సర్పంచి వసంత, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు సీనియర్ సిటిజన్ ఫోరం సమావేశం

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : సీనియర్ సిటిజన్ ఫోరం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఫోరం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్. జగపతిరావు, నస్కంటి నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలోని రామకృష్ణ సేవాసమితి కార్యాలయంలో సాయంత్రం 4.30 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. ఇందులో పలు అంశాలను చర్చించి తీర్మానించనున్నట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులంతా పాల్గొనాలని కోరారు.

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

గండీడ్, న్యూస్‌టుడే : క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని గండీడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహులుగౌడ్, పీడీ ఆయూబ్ ఖాన్, వసతిగృహ అధికారి శ్రీధర్‌లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాలలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతిగృహ విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ పోటీల్లో గండీడ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. గురువారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన వారిని అభినందించారు.



క్రీడల్లో ప్రతిభ కనబర్చిన గండీడ్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

జడ్చర్ల

నేడు శివాజీ విగ్రహావిష్కరణకు మంత్రి రాక

బాదేపల్లి, న్యూస్‌టుడే : బాదేపల్లి నగర పంచాయతీలోని హనుమాన్ దేవాలయం కూడలిలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఉదయం మంత్రి లక్ష్మారెడ్డి అతిథిగా హాజరువుతున్న తెరాస మండల అధ్యక్షుడు కోడ్గల్ యాదయ్య తెలిపారు. శివాజీ అభిమానులు, కాలనీవాసులు, పార్టీ నేతలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

శ్మశానవాటికకు ప్రభుత్వ భూమిని కేటాయించాలి

కలెక్టరేట్ : బాలానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్మశానవాటికకు స్థలం లేకపోవడంతో మృతదేహాలను ఖననం చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, గ్రామస్థులు కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు గురువారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బాలరాజు, జంగయ్య, రమేష్, అనంతయ్య, శివ, శంకర్, కృష్ణ పాల్గొన్నారు.

రెండోరోజూ పత్తి రైతుల ఆందోళన

కాంగ్రెస్ నేతల మద్దతు ● మళ్లీ టెండర్లు నిర్వహించటంతో ముగిసిన వివాదం

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : బాదేపల్లి పత్తి మార్కెట్‌లో రెండోరోజు కూడా పత్తి రైతుల ఆందోళన కొనసాగింది. గురువారం మధ్యాహ్నం వరకు రైతులు పడిగాపులు కాసినా ఎవరు పట్టించుకోవటం లేదని ఆగ్రహానికి గురైన రైతులు ఆందోళనకు దిగారు. బుధవారం అమ్మకానికి తెచ్చిన పత్తికి వ్యాపారులు ధరలు తగ్గించారు. మార్కెట్ పాలకవర్గం, అధికారులు చర్చించి ధరలు రాని వాటికి తిరిగి టెండర్లు వేస్తామని చెప్పడంతో రైతులు రాత్రాంతా మార్కెట్‌లోనే ఉన్నారు. రెండు రోజులుగా మార్కెట్‌లో ఉన్న రైతులు అధికారులు, పాలకవర్గ తీరుపై అసహనం వ్యక్తంచేశారు. మంచి ధరలతో కొందరు అమ్మిన పత్తిని వ్యాపారులు లారీల్లో తరలించేందుకు ప్రయత్నం చేయగా ధరలు రాని రైతులు అడ్డుకొన్నారు. మా సమస్యను పరిష్కరించాకే సరకు తరలించాలని పట్టుబట్టారు. రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కిసాన్ ఖేత్ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిత్యానందం, అశోక్‌యాదవ్, సర్ఫరాజ్, రేణుక, రాజు, నర్సింహ, ఖాజాపాషా, హుమాయున్ ఆందోళన చేపట్టారు. కొంతసేపు మార్కెట్ కార్యదర్శి బాస్కరయ్యతో వాగ్వాదానికి దిగారు. అనంతరం మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి జోక్యం చేసుకొని శాంతింపచేశారు. మళ్లీ టెండర్లు వేయించారు. అనంతరం బుధవారం ధరలు రాని రైతులకు నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ. 20 నుంచి రూ. 200 వరకు ధరలు పెంచారు. రైతులు అయినా అసంతృప్తిని వ్యక్తం చేశారు. మార్కెట్‌లో ఉండలేక, తిరిగి పత్తిని తీసుకుపోలేక వచ్చిన కాడికి అమ్ముకొని పోయారు. పత్తి ధరలు కనీస మద్దతు ధర కంటే ఎక్కువగా వస్తున్నాయని సీసీఐ కేంద్రాలను అధికారులు మూసివేయడం వ్యాపారులకు వరంగా మారింది. అదే అదనుగా ధరలు తగ్గిస్తున్నారు. మొత్తానికి మార్కెట్ పాలకవర్గ సభ్యులు గోవర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాములు, పత్తి వ్యాపారులు శ్రీనివాస్‌రెడ్డి జోక్యంతో వివాదం సద్దుమణిగింది.



పాలకవర్గ సభ్యులు, కార్యదర్శితో వాగ్వాదానికి దిగిన రైతులు, కాంగ్రెస్ నేతలు

అంబేడ్కర్ భవనం కోసం మంత్రికి వినతి

బాలానగర్ : మండల కేంద్రంలో అంబేడ్కర్ భవనాన్ని నిర్మించాలని బాలానగర్ మండల అంబేడ్కర్ సంఘం నాయకులు మంత్రి లక్ష్మారెడ్డిని కోరారు. మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు భూపాల్ ఆధ్వర్యంలో చెన్నయ్య, వెంకటయ్య, జనార్దన్, నందారం వెంకటయ్య, గోకుల్ నర్సింహులు, మల్లేష్ తదితర నాయకులు గురువారం హైదరాబాద్‌లో లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఉపకేంద్రం మరమ్మతుకు చర్యలు

కొత్తపల్లి(మిడ్జిల్) : కొత్తపల్లి ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి అవసరమైన మరమ్మతులు తెలుసుకునేందుకు అధికారులు పరిశీలించినట్లు వైద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు పరిశీలించినట్లు తెలిసింది.

నేటి నుంచి పౌరాణిక నాటక ప్రదర్శన

మిడ్జిల్ : మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నుంచి శ్రీమల్లికార్జున స్వామి పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కురుమ, యాదవులు మూడు రోజుల పాటు నిర్వహించే నాటకానికి పెద్దఎత్తున తరలివచ్చి తిలకించాలని కోరారు.

ఎక్సైజ్ ఎస్ఐకి పురస్కారం



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్ఐ జనార్దన్

మిడ్జిల్ : సారా విక్రయాలను అరికట్టడంలో బాధ్యతగా పనిచేసిన మిడ్జిల్ ఎక్సైజ్ ఎస్ఐ జనార్దన్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అతడిని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల చేతుల మీదుగా గుర్తింపు పొందడం బాధ్యతను పెంచిందని జనార్దన్ అన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

లింగంపల్లి(నవాబ్‌పేట), న్యూస్‌టుడే : సిద్ధిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి డార్జ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పవన్‌కల్యాణ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు లింగంపల్లి ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. ఈనెల 7 నుంచి 1 వరకు మహారాష్ట్రలోని అమరావతిలో జరగనున్న డార్జ్‌బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు చెప్పారు. నవాబ్‌పేట ఉన్నత పాఠశాల విద్యార్థిని శిరీష అండర్-17 విభాగంలో ఎంపికైనట్లు చెప్పారు. వీరు జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి అంతర్జాతీయస్థాయిలో రాణించాలని కోరారు. వీరి ఎంపికపై ఎంపీపీ శ్రీనయ్య, సర్పంచి అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీ జగదీశ్వర్, ఎస్ఎంసీ ఛైర్మన్ యాదగిరి హర్షం వ్యక్తంచేశారు.

ముమ్మరంగా వైద్యసేవలు

కాకర్లపహాడ్(నవాబ్‌పేట) : కాకర్లపహాడ్‌లో వైద్యశాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా వ్యాధుల నివారణ చర్యలు నిర్వహిస్తున్నారు. వైద్యసిబ్బంది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. దోమల నివారణ మందును పిచికారి చేయించారు. మైసమ్మ దేవాలయం ఛైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉపసర్పంచి నరేందర్, పర్యవేక్షకులు సుధాకర్, ఏఎన్ఎం నిర్మల, పాల్గొన్నారు.

నవాబ్‌పేటకు చేరిన ప్రచార రథం

నవాబ్‌పేట : హైదరాబాద్ నిజాం కళాశాలలో ఏప్రిల్ 29న నిర్వహించతలపెట్టిన పూలే, అంబేద్కర్ జాతర ప్రచార రథం గురువారం మండల కేంద్రానికి చేరుకొంది. మండల దళిత సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ ప్రొ. ప్రభంజన్ యాదవ్ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లోని మండల కేంద్రాల్లో సాగుతుందని చెప్పారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జి.సుధాకర్, తిరుపతి, రవీందర్ కోశాధికారి, ఉపాధ్యక్షుడు వీరాస్వామి, లక్ష్మయ్య, శంకర్, ఆనంద్, రాంచంద్రయ్య, శంకర్, బాలయ్య, చెన్నయ్య, కృష్ణయ్య, సత్యం పాల్గొన్నారు.

నేడు గిరిజన సంఘం జిల్లా స్థాయి సమావేశం

జడ్చర్ల పట్టణం : జడ్చర్లలో శుక్రవారం భవానీ ఫంక్షన్ హాలులో గిరిజన విద్యార్థి సంఘం, ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్‌నాయక్ తెలిపారు. గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు జడ్చర్లలో రథయాత్ర

జడ్చర్ల పట్టణం : జడ్చర్లకు శుక్రవారం పూలే, అంబేద్కర్ జాతర ప్రచార రథయాత్ర రానున్నట్లు నాయకులు జహంగీర్ షాషా, దగ్గుల బాల్‌రాజు, ప్రకాష్, యాదయ్య తెలిపారు. పట్టణంలోని పలు కాలనీల్లో ప్రచార రథయాత్ర పర్యటన ఉంటుందని, ఇందుకు కుల సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. గురువారం ప్రచార రథయాత్ర పట్టణానికి చేరుకుంది.

స్వచ్ఛభారత్ దస్త్రాల పరిశీలన



దస్త్రాల్లో వివరాలు పరిశీలిస్తున్న అధికారులు

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : బాదేపల్లి నగర పంచాయతీకి స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలన ప్రతినిధి ప్రశాంత్ గురువారం వచ్చారు. మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తడి-పొడి చెత్త తరలింపు, వినియోగిస్తున్న వాహనాలు, యంత్రాలు తదితరాల దస్త్రాలను పరిశీలించారు. కమిషనర్ సునీతను అడిగి వివరాలు సేకరించారు. ముందుగా దస్త్రాలు పరిశీలించి అనంతరం క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో ముగ్గురు ప్రతినిధులు పర్యటించి నగర పంచాయతీలు, పురపాలికల్లో వివరాలు సేకరిస్తున్నట్టు తెలిపారు.

విద్యుత్తు అధికారుల దాడులు

మిడ్జిల్ : మిడ్జిల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్తు శాఖ ప్రత్యేక బృంధాలు ఆకస్మికంగా దాడులు నిర్వహించినట్లు ఏఈ రాంప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ అక్రమ విద్యుత్తు వాడకాన్ని గుర్తించారన్నారు. దాడుల్లో అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తున్న 50మందిపై కేసు నమోదు అయినట్లు చెప్పారు.

పేదలకు రెండు పడకల ఇళ్లు ఇవ్వాలి

జడ్చర్ల పట్టణం : గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ రెండు పడకల ఇళ్లు ఇవ్వాలని టీమాస్ ఫోరం మండల ఛైర్మన్ బాలకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్ల మండలంలోని బూర్గుపల్లి, ఆలూర్ గ్రామాల్లో టీమాస్ ఫోరం నేతలు పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, దళితులకు శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు జగన్, బీసీసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కృష్ణయాదవ్, నాయకులు శంకర్, పరుశరాం, బాల్‌చెన్నయ్య, దస్తగిరి, నర్సిములు, రాజశేఖర్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఏర్పాటు

బాలానగర్, న్యూస్‌టుడే: టీఎస్‌యూటీఎఫ్ బాలానగర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏర్పాటు చేసుకున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాస్ తెలిపారు. బాలానగర్ ఎమ్మార్సీ భవనంలో మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా కోటేశ్వరాచారి, ప్రధాన కార్యదర్శిగా సుజాత, గౌరవాధ్యక్షుడిగా నరహరిగౌడ్, ఉపాధ్యక్షులుగా సురేందర్, ప్రసన్నలక్ష్మి, కార్యదర్శులుగా లక్ష్మణ్, అర్జునయ్య, చందర్ నాయక్, కోశాధికారిగా రాజ్ కుమార్ తదితర సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. చంద్రకాంత్, సురేందర్ బాబు, నసీర్, సాయిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ

మిడ్జిల్ : మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య సంయుక్త అధికారి దనుంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది పనితీరుపై ఆరాతీసి, దస్త్రాలు పరిశీలించారు. ఆసుపత్రి కాయకల్ప పథకంలో ఎంపికైన నేపథ్యంలో దస్త్రాల నిర్వహణ, వసతులు, పరిసరాలతోపాటు వైద్యసేవల మెరుగునకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు కార్పొరేట్‌కు దీటుగా వైద్యం అందించి, నమ్మకం కలిగించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కాయకల్ప అధికారిణి లక్ష్మి, వైద్యాధికారి శివకాంత్, పర్యవేక్షకులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



దస్త్రాలు తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి

ఆరెకటికల అభివృద్ధికి కృషిచేయాలి

కుచ్చర్‌కల్(రాజాపూర్), న్యూస్‌టుడే : ఆరెకటికల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సంఘం మండల అధ్యక్షులు కిషన్‌జీ పేర్కొన్నారు. గురువారం కుచ్చర్‌కల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాంచందర్, గౌరవ అధ్యక్షులుగా కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, విక్రమ్, మల్లేష్, నాగేష్, మారుతి, కుమార్, కార్యదర్శులుగా జ్ఞానేశ్వర్, శ్రీశైలం, రవి, ప్రచార కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా జైపాల్‌తో పాటు మహిళా సభ్యులుగా యాదమ్మలతో పాటు మరి కొంతమందిని ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం నాయకులు మహేశ్వర్‌జీ, రాజు, రాజేష్, నర్సింగ్‌రావు, యాదిలాల్ పాల్గొన్నారు.

బీఎస్పీ నేత మృతికి సంతాపం

జడ్చర్ల పట్టణం : బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) నాయకుడు కంచనపల్లి చంద్రశేఖర్ మృతికి గురువారం జడ్చర్లలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు బాలవర్ధన్, నడిమింటి శ్రీనువాసులు, జహంగీర్‌పాషా, ప్రకాష్, యాదయ్య, నిరంజన్, కృష్ణయాదవ్, దగ్గుల బాల్‌రాజు, కృష్ణయ్య, నర్సింహ్మా, సుధాకర్, రాములు, ఈదయ్య, ఉమయ్యాన్ పాల్గొన్నారు.

మిడ్జిల్ : చంద్రశేఖర్ మృతికి నేతలు సంతాపం తెలిపారు. గురువారం మిడ్జిల్‌లోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దళితుల అభ్యున్నతికి పోరాడుతున్న చంద్రశేఖర్ మృతి తీరనిలోటన్నారు. నాయకులు బాలయ్య, జహంగీర్, విజయ్‌కుమార్, తిరుపతి, దేవరాజు, వెంకట్, నర్సింహులు, బుచ్చయ్య, అంజన్న, దానియేలు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం : చంద్రశేఖర్ కుటుంబానికి నేతలు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. గురువారం కంచనపల్లిలో మృతదేహం వద్ద నివాళి అర్పించారు. జాతీయ ఉపాధ్యక్షులు దాస్‌రాంనాయక్, నేతలు రమేష్‌నాయక్, గోపాల్‌నాయక్, బిచ్చునాయక్, శ్రీను పాల్గొన్నారు.

జడ్చర్ల | పోలీస్‌స్టేషన్: 233333 | తహశీల్దార్: 9000101449 | ఎంపీడీవో: 9440903110 | విద్యుత్తు ఎ.ఈ.: 9440813473 | రైల్వే స్టేషన్: 232410 | మండల వైద్యాధికారి: 9440074919 | ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ: 9440902610 | అవినీతి నిరోధక శాఖ: 9440446143

జడ్చర్ల

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

బాదేపల్లి, న్యూస్‌టుడే : లారీ ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన జడ్చర్ల జాతీయ రహదారిపై వంతెన కింద చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి జడ్చర్ల వైపు వస్తున్న లారీ, జడ్చర్ల బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. కాలుకు తీవ్ర గాయాలు కావటంతో వెంటనే బాదేపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్సై వెంకట్‌నారాయణను సంప్రదించగా లారీని స్టేషన్‌కు తరలించామన్నారు.

ఆలయాల్లో పూజల సందడి



జడ్చర్ల : శివుడికి పూజలు చేస్తున్న శివస్వాములు

జడ్చర్ల పట్టణం : బాదేపల్లిలోని సాయినగర్‌కాలనీ సకల దేవతల ఆలయం గురువారం సాయి నామస్మరణతో ఆలయం మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయివ్రతం, హోమం, పల్లకీసేవ తదితర పూజ కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు భజనలు, కీర్తనలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పాలాది లక్ష్మీనారాయణ, భక్తబృందం పాల్గొన్నారు.

శివనామస్మరణతో శివుడికి ప్రత్యేక పూజలు

జడ్చర్ల పట్టణం : బాదేపల్లిలోని సకల దేవతల ఆలయంలోని శివాలయంలో గురువారం శివదీక్ష మాలధారణ మండల దీక్ష నిర్వహించారు. అయా గ్రామాల భక్తులు శివమాల ధరించారు. శివనామస్మరణతో ఆలయం మారుమోగింది. శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములు భజన చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు విజయ్‌కుమార్, కృష్ణయ్య పాల్గొన్నారు.

తిరుమల నాథుడి సన్నిధిలో..

బాలానగర్ : పెద్దరేవల్లి శివారులోని గుట్టపై తిరుమల నాథ స్వామి ఆలయంలో గురువారం పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 6 గంటలకు ఆలయానికి చేరుకున్న మల్లురవికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలోని తిరుమలనాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిరమణారెడ్డి, శంకర్‌నాయక్, లక్ష్మయ్య, కుర్వశ్రీను తదితరులు మల్లురవి వెంట ఉన్నారు.

ఘనంగా వాసవీమాత పారాయణం..

నవాబ్‌పేట : మండల కేంద్రంలోని శ్రీవాసవీ కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు వాసవీమాత పారాయణ ముగింపు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు పెండ్యాల సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలు 41 రోజులుగా వాసవీమాత జీవిత చరిత్ర పారాయణాన్ని విజయవంతంగా నిర్వహించారు. చివరిరోజు వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉద్యాపన, కుంకుమార్చనలు చేశారు. అనంతరం సరస్వతి మహిళలకు మాత ప్రతిమ, కాలమానిని అందజేశారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు సుధాకర్, భాస్కర్, కృష్ణయ్య, లక్ష్మీదేవి, రూప, మణెమ్మ, యామిని, గీత తదితరులు పాల్గొన్నారు.



పారాయణం చేస్తున్న ఆర్యవైశ్య మహిళలు



పడిపూజ నిర్వహిస్తు న్న స్వాములు

కన్నుల పండువగా మహాపడిపూజ

కూచూరు(నవాబ్‌పేట) : కూచూరులో విజయ్‌కుమార్ స్వామి ఇంటి ఆవరణలో గురువారం అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. గురుస్వాములు వెంకటేష్‌స్వామి, జంగయ్యస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మంటపాన్ని అత్యంత సుందరంగా పుష్పాలతో అలంకరించారు. అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి మెట్లను ఏర్పాటు చేసి పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన కన్నెస్వాములు, గురుస్వాములు ఆలపించిన స్వామిగీతాలు భక్తులను భక్తిపారవశ్యంలో తేలియాడించాయి. బ క్తులకు అన్నదానం నిర్వహించారు. లక్ష్మయ్యస్వామి, రాఘవేందర్ స్వామి, రవిస్వామి, నర్సింహులు, శ్రీను, యాదయ్య, అజయ్, స్వాములు, గ్రామస్థులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి

జడ్చర్ల పట్టణం : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని, మందకృష్ణ మాదిగను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్లలో అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని పేర్కొన్నారు. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యుడు జంగయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వినోద్, నాయకులు దగ్గుల బాల్‌రాజు, నందారం వెంకటయ్య, భీంరాజు, విష్ణు, శ్రీకాంత్, శ్రీశైలం, రవి, చెన్నకేశవులు, యాదయ్య, మహేష్ పాల్గొన్నారు.



జడ్చర్ల : రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

మిడ్జిల్ : మందకృష్ణను వేధింపులకు గురిచేసేందుకు సర్కారు అక్రమంగా అరెస్టు చేసిందని ఎమ్మార్పీఎస్ తాలుకా బాధ్యుడు భీంరాజు ఆరోపించారు. గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వర్గీకరణ సాధనకు అఖిలపక్షాన్ని దిల్లీకి పంపాలని మందకృష్ణ గాంధేయమార్గంలో పోరాటం చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేయటం సరికాదన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ పాండునాయక్‌కు అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్, నాయకులు రాజేష్, జంగయ్య, దాసు, అంజి, రమేష్, లింగమయ్య, జీవన్, నర్సింహ, వెంకటయ్య, ఆశీర్వాదం, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతిని అపహరించిన సంఘటనపై కేసు నమోదు

బాదేపల్లి : ఓ యువతిని అపహరించుకొని వెళ్లాడని చేసిన ఫిర్యాదు మేరకు కోడ్గల్ గ్రామానికి చెందిన శ్రీను అనే యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్ నారాయణ తెలిపారు.

వివాహితను వేధించిన యువకుడిపై కేసు

బాదేపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ఓ గ్రామంలో వివాహితను వేధించిన స్థానిక యువకుడు లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్‌నారాయణ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. యువకుడు తమ ఇంటి పక్కనే ఉంటున్న ఓ వివాహితకు, ఆమె కుటుంబ సభ్యులకు చరవాణిలో అసభ్యకర సందేశాలను పంపించడంతో విసిగిపోయి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని చెప్పారు.

మంత్రి సమక్షంలో తెరాసలో చేరిక

వాడ్యాల(మిడ్జిల్) : వాడ్యాల గ్రామానికి చెందిన తెదేపా నాయకులు గురువారం మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో తెరాసలో చేరారు. మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు యాదయ్య, ఎల్లయ్య, శ్రీనివాసులుతోపాటు పలువురు పార్టీలో చేరగా కండువాలు కప్పి చేర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. నాయకులు కృష్ణ, సుకుమార్ పాల్గొన్నారు.

నేడు తెరాస విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

మిడ్జిల్ : ఉమ్మడి మిడ్జిల్ మండల తెరాస విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు గిరినాయక్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి మంత్రి లక్ష్మారెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. మిడ్జిల్, ఊర్కొండ మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.



మంత్రి సమక్షంలో తెరాసలో చేరుతున్న ఖానాపూర్ నేతలు

ఖానాపూర్(రాజాపూర్) : మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో గురువారం ఖానాపూర్‌కి చెందిన పలు పార్టీల నాయకులు తెరాసలో చేరారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో యువకులు, నాయకులు చేరినట్లు తెరాసవి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ముస్తఫా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ రెడ్డి, ఆనంద్‌గౌడ్, సాయిరాం, వెంకటయ్య, శేఖర్, భిక్యనాయక్, జంగయ్య, ప్రసాద్, శంకర్‌నాయక్, యాదగిరి పాల్గొన్నారు.

కేంద్రం నిధులను పక్కదారి పట్టిస్తే ఊరుకోం / బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర ఛైర్మన్ రామ్మోహన్

జడ్చర్ల పట్టణం : కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను గ్రామాల్లో అభివృద్ధి పనులకు వినియోగించాలని, పక్కదారి పట్టిస్తే ఊరుకోమని బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర ఛైర్మన్ పాలాది రామ్మోహన్ హెచ్చరించారు. గురువారం జడ్చర్లలో నిర్వహించిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం జడ్చర్ల మండలంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 8.4 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులను విద్యుత్తు బకాయిలకు వినియోగిస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులపై గ్రామాల్లో ప్రజలను కలిసి వివరిస్తామన్నారు. కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు సామల నాగరాజు, నాయకులు మధు, రమేష్‌జీ, బాబు, అంజి, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్

కొడంగల్

రైతులకు రాయితీపై జిప్సం

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: వేరుశనగ సాగు చేసినరైతులకు రాయితీపై జిప్సం అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి వెంకన్న తెలిపారు. 50శాతం రాయితీతో రూ.200 చెల్లించి రైతులు 10కిలోల జిప్సం తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. అవసరం ఉన్న రైతులు ఆధార్‌కార్డు, పాసు పుస్తకం నఖలు తీసుకువచ్చి వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

విద్యుత్తును ఆదా చేద్దాం

కోస్గి, న్యూస్‌టుడే: విద్యుత్తును ఆదా చేయడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు ఉండవని తెరాస మండల శాఖ అధ్యక్షుడు అన్నకిష్టప్ప పేర్కొన్నారు. స్థానిక తిరుమల వాచ్ సెంటర్‌లో ప్రభుత్వం రాయితీపై అందించే విద్యుత్తు దీపాల విక్రయానికి గానూ ఏజెన్సీకి అందించారని నిర్వాహకుడు వెంకట్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిరంతర విద్యుత్తును అందిస్తున్నందున ఆదా చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అందుకు ప్రభుత్వం చేయూతనిచ్చి రాయితీపై విద్యుత్తు దీపాలను ఇస్తుందని తెలిపారు. బయటి మార్కెట్‌లో రూ.130 విలువ చేసే 9 ఓల్టుల బల్బును ఇక్కడ కేవలం రూ.65కు అందిస్తున్నారని వివరించారు. తక్కువ వోల్టేజీ విద్యుత్తు బల్బులను వాడుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.


బల్బులను అందిస్తున్న తెరాస మండల అధ్యక్షుడు

వినోదం పంచుతున్న విజ్ఞానం

తరగతి గది గోడలపై పాఠ్యాంశాలు

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: పుస్తకాలలోని విషయాలే తరగతి గది గోడలపై కనిపించటంతో విద్యార్థులు ఆసక్తిగా తెలుసుకుంటున్నారు. మండలంలోని తుంకిమెట్ల, నాగిరెడ్డిపల్లి, రాంనాయక్‌తండా, లింగన్‌పల్లి, లోతుకుంటతండా తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆయా తరగతుల విద్యార్థులతో ప్రాజెక్టు పనులు చేయిస్తున్నారు. వాటికి సంబంధించిన అంశాలను గది గోడలపై వేలాడదీసి ఉపాధ్యాయులు పాఠాలు బోధించే సమయంలో వివరించటంతో విద్యార్థులు ఆసక్తిగా గమనిస్తున్నారు. తాము తయారు చేసిన బొమ్మలతోనే పాఠాలు చెప్పటంతో విద్యార్థులు సంబురపడుతూ ప్రాజెక్టు పనుల పేరుతో కొత్త కొత్త విషయాలపై సమాచారం సేకరిస్తున్నారు. ఈ విధంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు వారికి చిన్న చిన్న బహుమతులు అందించి ప్రోత్సహిస్తున్నారు.


నాగిరెడ్డిపల్లి పాఠశాల గోడలపై నాయకుల చిత్రాలు


తరగతి గదిలో ఏర్పాటు చేసిన పటాలు



పాతకాలం పంటల విత్తనాలు


గోడలపైనే పాఠ్యాంశాల సమాచారం


బృందాలుగా ప్రాజెక్టు పనిలో విద్యార్థులు

రాయితీ గొర్రెలను విక్రయిస్తే కఠిన చర్యలు


గొర్రెలను పరిశీలిస్తున్న పశు వైద్యాధికారి

మద్దూరు, న్యూస్‌టుడే: గొల్ల కురుమలకు రాయితీపై అందించిన గొర్రెలను విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ గంధం దుర్గయ్య తెలిపారు. మండలంలోని కిషాన్‌నగర్‌లో ఆయన గొల్ల కురుమలకు అందించిన గొర్రెలను పరిశీలించి, గొర్రె కాపరులతో మాట్లాడారు. 75శాతం రాయితీతో కొనుగోలు చేసిన గొర్రెలను జాగ్రత్తగా కాపాడుకోవాలని, అవసరమైన మందులను కొనుగోలు చేసి సరఫరా చేస్తామని వివరించారు. అనారోగ్య కారణంగా చనిపోతే బీమా సౌకర్యం ఉంటుందని, చనిపోయిన గొర్రెను పశు వైద్యశాలకు తీసుకొచ్చి అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలోని గొర్రెలు, మేకలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి రాఘవేందర్‌గౌడ్, రాంచందర్, రమేష్, గోపాలమిత్రలు శోభన్‌నాయక్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి



కోస్గి ఆసుపత్రిలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

కోస్గి: కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవడం వల్ల అందమైన ప్రపంచాన్ని ఆస్వాదించవచ్చని నేత్ర వైద్య సహాయకుడు భాస్కర్‌గౌడ్ సూచించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి, కోస్గి లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 68 మందికి కంటి పరీక్షలు చేయగా, 18 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. ఇందుకు గానూ వారిని జిల్లాకేంద్రంలోని రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు హరికుమార్, కార్యదర్శి గండెఓంప్రకాష్, సభ్యులు నరేష్, రాజేశ్, ఆనంద్‌రెడ్డి, వెన్నశేఖర్, మల్లేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో...

దౌల్తాబాద్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు రాష్ట్రీయ బాలల సంరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారి శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల ఎదుగుదలలో లోపాలు, అంగవైకల్యం, చెవుడు, కంటిచూపు, గుండెజబ్బులు మొదలైన పరీక్షలు చేసి చికిత్సలు అందిస్తామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే జబ్బును గుర్తించడం వల్ల విద్యార్థి ఎదుగుదలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవన్నారు.


చిన్నారిని పరీక్షిస్తున్న వైద్యాధికారి

శబరికి తరలిన అయ్యప్ప స్వాములు

దౌల్తాబాద్: మండలకేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. స్థానిక శివాలయంలో గురుస్వాములు పాండురంగం, ఉమాపతిగౌడ్‌లు ఇరుముడులు కట్టారు. 41 రోజుల పాటు ఎంతో పవిత్రంగా, నియమాలతో దీక్ష చేపట్టి స్వాములు పయనమయ్యారు. గ్రామస్థులు ఊరేగింపుగా వెళ్లి స్వాములకు వీడ్కోలు పలికారు. అంతకుముందు దేవాలయం వద్ద గ్రామస్థులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వాములు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.


ఇరుముడులతో అయ్యప్ప మాలధారులు

జిల్లా స్థాయిలో విద్యార్థినుల ప్రతిభ


గెలుపొందిన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

మద్దూరు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడల పోటీల్లో మద్దూరు బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. కబడ్డీ, పరుగుపందెం, షాట్‌పుట్ పోటీల్లో జిల్లా స్థాయిలో విద్యార్థినులు గెలుపొందారు. కబడ్డీలో నర్మద టీం సభ్యులు మొదటి స్థానం, పరుగుపందెంలో లక్ష్మి మొదటి స్థానం, షాట్‌పుట్‌లో రెండవ స్థానంలో శివలీల, మూడవ స్థానంలో కవితబాయిలు నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల సిబ్బంది సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వసతిగృహం వార్డెన్ రేణుక, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, సవిత, రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

శివదీక్షలు చేపట్టిన భక్తులు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కోస్గి, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినం రానుండడంతో భక్తులు శివ మాలధారణ చేపట్టారు. స్థానిక తిమ్మనబావి శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు గురుస్వామి రుద్రాక్షల మఠం అమరలింగస్వామి ఆధ్వర్యంలో శివదీక్ష చేపట్టారు. మొత్తం 20 మంది యువకులు ఈ దీక్షను చేపట్టగా నిత్యం శివారాధనలో గడిపి, శివరాత్రి రోజు శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయంలో దీక్ష విరమిస్తారని తెలిపారు. 41 రోజుల పాటు ప్రత్యేక పూజలు కొనసాగుతాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గురుస్వామి కోరారు.

ఆలయ భూములను రక్షించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

మద్దూరు, న్యూస్‌టుడే: మండలంలోని రేనివట్ల శ్రీకృష్ణ ఆలయం భూములను పరిరక్షించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు రెవెన్యూ కార్యదర్శి పరమాత్మకు వినతిపత్రం అందజేశారు. ఆలయానికి సర్వే నంబర్లు 171, 172, 202, 414, 416లో 38-03 ఎకరాల పొలం ఉందని, ప్రస్తుతం దానిపై కొందరు వ్యక్తులు అక్రమంగా వారి పేర్లపై దస్త్రాలు తయారు చేసుకున్నారని తెలిపారు. భూములను వెలికితీసి తిరిగి ఆలయానికి అప్పగించాలని వారు కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమ్మరి శంకర్, విజయకుమార్ గౌడ్, శివకుమార్‌గౌడ్, నర్సింహులు, ఎంపీటీసీ ఆశప్ప పాల్గొన్నారు.

కొడంగల్

పోలీస్ స్టేషన్ - 284233	సీఐ కార్యాలయం - 284225	తహసీల్‌దార్ కార్యాలయం - 284236	వ్యవసాయ కార్యాలయం - 284722	ఏస్‌టీవో కార్యాలయం - 284359	విద్యుత్ కార్యాలయం - 284226
అవినీతి నిరోధక శాఖ: 9440446143		ఏంపీడీవో కార్యాలయం - 284227	ఆటవీశాఖ కార్యాలయం - 284603	సివిల్ ఆసుపత్రి - 284326	ఐసీడీఏస్ కార్యాలయం - 284285

కోస్గి

ఏంపీడీవో కార్యాలయం - 281153	తహసీల్‌దార్ కార్యాలయం - 281149	విద్యుత్ కార్యాలయం - 281135	పోలీస్ స్టేషన్ - 281133	సివిల్ ఆసుపత్రి - 281134